




# పెన్ పవర్


తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 268 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం 4 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 268 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM WED 4 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


# చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం ధర్మం కాదు కదా?

## నడిరోడ్డుపై కొట్టే అధికారం మీకు ఎవరిచ్చారు?

## రాష్ట్రంలో యథేచ్ఛగా రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు

## ప్రభుత్వ తీరుపై వైయస్ జగన్ ఫైర్

- తెనాలి ఘటన: పోలీసుల తీరుపై జగన్ సంచలన ఆరోపణలు
- తెనాలిలో యువకులపై పోలీసుల అమానుషంగా దాడి చేశారన్న జగన్
- ఏప్రిల్ 24న వివాదం, తర్వాత రోజుల తరబడి చిత్రహింసలు పెట్టారని ఆరోపణ
- గాయాలున్నా... లేవని డాక్టర్లతో సర్టిఫికెట్ ఇప్పించారని ఆగ్రహం
- ఘటన తర్వాత రౌడీషీట్లు తెరిచి, తప్పుడు ప్రచారం చేస్తున్నారని జగన్ ఫైర్
- పోలీసులే చిత్రీకరించిన వీడియో నెల తర్వాత బయటకు వచ్చిందని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:తెనాలిలో ఇటీవల జరిగిన ఓ ఘటనపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. ముగ్గురు యువకులపై పోలీసులు అమానుషంగా ప్రవర్తించారని, వారిపై అక్రమ కేసులు బనాయించి, చిత్రహింసలకు గురిచేశారని ఆయన మండిపడ్డారు. తెనాలిలో యువకుల కుటుంబాలను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడా రు. ఈ ఘటనకు సంబంధించి పలు సంచలన ఆరోపణల ను మీడియా ముందుంచారు. పోలీసులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని వ్యవహరించారంటూ ధ్వజమెత్తారు.

**జగన్ ఏం చెప్పారంటే...!**

వైఎస్ జగన్ వెల్లడించిన వివరాల ప్రకారం, తెనాలికి చెందిన రాకేష్ (జొమాటో ఉద్యోగి, హైదరాబాద్‌లో పనిచేస్తాడు), మంగళగిరికి చెందిన షేబ్రోల్ జాన్ విక్టర్ (జూనియర్ అడ్వకేట్), కరీముల్లా (మెకానిక్) అనే ముగ్గురు యువకులు ఈ ఘటనలో బాధితులుగా ఉన్నారు. వీరు దళిత, మైనారిటీ వర్గాలకు చెందినవారని, అణగారిన వర్గాల యువకులని జగన్ పేర్కొన్నారు. ఏప్రిల్ 24న తెనాలిలోని ఐతానగర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద ఓ కానిస్టేబుల్ సివిల్ డ్రెస్సులో ఎవరితోనో గొడవపడుతుండగా, ఈ యువకులు జోక్యం చేసుకుని, "మా ఏరియాకు వచ్చి ఎందుకు గొడవ చేస్తున్నారు?" అని ప్రశ్నించారని జగన్ తెలిపారు. ఇదే వారు చేసిన తప్పయిందని ఆయన అన్నారు. ఆ కానిస్టేబుల్ జాన్ విక్టర్ బైక్ తాళాలు, ఫోన్ లాక్కున్నాడని, వారు వాటిని తిరిగి తీసుకున్న తర్వాత ఎవరి దారిన వారు వెళ్లిపోయారని వివరించారు. అయితే, మరుసటి రోజు ఏప్రిల్ 25న, సదరు కానిస్టేబుల్ మరికొందరు పోలీసులతో కలిసి మంగళగిరి వెళ్లి

వివరాలు 2లో..

## ప్రజలు తుక్కు తుక్కుగా ఓడించి మూల కూర్చోబెట్టినా వైసీపీ సైకోల తీరు మారడంలేదు

- కర్నూలు జిల్లా కోసిగిలో టీడీపీ నేత కుమారుడి వివాహ వేడుకలో ఉద్రిక్తత
- టీడీపీ పాటలు ప్లే చేశారని పెళ్లి బృందంపై దాడి
- ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన ఏపీ మంత్రి నారా లోకేశ్
- ప్రజలు తిరస్కరించినా వైసీపీ శ్రేణుల తీరు మారలేదని విమర్శ
- అరాచకాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక



పెన్ పవర్ డెస్క్:కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గంలోని కోసిగిలో తెలుగుదేశం పార్టీ నాయకుడి కుమారుడి వివాహ వేడుకలో చోటుచేసుకున్న ఉద్రిక్తతపై మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెళ్లి వేడుకలో టీడీపీ పాటలు పెట్టారన్న నెపంతో వైసీపీకి చెందిన కొందరు వ్యక్తులు పెళ్లి బృందంపై కర్రలు, ఇటుక రాళ్లతో దాడికి పాల్పడటం దుర్మార్గమని విమర్శించారు. ఈ ఘటన గురించి మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, "ప్రజలు ఎన్నికల్లో తుక్కుతుక్కుగా ఓడించి ఓ మూలన కూర్చోబెట్టినా కూడా వైసీపీకి చెందిన కొందరు సైకోలు తమ పాత బుద్ధిని మార్చుకోవడం లేదు" అని విమర్శించారు. కోసిగిలో టీడీపీ నాయకుడు తాయన్న కుమారుడి వివాహం సందర్భంగా మైకులో పాటలు పెట్టుకున్నందుకు వైసీపీకి చెందిన కొందరు యువకులు దాడికి దిగడం అమానుషమని ఆయన అభివర్ణించారు. రాష్ట్రంలో ప్రజలు స్వేచ్ఛగా, ప్రశాంతంగా జీవించాలనే ఆకాంక్షతోనే కూటమి ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టారని లోకేశ్ గుర్తుచేశారు. ఇటువంటి అరాచక శక్తులపై ప్రజా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని, ఉక్కుపాదం మోపుతుందని హెచ్చరించారు. ఇలాంటి దాడులకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని లోకేశ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎటువంటి చర్యలనైనా సహించబోమని ఆయన తేల్చిచెప్పారు.

వివరాలు 2లో..

## జగన్ రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నారు

- గంజాయి బ్యాచ్ ను కలవడమేంటని జగన్ కు రఘురామ ప్రశ్న
- పోలీసులపై హత్యాయత్నం చేసినవారికి జగన్ అండదండలా? అని మండిపాటు
- నన్ను కస్టడీలో కొట్టించింది జగనే అంటూ తీవ్ర వ్యాఖ్యలు



పెన్ పవర్ డెస్క్: వైసీపీ అధినేత జగన్ తీరుపై ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. నేర చరిత్ర కలిగిన వ్యక్తులను జగన్ పరామ ర్శించడం దిగజారుడు ఓట్ల రాజకీ యాలకు నిదర్శనమని ఆయన

వివరాలు 2లో..

## జగన్ 2.0 వెర్షన్ మొదలైంది




- మాజీ సీఎం జగన్‌పై టీడీపీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర తీవ్రస్థాయిలో విమర్శలు
- తెనాలిలో పోలీసులపై దాడి చేసిన వారిని జగన్ పరామర్శించడంపై ఆగ్రహం
- జగన్ 2.0 వెర్షన్ అంటూ, అరాచకవాదులకు మద్దతిస్తున్నారని ఆరోపణ
- గత ఐదేళ్ల పాలనలో పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేశారని ధ్వజం
- శాంతిభద్రతల పరిరక్షణకే తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని స్పష్టీకరణ

వివరాలు 2లో..

## అది రాయి దాడి కాదు... ఒక వడ్డెర కులస్తుడి జీవితాన్ని జగన్ నాశనం చేశారు



- శవాలపై రాజకీయాలు చేసే వ్యక్తి జగన్: ఏబీవీ
- రాయి దాడి కేసులో సతీశ్‌ను బలిపశువును చేశారని ఆరోపణ
- గజమాల దెబ్బను రాయి దాడిగా చిత్రీకరించి లబ్ధి పొందారన్న ఏబీవీ
- సతీశ్‌ను, అతని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్
- కేసు మూసివేసి, బాధితుడికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్
- బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

పెన్ పవర్ డెస్క్:గత ఎన్నికల సమయంలో మాజీ సీఎం జగన్ పై విజయవాడలో జరిగింది రాయి దాడి కానే కాదని, అది కేవలం రాజకీయ లబ్ధి కోసం అల్లిన కట్టుకథ అని మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావు సంచలన ఆరోపణలు చేశారు. ఈ ఘటనను అడ్డం పెట్టుకుని, అమాయకుడైన వడ్డెర కులానికి చెందిన సతీశ్ అనే యువకుడి జీవితాన్ని, అతని కుటుంబాన్ని జగన్ నాశనం చేశారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శవాలపై పేలాలు ఏరుకుంటూ, మనుషుల జీవితాలతో చెలగాటమాడే నైజం జగన్‌దని ఆయన తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు. ఏబీ వెంకటేశ్వరరావు నేడు విజయవాడలో 'రాయి దాడి' కేసులో నిందితుడిగా చిత్రికరించబడి, 45 రోజుల పాటు

వివరాలు 2లో..

## కమల్ హాసన్‌కు కర్ణాటక హైకోర్టు వార్నింగ్

- కన్నడ భాషపై వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని సూచన
- మనోభావాలు దెబ్బతీయొద్దు, క్షమాపణ చెప్పాలని హితవు
- కర్ణాటకలో 'థగ్ లైఫ్' సినిమా విడుదలపై నీలినీడలు
- క్షమాపణ చెప్పకుంటే రిలీజ్ కష్టమే.. కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ అల్టిమేటం



పెన్ పవర్ డెస్క్:ప్రముఖ నటుడు, రాజకీయ నాయకుడు కమల్ హాసన్‌కు కర్ణాటక హైకోర్టు షాక్ ఇచ్చింది. "కన్నడ భాష తమిళం నుంచే పుట్టింది" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలపై కోర్టు మండిపడింది. భావప్రకటనా స్వేచ్ఛను ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా దుర్వినియోగం

వివరాలు 2లో..

## చైనా పెట్టుబడులే మా ఆర్థిక వ్యవస్థకు కీలకం

### బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత యూనస్

- చైనాతో కలిసి పని చేస్తామన్న మహమ్మద్ యూనస్
- బంగ్లాదేశ్ లో భారీగా పెట్టుబడులు పెట్టాలని విన్నపం
- చైనా-బంగ్లా వాణిజ్యం, పెట్టుబడుల సదస్సులో యూనస్ కీలక వ్యాఖ్యలు



పెన్ పవర్ డెస్క్:చైనా నుంచి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తే తమ దేశ ఆర్థిక వ్యవస్థలో గొప్ప మార్పు వస్తుందని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ అధినేత మహమ్మద్ యూనస్

వివరాలు 2లో..

## దీపావళి, సంక్రాంతి కలిపి చేసుకుందాం

- విజయవాడలో రేషన్ షాపులు తనిఖీ చేసిన మంత్రి నాదెండ్ల
- గత వైసీపీ ప్రభుత్వం అరాచకాలు చేసిందంటూ ఫైర్
- గతేడాది జూన్ 4న రాక్షస పాలనకు ముగింపు పలికిన దినం అని వెల్లడి
- ప్రజలందరూ పండుగ చేసుకోవాలని పిలుపు



పెన్ పవర్ డెస్క్:విజయవాడ విద్యాధరపురం సర్కిల్ లో షాప్ నెంబర్ 10, మరియు 15 చౌక దుకాణాల్లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, కమిషనర్ సౌరబ్ గౌర్ తో కలిసి నేడు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీపై ధ్వజమెత్తారు. వైసీపీ ఐదేళ్లు చేసిన అరాచకాలు అన్ని ఇన్ని కావు అని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు. సంక్షేమం పేరుతో అవినీతి చేశారు కనుకే ప్రజలు తిరస్కరించారన్నారు. రేపు (జూన్ 4) దీపావళి, సంక్రాంతి కలిపి పండగ చేసుకుందాం అని పిలుపునిచ్చారు.

వివరాలు 2లో..

## "నరేందర్... సరెండర్" అని ట్రంప్ అనగానే ప్రధాని మోదీ లొంగిపోయారు



- ఆపరేషన్ సిందూర్‌పై రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు
- ట్రంప్ బెదిరింపులకు ప్రధాని మోదీ లొంగిపోయారని ఆరోపణ
- భోపాల్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సభలో రాహుల్ ప్రసంగం

పెన్ పవర్ డెస్క్:పహల్గామ్ దాడి అనంతరం పాకిస్థాన్ ఉగ్రవాదులపై భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విషయంలో కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్ర ఆరోపణలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు ప్రధాని మోదీ లొంగిపోయారని ఆయన విమర్శించారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో మంగళవారం జరిగిన పార్టీ సమావేశంలో రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ ప్రారంభం కాగానే ప్రధాని మోదీకి డొనాల్డ్ ట్రంప్ ఫోన్ చేశారని రాహుల్ గాంధీ ఆరోపించారు. "మోదీజీ.. ఏం చేస్తున్నారు అని ట్రంప్ ఫోన్‌లో అడిగారు. 'నరేందర్.. సరెండర్' అనగానే మోదీ కాల్పుల విరమణ ప్రకటించారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# జగన్ లో ఆ తొందరెందుకు? అంతటి ఆరాటమెందుకు?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ తొందరపడుతున్నారా? కూటమి ప్రభుత్వానికి వెసులుబాటు కల్పిస్తున్నారా? అంటే అవుననే అనిపిస్తుంది. జగన్ ఎన్నికలు పూర్తయి ఏడాది గడవక ముందే ఉద్యమాలు, పోరాటాలు అంటూ దిగడం, ఆందోళన కార్యక్రమాలకు పిలుపు నివ్వడం పట్ల కొంత పార్టీలోనే వ్యతిరేకత వ్యక్తమవుతుంది. ఇంత త్వరగా ఆందోళనలు చేపట్టి రోడ్డు మీదకు వెళితే జనం నుంచి రెస్పాన్స్ వచ్చినా కూటమి ప్రభుత్వాన్ని అలెర్ట్ చేసినట్లే అవుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఇంత తొందరెందుకు? కనీసం రెండేళ్ల పాటు అయినా ప్రభుత్వానికి కనీసం కొంత వెసులుబాటు ఇచ్చి ఉంటే అది అడ్వాంటేజీగా వైసీపీకి మారేదని అంటున్నారు ఫ్యాన్ పార్టీ లీడర్లు.

**ఆరు నెలల నుంచే...**

జగన్ నేరుగా రోడ్డు మీదకు రాకపోయినప్పటికీ ఎన్నికల ఫలితాలు వచ్చిన ఆరు నెలలు మాత్రం మౌనంగా ఉన్నారు. తర్వాత అనేక పథకాలను అమలు చేయడం లేదంటూ ఆందోళనకు దిగారు. ఫీజు రీఎంబర్స్ మెంట్ తో పాటు రైతులకు పెట్టుబడి సాయం, ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వంటి అనేక అంశాలపై ఆయన పిలుపు నిచ్చారు. పార్టీ నేతలు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కలెక్టర్లకు వినతి పత్రాలను అందించారు. అయితే దాని వల్ల ఉపయోగం ఏం కనిపించ లేదని వైసీపీ నేతలే అభిప్రాయపడుతున్నారు. స్థానిక సంస్థల నుంచి ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్ని కార్యక్రమాలను నిర్వహించినా వెళ్లిపోవడం ఆగడం లేదు. అనేక మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు వైసీపీ కోల్పోవాల్సి వచ్చింది.

**రెండేళ్లవుతున్నా కేసీఆర్...**

పొరుగున ఉన్న తెలంగాణలో చూసుకుంటే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బయటకు రావడం లేదు. అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతున్నా ఇంకా పోరాటాలు, ఉద్యమాలంటూ హంగామా చేయడం లేదు. ప్రజలకు ఎవరేంటో తెలుసుకునే కొంత సమయం ఇవ్వాలని కేసీఆర్ తన సన్నిహితులతో అన్నారు. ఏప్రిల్ నెలలో జరిగిన బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో మినహాయించి ఆయన పెద్దగా ప్రభుత్వం పై విమర్శలు చేయడం లేదు. ప్రజల్లో అధికార పార్టీ పట్ల వ్యతిరేకత బాగా పెరిగిన తర్వాత బయటకు రావాలని కేసీఆర్ భావిస్తున్నారు. అప్పుడే పార్టీకి రాజకీయంగా లాభం చేకూరుతుందని కేసీఆర్ నమ్ముతున్నారు. అందుకే ఆయన ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారు.

**ఏపీలో జగన్ మాత్రం...**

కానీ తెలంగాణలో కేసీఆర్ అనుసరించిన వ్యూహాన్ని మాత్రం ఆంధ్రప్రదేశ్ లో జగన్ అమలు చేయలేకపోతున్నారు. ఎన్నికలు త్వరగా వస్తాయని తొందరపడుతున్నట్లు కనిపిస్తుంది. ఇక ఈ నెల 4వ తేదీన వెన్నుపోటు దినంగా పాటించాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, అందుకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యక్రమం చేపట్టాలని జగన్ కార్యాచరణ సిద్ధం చేశారు. వెన్నుపోటు దినం సరే.... నీకు వెన్నుపోటు పొడిచి వెళ్లేవారి సంగతిని గురించి పట్టించుకోకుండా, అందుకు గల కారణాలు తెలిసినా మార్పులు చేయకుండా ఉంటే ఏ కార్యక్రమం చేపట్టి ఏం లాభమని పలువురు ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద జగన్ తొందరపడుతూ నేతలను కూడా కంగారు పెడుతున్నట్లే కనిపిస్తుంది. రిజల్ట్ మాత్రం నిల్ అని చెప్పక తప్పదు.

## జగన్ 2.0 వెర్షన్ మొదలైంది

**పెన్ పవర్ డెస్క్:** మాజీ సీఎం జగన్ తీరుపై, ఆయన తెనాలి పర్యటనపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో అరాచక శక్తులకు, దోపిడీ దొంగలకు, గంజాయి ముఠాలకు జగన్ మద్దతు ఇస్తున్నారనేలా ఆయన ప్రవర్తన ఉందని ఆరోపించారు. ఇది జగన్ 2.0 వెర్షన్ అని, ఎన్నికల్లో ఓటమి తర్వాత ఆయనలో అసహనం పెరిగిపోయిందని విమర్శించారు. తెనాలిలో పోలీసు కానిస్టేబుల్‌పై దాడి చేసిన వ్యక్తులను జగన్ పరామర్శించడాన్ని ధూళిపాళ్ల నరేంద్ర తీవ్రంగా తప్పుపట్టారు. "పోలీసులు తప్పు చేసి ఉంటే విచారణ కోరవచ్చు, అంతేకానీ నేర చరిత్ర ఉన్నవారిని, పోలీసులపై దాడి చేసిన వారిని మహాత్మా గాంధీ వారసుల్లా చిత్రీకరిస్తూ జగన్ సర్టిఫికెట్ ఇవ్వడం దారుణం" అని అన్నారు. "మా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాస్వామ్య స్ఫూర్తితో వ్యవహరిస్తున్నారు కాబట్టే, జగన్ మా ప్రభుత్వం కల్పించిన పోలీసుల రక్షణతోనే పర్యటనలు చేస్తున్నారు. కానీ, మళ్లీ అదే పోలీసులను ఆయన తిట్టడం విడ్డూరంగా ఉంది" అని వ్యాఖ్యానించారు. బీసీ వర్గానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్‌పై, దళిత మహిళ అయిన ఆయన భార్యపై దాడి చేసిన వారిని పరామర్శించినందుకు జగన్ తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జూన్ 4వ తేదీన వచ్చిన ఎన్నికల ఫలితాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వెలుగులు తెచ్చిన రోజని, నరకాసుర పాలన పోయి చల్లని చంద్రన్న పాలన వచ్చిన రోజని ధూళిపాళ్ల అభివర్ణించారు. "ఐదేళ్ల పాటు ప్రజలను వెన్నుపోటు పొడిచిన జగన్‌కు, ప్రజలు ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్పారు. 164 సీట్లతో కూటమిని గెలిపించారు. కానీ జగన్ అధికారం కోల్పోయాననే అసహనంతో, ప్రజలు ఇచ్చిన తీర్పును వెన్నుపోటు దినంగా అభివర్ణించడం దారుణం. ఓటమిని స్వీకరించలేని స్థితిలో ఆయన ఉన్నారు. ప్రజలందరినీ వెన్నుపోటుదారులు అనడం ఆయన అహంకారానికి నిదర్శనం" అని మండిపడ్డారు.

గత ఐదేళ్ల జగన్ పాలనలో 'క్రిమినలైజేషన్ ఆఫ్ పోలీస్' జరిగిందని ధూళిపాళ్ల ఆరోపించారు. "వారి పాలనను వ్యతిరేకించిన వారిపై సీఐడీ కేసులు, టీడీపీ కోసం పనిచేసే వారిపై ఏసీబీ కేసులు పెట్టారు. అక్రమ అరెస్టులు, అక్రమ కేసులు బనాయించారు. కొల్లు రవీంద్ర లాంటి వారిని సంబంధం లేని కేసుల్లో ఇరికించారు. పేదల బియ్యాన్ని దొంగతనం చేసిన వారు దొరలయ్యారు. పీఎస్ఆర్ ఆంజనేయులు, ధనుంజయ రెడ్డి వంటి అధికారులు నేరాల్లో భాగస్వాములై జైళ్లకు వెళ్లారు. ఇప్పుడు మా ప్రభుత్వం అధికారులను ప్రజల కోసం, రాష్ట్రం కోసం పనిచేయమని చెబుతోంది" అని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ధూళిపాళ్ల నరేంద్ర స్పష్టం చేశారు. "రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉంటేనే పరిశ్రమలు వస్తాయి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి, ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుంది. గంజాయి నిర్మూలనకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశాం. చట్టాన్ని అతిక్రమించి, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదు" అని హెచ్చరించారు. జగన్ ఇప్పటికైనా తన నడవడిక మార్చుకోవాలని, లేకపోతే ప్రజలు ఆ 11 సీట్లు కూడా లేకుండా చేస్తారని అన్నారు. "పోలీసులు తప్పు చేశారో లేదో న్యాయస్థానాలు నిర్ణయిస్తాయి, జగన్ కాదు" అని నరేంద్ర వ్యాఖ్యానించారు.

# చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం ధర్మం కాదు కదా?

- మొదటి పేజీ తరువాయి

జాన్ విక్టర్, కరీముల్లాలను కొట్టుకుంటూ తెనాలి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారని జగన్ ఆరోపించారు. ఆ రోజు రాత్రంతా వారిని తీవ్రంగా కొట్టారని తెలిపారు. ఏప్రిల్ 26న ఉదయం, స్టేషన్ సమీపంలోని ఐతానగర్ రోడ్డుపైకి తీసుకెళ్లి మళ్లీ విచక్షణారహితంగా కొట్టారని, వారి పరువు ప్రతిష్టలతో ఆడుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడిలో తెనాలి టూ టౌన్ సీఐతో పాటు పక్క పోలీస్ స్టేషన్ సీఐ కూడా పాల్గొన్నారని జగన్ ఆరోపించారు. కాళ్లపై లాఠీలతో కొట్టడం వల్ల తీవ్రమైన గాయాలయ్యాయని, బొబ్బలు కట్టిన దృశ్యాలను ఆయన ప్రస్తావించారు. ఏప్రిల్ 27న, అంటే మూడో రోజు, యువకులను మరో రోడ్డు సెంటర్ అయిన లింగారావు సెంటర్‌కు తీసుకెళ్లి పట్టపగలు మళ్లీ రెండోసారి దారుణంగా కొట్టారని జగన్ వివరించారు. మూడు రోజులుగా పోలీసుల అదుపులోనే ఉన్న విక్టర్ జేబులో పోలీసులే ఒక కత్తి పెట్టి, ఇద్దరు వీఆర్ఓలను పిలిపించి, అతని వద్ద మారణాయుధం దొరికినట్లు పంచనామా రాసుకున్నారని సంచలన ఆరోపణ చేశారు. "మూడు రోజులు మీ దగ్గరే ఉన్న వ్యక్తి జేబులోకి కత్తి ఎలా వచ్చింది?" అని జగన్ పోలీసులను సూటిగా ప్రశ్నించారు.

**వైద్య పరీక్షలు, కోర్టులో హాజరుపరిచిన తీరుపై ఆగ్రహం**

ఇంత దారుణంగా కొట్టి, తీవ్ర గాయాలపాలైన యువకులను ఏప్రిల్ 28న కోర్టులో హాజరుపరిచే ముందు డాక్టర్ వద్దకు తీసుకెళ్లారని, అక్కడ ఎలాంటి గాయాలు లేవని డాక్టర్ చేత సర్టిఫికెట్ ఇప్పించుకున్నారని జగన్ ఆరోపించారు. "పోలీసులు కొట్టారని, గాయాలున్నాయని జడ్జిగారికి చెబితే మళ్లీ ఎస్పీ ఆఫీస్‌కు తీసుకెళ్లి కరెంట్ షాక్ ఇస్తామని పోలీసులు బెదిరించారు" అని బాధితులు చెప్పినట్లు ఆయన తెలిపారు. "మనం ఏ సమాజంలో ఉన్నాం?" అని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.

**జగన్ సంధించిన ప్రశ్నలు**

ఈ సందర్భంగా జగన్ పోలీసుల తీరుపై పలు కీలక ప్రశ్నలు సంధించారు:

ఏప్రిల్ 24న తమపై హత్యాప్రయత్నం జరిగిందని కానిస్టేబుల్ చెబుతుంటే, మరుసటి రోజు ఉదయం 10 గంటల వరకు ఎందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు? పోలీస్ స్టేషన్ కిలోమీటర్ దూరంలోనే ఉంది కదా?

సివిల్ డ్రెస్సులో ఉన్న కానిస్టేబుల్ అంబేద్కర్ విగ్రహం వద్దకు ఎందుకు వచ్చాడు? ఈ ముగ్గురు యువకులతో ఎందుకు గొడవపడ్డాడు? ఏప్రిల్ 25న ఉదయం అదుపులోకి తీసుకున్న యువకులను 24 గంటల్లో కోర్టులో ఎందుకు హాజరుపరచలేదు? ఇది చట్టాన్ని ఉల్లంఘించడం కాదా? ఈ కేసు టూ టౌన్ పోలీసులు చూస్తుంటే, మరో పోలీస్ స్టేషన్ సీఐకి ఈ కేసుతో ఏం సంబంధం? అతను కూడా ఎందుకు కొట్టాడు?

కోర్టుకు తీసుకెళ్లే ముందు ప్రభుత్వ ఆసుపత్రిలో పోలీసులు కొట్టారని, గాయాలున్నాయని యువకులు చెప్పినా, డాక్టర్లు ఎందుకు నమోదు చేయలేదు? మెడికో లీగల్ కేసు అవుతుందని భయపడ్డారా లేక ప్రలోభాలకు లొంగిపోయారా?

**వీడియో లీక్, రౌడీ షీట్ల వ్యవహారం**

ఏప్రిల్ 26న నడిరోడ్డుపై యువకులను కొడుతున్న దృశ్యాలను పోలీసులే వీడియో తీశారని, నెల రోజుల తర్వాత ఆ వీడియో బయటకు వచ్చిందని జగన్ తెలిపారు. పోలీసుల్లోనే కొందరు మంచివారు ఈ అన్యాయాన్ని జీర్ణించుకోలేక వీడియోను విడుదల చేసి ఉండవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ ఘటన జరిగిన తర్వాత, విషయం పెద్దది అవుతుందని తెలిసి, బాధితులైన రాకేష్, విక్టర్, కరీముల్లాలపై రౌడీ షీట్లు తెరిచారని జగన్ ఆరోపించారు. "ఒక జూనియర్ అడ్వకేట్, పాలిటెక్నిక్ చదివిన విద్యార్థి, మెకానిక్‌గా పనిచేస్తున్న యువకుడిపై ఎలాంటి ఆధారాలు లేకుండా ఘటన జరిగిన తర్వాత రౌడీ షీట్లు ఎలా తెరుస్తారు?" అని ఆయన ప్రశ్నించారు. వారిపై గతంలో ఏవైనా కేసులుంటే ఉండొచ్చని, కానీ వాటికి ఈ ఘటనకు ఏం సంబంధమని నిలదీశారు. కరీముల్లా అనే 21 ఏళ్ల యువకుడిపై ఎలాంటి పాత కేసులు లేవని ఆయన స్పష్టం చేశారు. బాధితుల కుటుంబాల్లో చదువుకున్న వాళ్లు ఉన్నారని... రాకేష్ చెల్లెలు ఇంజనీర్ అని, రాకేష్ కూడా పాలిటెక్నిక్ మెకానికల్ చదివాడని జగన్ గుర్తుచేశారు. ఇలాంటి వారి పరువు తీస్తూ, నడిరోడ్డు మీద కొట్టి, పబ్లిక్ షేమింగ్ చేయడం ధర్మమేనా అని ప్రశ్నించారు. పోలీసులు తమ తప్పును కప్పిపుచ్చుకోవడానికి, బాధితులపై సంఘ విద్రోహ శక్తులు, నేరస్తులు, గంజాయి బ్యాచ్, రౌడీలుగా ముద్ర వేస్తున్నారని ఆయన ఆరోపించారు. మంగళగిరికి చెందిన వారిని తెనాలికి తీసుకొచ్చి కొట్టడం వెనుక ఆంతర్యమేమిటని, ఇది పోలీసులు చెబుతున్నవన్నీ అవాస్తవాలని చెప్పడానికి నిదర్శనం కాదా అని జగన్ వ్యాఖ్యానించారు. ఈ మొత్తం ఘటనపై సమగ్ర విచారణ జరిపి, దోషులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# చైనా పెట్టుబడులే మా ఆర్థిక వ్యవస్థకు కీలకం

- మొదటి పేజీ తరువాయి

అన్నారు. చైనా-బంగ్లాదేశ్ మధ్య వాణిజ్యం, పెట్టుబడులే ప్రధాన అంశంగా జరిగిన ఓ సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

బంగ్లాదేశ్ ఇన్వెస్ట్‌మెంట్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. చైనా వాణిజ్యశాఖ మంత్రి వాంగ్ వెంటావో ఈ సదస్సుకు ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో యూనస్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా తయారీ రంగంలో చైనా కంపెనీలు మంచి పేరు సంపాదించాయని కొనియాడారు. చైనాతో కలిసి పనిచేయడానికి బంగ్లాదేశ్ సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. తమ దేశంలో చైనా భారీగా పెట్టుబడులు పెడితే, దేశ ఆర్థిక ముఖచిత్రమే మారిపోతుందని ఆయన అభిప్రాయపడ్డారు. దేశ ఆర్థిక వృద్ధిని పరుగులు పెట్టించి, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని యూనస్ తెలిపారు. పెట్టుబడులను ఆకర్షించడం, చట్టాలను సరళీకరించడం, వ్యాపార కార్యకలాపాలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడం ద్వారా ముందుకు సాగుతున్నామని ఆయన వివరించారు. ఇరు దేశాల మధ్య ఆర్థిక బంధం బలపడుతున్న తరుణంలో ఈ సదస్సు ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో భారీగా పెట్టుబడులు పెట్టాలని చైనా కంపెనీలకు సూచించిన ఆ దేశాధ్యక్షుడు జిన్‌పింగ్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం మహమ్మద్ యూనస్ ఇటీవల చైనా వెళ్లిన విషయం తెలిసిందే. అక్కడ పలు కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు, అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో కూడా ఆయన సమావేశమయ్యారు. బంగ్లాదేశ్ ఆర్థిక వ్యవస్థకు పునరుత్తేజం కల్పించేందుకు చైనా నుంచి పెట్టుబడులను మరింతగా పెంచాలని ఆ భేటీలో యూనస్ విజ్ఞప్తి చేశారు. తీస్తా నది సమగ్ర నిర్వహణ, పునరుద్ధరణ ప్రాజెక్టు (టీఆర్‌సీఎంఆర్‌పీ)లో పాలుపంచుకోవడానికి చైనా కంపెనీలను బంగ్లాదేశ్ స్వాగతిస్తున్నట్లు తెలిపారు. చైనా ఇస్తున్న రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించాలని, ఆ దేశ నిధులతో నడుస్తున్న ప్రాజెక్టులకు కమిట్‌మెంట్ ఫీజును రద్దు చేయాలని, పలు అభివృద్ధి ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వాలని ఆయన కోరినట్లు సమాచారం

# కమల్ హాసన్‌కు కర్ణాటక హైకోర్టు వార్నింగ్

- మొదటి పేజీ తరువాయి

చేయవద్దని హెచ్చరించింది. ఈ వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని, అవసరమైతే క్షమాపణ చెప్పాలని కమల్ హాసన్ కు కోర్టు తేల్చి చెప్పింది. "మీరు సామాన్యులు కారు. మీకు వాక్ స్వాతంత్ర్యం ఉంది, కానీ ఇతరుల మనోభావాలను గాయపరిచే హక్కు లేదు. ప్రజల మనోభావాలను దెబ్బతీసేంతగా ప్రాథమిక హక్కును వినియోగించుకోలేరు. ఇప్పుడు మేం ఈ విషయాన్ని మీకే వదిలేస్తున్నాం.. మీ వ్యాఖ్యలతో ఎవరైనా బాధపడి ఉంటే క్షమాపణ చెప్పండి" అని కోర్టు పేర్కొంది. కమల్ హాసన్ కొత్త సినిమా 'థగ్ లైఫ్' గురువారం విడుదల కానున్న నేపథ్యంలో, "కర్ణాటక నుంచి కోట్ల రూపాయల ఆదాయం రావచ్చు... కానీ కన్నడ ప్రజలు వద్దనుకుంటే ఆ ఆదాయాన్ని వదులుకోవాల్సి ఉంటుంది" అని కోర్టు వ్యాఖ్యానించింది. తమిళనాడులో అధికార పార్టీ డీఎంకే మద్దతుతో కమల్ హాసన్ రాజ్యసభలో అడుగుపెట్టనున్న విషయం తెలిసిందే. అయితే, తన తాజా చిత్రం 'థగ్ లైఫ్' ఆడియో రిలీజ్ ఫంక్షన్ లో చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. "నా జీవితం, నా బంధుత్వం తమిళం. మీ భాష (కన్నడ) తమిళం నుంచే పుట్టింది, కాబట్టి మీరు కూడా అందులో భాగమే" అని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలపై కర్ణాటకలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. కమల్ హాసన్ క్షమాపణ చెప్పాలని,

లేదంటే కర్ణాటకలో థగ్ లైఫ్ సినిమా విడుదలను అడ్డుకుంటామని కన్నడ సంఘాలు హెచ్చరించాయి. కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ కూడా ఇదే ప్రకటన చేయడంతో కమల్ హాసన్ కోర్టుకెక్కారు. కాగా, కమల్ హాసన్ సినిమా 'థగ్ లైఫ్' విడుదలను కర్ణాటకలో అడ్డుకోవద్దని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై కోర్టు విచారణ జరిపింది. ఇప్పటికే కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (కేఎఫ్‌సీసీ) సోమవారం ఈ సినిమా ప్రదర్శనను రాష్ట్రంలో నిషేధించింది. కమల్ క్షమాపణ చెప్పే వరకు సినిమా విడుదలకు అనుమతించేది లేదని కేఎఫ్‌సీసీ అధ్యక్షుడు ఎం.ఎం. నరసింహులు స్పష్టం చేశారు. అయితే, తాను తప్పు చేయలేదని, కాబట్టి క్షమాపణ చెప్పే ప్రసక్తే లేదని కమల్ హాసన్ గత శుక్రవారం తేల్చిచెప్పారు. ఈ వివాదంపై కర్ణాటక బీజేపీ చీఫ్ యడ్యూరప్ప కూడా కమల్ హాసన్‌పై మండిపడ్డారు.

# అది రాయి దాడి కాదు... ఒక వడ్డెర కులస్తుడి జీవితాన్ని జగన్ నాశనం చేశారు

- మొదటి పేజీ తరువాయి

అక్రమంగా జైలు జీవితం గడిపిన సతీశ్‌ను, అతని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఏబీవీ మాట్లాడుతూ, "గజమాల వేసినప్పుడు తగిలిన చిన్న గాయాన్ని ఉద్దేశపూర్వకంగా రాయి దాడిగా చిత్రీకరించి, సానుభూతి పొంది, రాజకీయంగా లబ్ధి పొందాలని చూశారు. దీనికోసం ఏ పాపం తెలియని ఒక నిరుపేద వడ్డెర యువకుడిని, అతని కుటుంబాన్ని బలిపశువును చేశారు. ఇది రాయి దాడి కాదు, ఒక వడ్డెర బిడ్డ జీవితాన్ని జగన్ నాశనం చేసిన ఉదంతం" అని ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రభుత్వం మారినా, ఆ దుర్మార్గపు కేసును ఇప్పటికీ కొట్టివేయకుండా తిప్పుతూనే ఉన్నారు. ఈ రోజు వరకు కూడా కేసులో ఎలాంటి పురోగతి లేదు. ఆ కుటుంబానికి రెండు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి మభ్యపెట్టారు. సతీశ్‌పై ప్రయోగించిన థర్డ్ డిగ్రీ చిత్రహింసల గురించి వింటే గుండె తరుక్కుపోతుంది. ఆ యువకుడు ఇప్పటికీ తన చేత్తో అన్నం కూడా తినలేని దయనీయ స్థితిలో ఉన్నాడు. ఇంతటి ఘోరానికి పాల్పడిన పోలీసు అధికారులపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు? దీని ద్వారా సమాజానికి ఏ విధమైన సందేశం ఇవ్వాలనుకుంటున్నారు? బాధితులు చేసిన తప్పేంటి? ఈ కేసుతో వారికి ఏ మాత్రం సంబంధం లేకపోయినా, ఎలాంటి సాక్ష్యం లేకపోయినా ఎందుకు ఇంతలా వేధించాలి?" అని ఏబీ వెంకటేశ్వరరావు తీవ్ర స్వరంతో ప్రశ్నించారు. ఈ అమానుష ఘటనలో అమాయకులను బలిపశువులను చేసిన బాధ్యులైన పోలీసు అధికారులపై ప్రస్తుత ప్రభుత్వం, డీజీపీ, పోలీస్ కమిషనర్ తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సతీశ్‌పై బనాయించిన అక్రమ కేసును వెంటనే మూసివేయాలని, బెయిల్ బాండ్స్‌ను రద్దు చేసి, వారు చెల్లించిన డబ్బులను తిరిగి ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా, ప్రభుత్వం బాధితులకు తగిన నష్టపరిహారం చెల్లించి, వారి జీవితాలకు భరోసా కల్పించాలని వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ ఘటన జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన అరాచకాలకు నిదర్శనమని, ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందని ఆయన స్పష్టం చేశారు.

# దీపావళి, సంక్రాంతి కలిపి చేసుకుందాం

- మొదటి పేజీ తరువాయి

"గతేడాది జూన్ 4న రాక్షస పాలనకు ముగింపు పలికిన సందర్భాన్ని దీపావళిగా జరుపుకోవాలి. ప్రతి ఇంటి వద్ద రంగులతో ముగ్గులు వేసి సంక్రాంతిలా ఆనందంగా జరుపుకోవాలి" అంటూ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుక జరిపారు. తన పర్యటనలో, తొలుత విజయవాడ విద్యాధరపురంలో వృద్ధ దంపతుల ఇంటికి వెళ్లిన మంత్రి నాదెండ్ల స్వయంగా రేషన్ సరుకులు అందజేశారు. కొద్దిసేపు వృద్ధ దంపతులతో మాట్లాడారు.. కొత్త రేషన్ విధానం అమలుపై ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా డీలర్లు ఇచ్చే బియ్యం నాణ్యతపై స్థానికుల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు.. అనంతరం విద్యాధరపురం చెరువు సెంటర్ నందున రెండు షాపులను మంత్రి తనిఖీ చేశారు. బయట డిస్ప్లే బోర్డు ఏర్పాటు. ఇంటర్నెట్ సౌకర్యం, సర్వర్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. డీలర్ల అందిస్తున్న మెటీరియల్ నిల్వలు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఇంటింటికీ సేవ లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం అన్నారు. ఎనీ టైం రేషన్ అదేవిధంగా ప్రతి నెల ఒకటో తేదీ నుంచి 15 తేదీల్లోపు ఉదయం సాయంత్రం వేళల్లో రేషన్ షాప్ నుంచి లబ్ధిదారులు వారి అనుకూలమైన సమయంలో రేషన్ సరుకులు తీసుకున్న సౌకర్యం కల్పించామన్నారు. జూన్ ఒకటో తేదీ నుంచి ఇప్పటికి మూడు రోజుల్లో 62 లక్షల 14 వేల కార్డుదారుల కుటుంబాలకు రేషన్ సరుకులను అందించమన్నారు. అంటే దాదాపు 42.14 శాతం మందికి మూడు రోజుల్లో సరుకులు అందజేసినట్టు తెలిపారు.

అదేవిధంగా 65 సంవత్సరముల పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ప్రతి నెల ఒకటో తేదీ నుంచి ఐదో తేదీ లోపు వారి ఇంటి వద్దకే సరుకులు అందజేస్తామని మాటిచ్చామని అన్నారు... అందులో భాగంగా మూడు రోజుల్లో ఆరు లక్షల మందికి వారి ఇంటి వద్దనే సరుకులు అందజేసినట్లు తెలిపారు. ఈనెల 5వ తేదీ లోపు మిగిలిన వృద్ధులు దివ్యాంగులకు వారి ఇంటి వద్దకే వెళ్లి సరుకులు అందజేస్తామని వివరించారు.

రేషన్ షాప్‌లలో వినియోగదారుల కోసం సౌకర్యవంతమైన వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. గతంలో ఉన్న పాత విధానాన్ని మళ్లీ ప్రవేశపెట్టాం అని గుర్తు చేశారు. రేషన్ సరఫరాలో పొరపాట్లకు తావులేకుండా సేవా భావంతో పని చేయాలని డీలర్లకు సూచించారు.ం

## జగన్ రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నారు

- మొదటి పేజీ తరువాయి

మండిపడ్డారు. అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "రాజకీయాల్లో ఆత్మహత్యలే తప్ప హత్యలు ఉండవనేది జగన్ లాంటి వారిని చూసే పుట్టింది. గంజాయి బ్యాచ్‌ను పరామర్శించి ఆయన రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నారు" అని రఘురామ వ్యాఖ్యానించారు. పోలీసులపై హత్యాయత్నానికి పాల్పడిన నిందితులకు జగన్ అండదండలు అందించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇటువంటి చర్యల ద్వారా జగన్ ప్రజలకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారని నిలదీశారు.

గతంలో తాను పార్లమెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు, జగనే తనను కస్టడీలో కొట్టించారని రఘురామ సంచలన ఆరోపణ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో జగన్‌ను చూసి జాలిపడటం తప్ప ఏమీ చేయలేమని ఆయన అన్నారు. "నేరగాళ్లను వెనకేసుకొచ్చే నాయకుడు దొరకడం వైసీపీ నేతల అదృష్టం" అంటూ రఘురామ ఎద్దేవా చేశారు. జగన్ వైఖరి రాష్ట్ర ప్రజలకు తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, ఆయన చర్యలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అభిప్రాయపడ్డారు.

## "నరేందర్... సరెండర్" అని ట్రంప్ అనగానే ప్రధాని మోదీ లొంగిపోయారు

- మొదటి పేజీ తరువాయి

ట్రంప్ ఆదేశాలను మోదీ తు.చ. తప్పకుండా పాటించారు" అని రాహుల్ గాంధీ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ గతంలో అగ్రరాజ్యాలను ధైర్యంగా ఎదుర్కొన్నదని గుర్తుచేశారు. "అమెరికా బెదిరింపులను కూడా లెక్కచేయకుండా ఇందిరా గాంధీ హయాంలో 1971లో పాకిస్థాన్‌ను భారత్ విచ్ఛిన్నం చేసింది. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అగ్రరాజ్యాలకు వ్యతిరేకంగా పోరాడింది, ఎప్పటికీ తలవంచదు. గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్ వంటి మహనీయులంతా అగ్రరాజ్యాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధులే" అని రాహుల్ గాంధీ అన్నారు.

# రెవెన్యూ అధికారులు రీ సర్వే మర్చిపోయారా?

## జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్ 3:**రెవెన్యూ అధికారులు భూములు రీ సర్వే ప్ర క్రియ మర్చిపోతున్నారని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ హెచ్చరించారు.భూముల సర్వే సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.జూన్ నెలాఖరునాటికి మ్యుటేషన్లు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. రీ సర్వే చేయడానికి 13 నోటిఫికేషన్ జారీ చేయకపోతే షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని తాహాశీల్దారులను హెచ్చరించారు.మంగళవారం క్యాంపు కార్యాలయం నుండి 22 మండలాల రెవెన్యూ అధికారులు,సర్వే అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వేలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మ్యుటేషన్ల ప్రక్రియ పక్కాగా చేపట్టాలన్నారు.వ్యవసాయ భూములకు నీటి వినియోగం చేసే చోట నీటి పన్నులను వసూళ్లు చేయాలని ఆదేశించారు.రంపచోడవరం డివిజన్లో మ్యుటేషన్లు,రీ సర్వే ప్రక్రియ సంతృప్తికరంగా జరగడం లేదని వేగం పెంచాలన్నారు.మ్యుటేషన్ల రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు.హైకోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వ భూముల ఆక్రమణలను తొలగించాలన్నారు.ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూమలను సర్వే చేసి రిపోర్టు సమర్పించాలన్నారు.రెవెన్యూ అధికారులు,ఎంపిడిఓలు, పంచాయతీ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి దురాక్రమణ చేసిన భూములను గుర్తించాలని చెప్పారు. అభ్యంతరకరమైన పోరంబోకు భూములను ఆక్రమిస్తే తొలగించి అభ్యంతరంలేని పోరంబోకు భూములలో ఇళ్ల స్థలాలు కేటాయించాలని సూచించారు. గతంలో జారీ చేసిన ఇళ్ల స్థలాల పట్టాలను పునఃపరిశీలించాలని ఆదేశించారు.ఇళ్ల పట్టాలు ఇచ్చిన వారికి వేరే చోట ఇళ్లు లేదా ఇళ్ల స్థలాలు ఉంటే గతంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలను రద్దు చేసి ఇళ్లు లేని పేదలకు కేటాయించాలని స్పష్టం చేసారు.ఈ సమావేశంలో పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ పర్చువల్ డిఆర్ఓ కె. పద్మలత, సర్వే సహాయ సంచాలకులు కె.దేవేంద్రుడు,22 మండలాల తాహాశీల్దారులు,సర్వేయర్లు,వి ఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# ఆక్రమణ స్థలాలు మూడు రోజుల్లో ఖాళీ చేయాలి:





## తహసీల్దార్ రామకృష్ణ

**చింతపల్లి పెన్ పవర్ జూన్ 3:-** చింతపల్లి మండల కేంద్రంలో హనుమాన్ జంక్షన్ నుండి డిగ్రీ కళాశాల వరకు అర్ అండ్ బి స్థలాలను మూడు రోజుల్లో ఖాళీ చేయాలని స్థానిక తహసీల్దార్ టి. రామ కృష్ణ అన్నారు. మంగళవారం సంతబయలు వద్ద రెవెన్యూ అధికారులు అక్రమ కట్టడాలను గుర్తించారు. కొలతలు వేసి ఆర్ అండ్ బి స్థలాల్లో నిర్మించిన కట్టడాలను తొలగించాలని ఆదేశించారు. స్థానిక తహసీ ల్దార్ ఆర్అండ్ స్థలాల్లో నిర్మించిన అక్రమ కట్టడాలను స్వయంగా పరిశీలించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధుల అభ్యర్ధన మేరకు ఆర్ అండ్ బి స్థలాల్లో నిర్మించిన అక్రమ కట్టడాలను స్వచ్ఛందంగా తొలగించుకునేందుకు గడవు ఇవ్వడం జరిగిందన్నారు. రహదారికి ఇరువైపులా రెవెన్యూ అధికారులు మార్కు చేసిన స్థలాన్ని ఖాళీ చేయాలన్నారు. అర్అండ్ స్థలాల్లో ఎటువంటి కట్టడాలు ఉండరాదన్నారు. నిర్ణయిత సమయంలో ప్రజలు అక్రమ కట్టడాలను తొలగించక పోతే అర్అండ్, రెవెన్యూశాఖ కట్టడాలనుకూల్చివేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం ప్రధాన కార్యదర్శి పెదిరెడ్డి బేతాళుడు. హెచ్ఐడబ్ల్యూవో పసుపులేటి వినాయకరావు. జీసీసీ ఉద్యోగుల సంఘం నాయకుడు దురియా హేమంత్, వర్తకులు పాల్గొన్నారు.



# కాకరపాడు లో కుట్టుమిషన్లు కేంద్రాన్ని ప్రారంభం...!

- పాడేరు టిడిపి ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి

**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 3 :** మండలంలోని కాకరపాడు గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి బీసీ కార్పొరేషన్ సంబంధించి కుట్టు మిషన్ల ట్రైనింగ్ కేంద్రాన్ని ప్రారంభం చేసిన పాడేరు నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే శ్రీమతి గిడ్డి ఈశ్వరి. ఈ సందర్భంగా
ఈశ్వరి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం చంద్రబాబునాయుడు పవన్ కళ్యాణ్ కుట్టు మిషన్లు ట్రైనింగ్ ఇచ్చి వీరి యొక్క సొంత కాళ్ళ మీద నిలపడే ఉపాధిని కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్క మహిళ డ్వాక్రా గ్రూపుల్లో చేర్చి వాళ్లకు ఎంతో ప్రయోజకులను చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడు దక్కుతుందని ఆమె అన్నారు
అలాగే కొయ్యూరు మండలంలో 103 మంది మహిళలు అప్లై చేసుకోగా వీరికి మూడు నెలలు ట్రైనింగ్ ఇచ్చి ట్రైనింగ్ తీసుకున్న ప్రతి ఒక్క మహిళకు ఈ మిషన్లను ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది అని ఆమె అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో కొయ్యూరు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు మండల మహిళా అధ్యక్షురాలు బోనంగి సత్యవతి రాజేంద్రపాలెం సర్పంచ్ పిటా సింహాచలం చింత పల్లి మండల పార్టీ అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు గూడెం కొత్త. విధి ఎంపీటీసీ పసుపులేటి నాగమణి, సుమర్ల సాంబశివ, గాం రమాదేవి. ఏలూరు రత్నం దారకొండ నారాయణమూర్తి మేడిబోయిన సత్తిబాబు. కే. వర లక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.

# మోదకొండమ్మను దర్శించుకున్న అనకాపల్లి ఎంపీ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్





**చోడవరం పెన్ పవర్ జూన్ 03:**మాడుగుల శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా విచ్చేసిన అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు శ్రీ సీఎం రమేష్ , మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి , రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ %ు% అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు , రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ %ు% ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ , డిసిఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ శ్రీనాధు శ్రీనివాసరావు మరియు ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఆలయ పూజారులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ మరియు ఉత్సవ కమిటీ చైర్మన్ నాయకులను సాలువలతో సత్కరించి అమ్మవారి చిత్రపటాలను బహుకరించారు.

# రేగిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి నిర్లక్ష్యం వైఖరి.






**గుమ్మలక్ష్మీపురం జూన్ 03 పెన్ పవర్ :** మండలంలో గల లోవముతా గిరిజన ప్రాంతంలో వైద్య సేవలకు అందుబాటులో ఉన్నటువంటి రేగిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారులు తమ విధులకు నిర్లక్ష్యం వహిస్తున్నారు.
ఈ సందర్భంగా రేగిడి గ్రామ ప్రజలు మరియు రోగులు ఇచ్చిన సమాచారం ప్రకారం, మంగళవారం నాడు రేగిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పత్రిక విలేకరులు సందర్శించడం జరిగింది. ఈ మేరకు గ్రామస్తులు మరియు రోగులు మాట్లాడుతూ సీజనల్ లో మలేరియా స్వరాలు గిరిజన ప్రజలకు ఎక్కువగా వస్తున్న పరిస్థితుల్లో కూడా రోగులకు సరైనటువంటి వైద్య సేవలు అందకపోవడం చాలా దారుణంగా ఉందని అన్నారు. అంతేకాకుండా , రోగులకు వైద్య అధికారి చూసి తనిఖీ చేయవలసిన బాధ్యతలు కూడా సంబంధిత వైద్య సిబ్బంది కి అప్పగించి, వైద్యాధికారి తమ సొంత పనుల నిమిత్తం స్వగృహములో ఉండటం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా కాళ్లు నొప్పులు ఒళ్ళు నొప్పులు తదితర చిన్న చిన్న ఆరోగ్య ఇబ్బందులకు మాత్రమే సంబంధిత సిబ్బంది వైద్య సేవలు అందిస్తున్నారని, ఎమర్జెన్సీ రోగులకు వైద్యాధికారిలేని పరీక్షాన జిల్లా ఆసుపత్రులకు మరియు సిహెచ్ కురుపాం కు తరలించే ఏర్పాట్లు కూడా చేస్తున్నారని అన్నారు. దీనివల్ల చాలా దూరం కొండ శిఖర గిరిజన గ్రామాలు నుండి వచ్చినటువంటి రోగులకు సరైన వైద్య సేవలు అందించకపోవడం వల్ల రోగులు సంచి డాక్టర్లను ఆశ్రయించవలసి వస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు, అందువలన సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి రేగిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని లేని పక్షాన ఆ స్థానంలో వేరే వైద్య అధికారులను నియమించాలని పత్రిక మూలంగా తెలియజేయడం జరుగుతుందని అన్నారు.

# రేషన్ సరఫరాను పరిశీలించిన ఎంపీడీవో

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూన్ 3:** జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు గూడెం కొత్త వీధి మండల ఎంపీడీవో ఉమామహేశ్వరరావు జీకే వీధిలో గల 24 నెంబర్ రేషన్ షాపును ఈవో పిఆర్డి పాపారావు తో కలిసి పరిశీలించారు. రేషన్ కార్డుదారులందరికీ సక్రమంగా బియ్యం మరియు పంచదార పంపిణీ చేయాలని 65 సంవత్సరాలు నిండిన కార్డుదారులకు వారి ఇంటి వద్దకే సరుకులను తీసుకువెళ్లి ఇవ్వాలని సూచించారు. మండలంలో రేషన్ పంపిణీలో అలసత్వం వహిస్తే అటువంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.



# వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- పాడేరు అసెంబ్లీ వైసిపి కోశాధికారి కుందేరి రామకృష్ణ



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, జూన్ 3:** అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో జిల్లా వైసీపీ అధ్యక్షులు, పాడేరు శాసనసభ్యులు మత్స్యరస విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీన జరగనున్న వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పాడేరు అసెంబ్లీ వైసిపి కోశాధికారి, దామనాపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ పిలుపునిచ్చారు. నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసారని,అనేక వర్గాల ప్రజలు మోసపోయారని అన్నారు. చంద్రబాబు చేసిన మోసాలు అరాచకాలు అన్యాయాలపై వైఎస్ఆర్సిపి నిరసన కార్యక్రమాన్ని చేపడుతుందని కావున ప్రజల స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# జనసేన పార్టీ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తాము

- పెదవలస పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షుడు విరోజీ త్రిమూర్తులు



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, జూన్ 3:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో అరకు పార్లమెంట్ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టరు వంపూరు గంగులయ్య సూచనల మేరకు కోర్ కమిటీ సభ్యులు గొర్లె వీర వెంకట్, కొయ్యం బాలరాజు పంచాయతీ కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా పెదవలస పంచాయతీకి సంబంధించి జనసేన పార్టీ అధ్యక్షునిగా వీరోజి త్రిమూర్తులు, ఉపాధ్యక్షులుగా గడుతూరి రమణ బాబులను ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ అధ్యక్షునిగా ఎన్నిక కాబడ్డ వీరోజి త్రిమూర్తులు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు జనసేన పార్టీ యొక్క ఆశయాలకు అనుగుణంగా పని చేస్తామని,నియోజకవర్గ ఇన్చార్జ్ సూచనలు పాటిస్తూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన పార్టీ ని సన్నద్ధం చేస్తామని అన్నారు. తమను అధ్యక్షా ఉపాధ్యక్షులుగా నియమించినందుకు ఇన్చార్జ్ గంగులయ్యకు,కోర్ కమిటీ సభ్యులు వీర వెంకట్, బాలరాజు లకు, స్థానిక సర్పంచ్ పాంగి కృష్ణవంశీకి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ వసుపరి ప్రసాదుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

# "ప్యాటర్న్స్ ఎ మెషిన్ లెర్నింగ్ పర్స్పెక్టివ్"

- గణాంక శాస్త్రంలో లావణ్యకు డాక్టరేట్ ప్రదానం
- వైస్ ఛాన్సలర్ ఆచార్య. జి. పి రాజశేఖర్



**ఎ.యు. పెన్ పవర్, జూన్ 3 :** ఆంధ్ర విశ్వవిద్యాలయం, గణాంకశాస్త్ర (స్టాటి స్టిక్స్) విభాగంలో పరిశోధక విద్యార్థిని మాకిన వెంకట లావణ్య. విభాగాధ్యక్షులు ఆచార్య బి. మునిశ్వామి పర్యవేక్షణలో "సమ్ అప్లికేషన్స్ ఆఫ్ కౌంట్ డాటా రిగ్రెషన్ మోడల్స్ ఫర్ ఫెర్టిలిటీ లి ప్యాటర్న్స్ ఎ మెషిన్ లెర్నింగ్ పర్స్పెక్టివ్ " అనే అంశంపై పరిశోధన చేశారు. ఈ పరిశోధ నలో ఆమె అంతర్జాతీయ ఖ్యాతిగల జర్నల్స్లో పరిశోధన పత్రాలను ప్రచురించడమే కాకుండా, పలు అంతర్జాతీయ సదస్సుల్లో పత్రాలు ప్రద ర్శించారు. ఈ అధ్యయ నం గణాంకశాస్త్ర (స్టా టిస్టిక్స్) కౌంట్ డాటా రిగ్రెషన్ మోడల్స్ మరియు మెషిన్ లెర్నింగ్ సాంకేతికతలను ఉపయోగించి సంతానోత్పత్తి నమూనాలను (చైల్డ్రన్ ఎవర్ బోర్న్ సంఖ్య ఆధారంగా) విశ్లేషించడం మరి యు అంచనా వేయడంలో కేంద్రీకృతమైంది. ఇందులో మహి ళల వయస్సు, నివాస స్థానం, ఫెర్టిలిటీ ప్రిఫ రెన్స్, మతం, వివాహ స్థితి వంటి అంశాల ప్రభా వాన్ని ముఖ్యంగా వివరించింది. ఆమె పరిశోధన కొత్త నమూనా దృక్కోణాలను పరిచయం చేసి, పాలసీ నిర్ణయాధికారులకు విలువైన అవగాహ నను అందించడమే కాకుం డా, సంతానోత్పత్తి ధోరణులను సమర్థవంతంగా నిర్వహించడానికి మరియు కుటుంబ సంకల్ప విధానాలను మెరుగుపరచడానికి డేటా ఆధా రిత వ్యూహాల ను సిఫార్సు చేసింది. ఈ పరిశో ధన విద్యా పరిశోధ నలో ప్రాముఖ్యతను చేర్చ డమే కాకుండా, జనాభా అధ్యయనాలు మరి యు సామాజి క-ఆర్థిక పరిశోధనలకు కూడా ప్రాయోగిక పర్యావరణం కల్పిస్తుంది.

ఈ సందర్భంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జి.పి. రాజశేఖర్ ఆమెను అభినందించారు తన పరిశోధనకు అవకాశం కల్పించినందుకు ఆంధ్ర విశ్వవిద్యాలయం అధి కారులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# వైసిపికి వెన్నుపోటు దినం నిర్వహించే నైతిక హక్కులేదు.

- జగనే పెద్ద వెన్నుపోటు దారుడు
- జిల్లా టిడిపి అధ్యక్షులు గండి బాబ్జి



**విశాఖ దక్షిణం పెన్ పవర్ జూన్ 3 :** కూటమి ప్రభుత్వం ఒక్క హామీ కూడా అమలు చేయలేదని జగన్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాను అని రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. మంగళ వారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మా ట్లాడారు.వైసిపికి వెన్నుపోటు దినం నిర్వహించే నైతిక హక్కు లేదు. జగనే పెద్ద వెన్నుపోటు దారుడు అని పేర్కొన్నారు శివ కుమార్ కి వెన్ను పోటు పొడిచి పార్టీ ని జగన్ తీసుకున్నాడు. బాబాయ్య కి గొడ్డలి పోటు పొడిచి ఇప్పుడు వెన్నుపోటు దినం నిర్వహిస్తావా? అని ఎద్దేవా చేశారు సొంత చెల్లికి, తల్లికి వెన్ను పోటు పొడి చింది నువ్వు కాదా అని ప్రశ్నించారు. వైసిపి హయంలో రాష్ట్రం సర్వనాశనం అయింది పెన్షన్ 4 వేలు చేసింది కూటమి ప్రభుత్వం కదా? వైసిపి హయంలో 1000 పెంచడానికి 5 ఏళ్ల సమయం తీసుకున్నారు అని గుర్తు చేశారు. ఉచిత గ్యాస్ అమలు చేశాం అన్నదాత సుఖీ భవ, తల్లి కి వందనం, ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తాం అని చెప్పారు.అమరావతిని సర్వనాశనం చేశారు మూడు రాజధానులు అని చెప్పి ప్రజలను మభ్యపెట్టారు .సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నాం.ఇప్పటికే 70 శాతం హామీలు అమలు చేశాం అని తెలిపారు. రాష్ట్ర ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ దక్షిణ నియో జకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సీతం రాజు సుధాకర్ మాట్లాడుతూ జగన్ అధికారంలోకి రావడంతోనే విధ్వంసంతో పాలన మొదలు పెట్టాడు ఆపాలనను చూసి రాష్ట్రానికి రావా ల్సిన పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందు రాలేకపోయారు. చంద్రబాబు నాయుడు ని అరెస్టు చేసినప్పుడు 100 దేశాలలో నిరసన తెలిపారు. అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి విధ్వంసం తప్ప ఎటువంటి అభివృద్ధి చేయలేకపోయాడు. వాలంటీర్లు నియామాకం చేసి వాళ్ళ భవిష్యత్తు మీద దెబ్బ కొట్టాడు వారు ఎక్కడ ఉద్యోగం చేసుకోలేని పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో ఏదైనా సంఘటన జరిగితే గద్ద లాగా వాలిపోదామని ఎదురుచూసే వ్యక్తి త్వం జగన్ ది అని మండిపడ్డారు. నేను నా అనే ధోరణితో వైసిపి కార్యకర్తలు కూడా రోడ్డుమీద పడితే పరిస్థితికి తీసుకొచ్చాడు జగన్ అని అన్నారు.

# జూ అభివృద్ధి, నిర్వా హణ, పర్యాటక ప్రమోషన్,





- మాండై వైల్డ్ లైఫ్ ప్రతినిధుల పర్యటన
- ఎంపీ భరత్ ఆహ్వానం మేరకు విచ్చేసిన సింగపూర్ ప్రతినిధులు

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం జూన్ 3 :** సింగపూర్‌కు చెందిన మాండై వైల్డ్ లైఫ్ గ్రూప్ ప్రతినిధులు విశాఖపట్నంలోని ఇందిరా గాంధీ జూలాజికల్ పార్క్‌ను సందర్శిం చారు. ఈ పర్యటన విశాఖ పార్లమెంట్ సభ్య లు భరత్ ఆహ్వానంపై నిర్వహించబడింది.ఈ సందర్భం గా, మాండై ప్రతినిధులు జూ అభివృద్ధి, నిర్వా హణ, పర్యాటక ప్రమోషన్, మరియు వన్య ప్రాణుల సంరక్షణపై లోతుగా అవగాహన కలిగి, పార్క్‌లోని వివిధ విభాగాల ను పరిశీలించారు. ఇందిరా గాంధీ జూలాజికల్ పార్క్ క్యూరేటర్ మంగమ్మ గారు జూ ప్రస్తుత సౌకర్యాలు, ప్రాజె క్టులు, మరియు భవిష్యత్తు అవసరాలపై వివరంగా చెప్పారు.ఈ సందర్భ నలో పాల్గొన్న మాండై ప్రతినిధుల వివరాలు మైక్ బార్న్లే సీఈవో, మాండై వైల్డ్ లైఫ్ గ్రూప్,మార్క్ క్రెమెడ్స్ మార్క్ క్రెమెడ్స్ -వైస్ ప్రెసిడెంట్ సుభాష్ చంద్రన్ సుభాష్ చంద్రన్ - జూలాజీ, ఆకర్షణల అభివృద్ధి కెరిన్ ఎన్జ్ కా యీ కెరిన్ ఎన్జ్ కా యీ - సీనియర్ మేనేజర్, ఈకోటూరి జం,నేచర్ బేస్డ్ సొల్యూషన్స్ %ఒ% కన్సల్టింగ్ పర్యాటక ఆకర్షణగా విశాఖ జూను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని ఎం.పీ భరత్ ఈ సందర్భంగా వివరించారు. సింగపూర్ మాం డై జూ వంటి అంతర్జాతీయ ప్రమాణాల పర్యా టక కేంద్రముగా విశాఖ జూను తీర్చిదిద్దే దిశగా పలు సూచనలు చేశారు.అంతర్జాతీయ భాగ స్వా మ్యాలతో విశాఖ జూ అభివృద్ధికి తోడ్పాటు కల్పించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.

# మలేరియా జ్వరాలపై ఆదివాసీలు అప్రమత్తంగా ఉండాలి

వైద్యాధికారి డీకే హిమబిందు



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, జూన్ 3:** ఆదివాసీలు మలేరియా జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని ధారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమ బిందు అన్నారు.మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో వ్యాధుల సీజన్ ప్రారంభం కావడం వల్ల గ్రామాల్లో జ్వరాలు, అతిసారా ప్రబలే అవకాశం ఉందన్నారు. జ్వర బాధితులు విధిగా రక్త పరీక్ష చేయించుకోవాలన్నారు. మలేరియా నిర్ధారణ జరిగితే క్రమంగా మందులు వాడాలి అన్నారు.వ్యాధులు సోకిన వెంటనే ఆసుపత్రికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు. ఆదివాసులు కాచి వడబోసిన నీళ్లను తాగాలని, నిలువ ఆహారం తినరాదని ఆమె తెలిపారు. గర్భిణీలు క్రమంగా ఆరోగ్య తనిఖీలు చేయించుకోవాలని, ప్రసవానికి 10 రోజుల ముందు ఆసుపత్రిలో చేరాలన్నారు. ఆశా కార్యకర్తలు తమ పరిధిలోనున్న గ్రామాలను సందర్శించి ప్రజల యోగక్షేమాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. గ్రామాల్లో వ్యాధులు ప్రబలితే వెంటనే ప్రాథమిక చికిత్స అందించి పీహెచ్సీ కి సమాచారం ఇవ్వాలన్నారు. ఆశా కార్యకర్తలు విధులు పట్ల నిర్లక్ష్యం చేయరాదు అన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ రాణి పాల్గొన్నారు.

# పాత్రికేయుల కష్ట సుఖాలలో పాలు పంచు కోవడమే ఎఫ్ పత్రిక సంఘం లక్ష్యం.



**అనంతగిరి పెన్ పవర్ జూన్ 3.** మండలం స్థానిక పాత్రికేయుడు స్వాభి అప్పలరాజుకు ఆర్థిక భరోసా కల్పించిన ఏపీడబ్ల్యూజేఎఫ్ పత్రిక సంఘం నాయకులు, అరకులోయ ఎఫ్ పత్రిక సంఘం యూనియన్ సభ్యులు అనంతగిరి మండలం అక్షర విజేత పాత్రికేయుడు స్వాభి అప్పల రాజుకు మంగళవారం ఆర్థిక సాయం అందించిన ఏపీడబ్ల్యూజేఎఫ్ అరకులోయ ప్రెస్ క్లబ్ పత్రిక సంఘం యూనియన్ సభ్యులు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలో అక్షర విజేత,ఇన్వెస్టిగేషన్ పత్రికలో విధులు నిర్వహిస్తున్న కోనాపురం పంచాయతీ, కితలంగి గ్రామం కి చెందిన స్వాభి అప్పలరాజు తల్లి నాలుగు రోజుల క్రితం అకాల మరణం పొందారు. విషయం తెలుసుకొన్న ఏపీడబ్ల్యూజేఎఫ్ అరకులోయ పత్రిక సంఘం సభ్యులు మంగళవారం ఆయనకు నగదు కొంత ఆర్థిక భరోసా కల్పించి ఆయనకు పరామర్శించారు. అరకులోయ ఎఫ్ పత్రిక సంఘం అధ్యక్షుడు బిమిడి త్రినాథ్ మాట్లాడుతూ తోటి పాత్రికేయుల సుఖ సంతోషాల్లో పాలు పంచుకునేందు ఎల్ల వేళలా ఎఫ్ సంఘం ముందుంటాదని, ఆయన అన్నారు. పాత్రికేయుల రక్షణ క్షేమం కోసమే సమిష్టిగా బాధ్యతగా వ్యవహరించాలని ఆయన తోటి ఎఫ్ సభ్యులకు సూచించారు. సమాజం మార్పు కోసం, ప్రజల సేవకోసం, ప్రజల సమస్యల పై పత్రికలో ప్రచురించడానికి ప్రాధాన్యత ఇవ్వాలని, స్వార్థ పూరిత కక్ష సాధింపులకు పత్రికా రంగం లో కొంత మంది పావుల్లా కదులుతున్నారని, అటువంటి వ్యక్తులకు చోటివ్వరాదని, వారిని తిప్పి కొట్టేందుకు మన వద్ద హస్త్రాలు తయారు చేసుకొని సిద్ధంగా ఉండాలని, న్యాయ మన్నది నేడు కాక పోయినా రేపటికి విజయం సాధిస్తుందని ఆయన తోటి పత్రిక సోదరుల మధ్య తెలిపారు. అంతరం అనంతగిరి యూనియన్ సభ్యులకు పత్రిక సంఘం గుర్తింపు కార్డులు పంపిణీ కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ అల్లూరి జిల్లా కార్యదర్శి రహీం, అరకులోయ మండల ప్రధాన కార్యదర్శి సింహాచలం, కోశాధికారి సింహాద్రి, బుద్దురాజు, అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలి




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం జూన్ 3 :** ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని అలాగే గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తానన్నటువంటి హామీని వెంటనే అమలు చేయాలని కోరుతూ సీతమ్మధార అర్బన్ తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలోకి వస్తే పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చినటువంటి నేపథ్యంలో ఆ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని చెప్పేసి సిపిఐ డిమాండ్ చేస్తూ గత కొన్ని నెలల నుండి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున అర్హులైన పేదలందరితో కలిపి రాష్ట్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తూ కార్యక్రమాలు నిర్వహించ డం జరుగుతోంది ఈ నేపథ్యంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవ త్సరం పూర్తి కావస్తున్న సూపర్ సిక్స్ పేరుతో ఇచ్చినటువంటి సంక్షేమ పథకాల హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ రాష్ట్ర ప్రజలను మరొక్కసారి చంద్రబాబు నాయుడు మోసం చేస్తున్నాడని దుయ్యబట్టారు చంద్రబా బునాయుడు నాయకత్వం లో జనసేన బిజెపి టిడిపి కూటమి ప్రభుత్వం వెంటనే రాష్ట్ర ప్రజల కు ఎన్నికలకు మేనిఫెస్టోలో పొందుపరిచి ఇచ్చి నటువంటి హామీలను వెంటనే అమలు చేయా లని డిమాం డ్ చేశారు మీరు ఆ హామీలను అమలు చేస్తారని ఆశలతో ఆకాంక్షలతో ప్రజలు ఓట్లేసి గెలిపించాలని కానీ మీరు ఆశలను అడియాసలు చేసి ప్రజలను మోసం చేసేటువం టి ప్రయత్నం చేస్తు న్నారని ఈ ప్రయత్నాన్ని వెంటనే మానుకోవాలని ఇచ్చినటువంటి హామీలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో రాష్ట్రంలోని పేద ప్రజ లు అందరితో కలిపి పెద్ద ఎత్తున సిపిఐ మరిన్ని సమరసిల పోరాటాలకి సన్నద్ధం అవుతాదని మీరు ఇచ్చి నటువంటి హామీలు అమలు చేసేంతవర కు కూడా సిపిఐ మిమ్మల్ని వెంటాడుతాదని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యు లు నెయ్యల నాగభూషణరావు సిపిఐ జిల్లా సమితి సభ్యులు పడాల గోవింద్ ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ మధు రెడ్డి సిపిఐ నా యకులు వాసుపల్లి మల్లయ్య ఆడారా ఆది నారాయణ తదితరులు పాల్గొన్నారు

# శ్రీకాకుళంలో జూన్ 6న ఎం ఎస్ ఎం ఈ పరిశ్రమలపై అవగాహన సదస్సు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ శ్రీకాకుళం, జూన్ 3:** జిల్లాలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా.ఎం ఎస్ ఎం ఈ పరిశ్రమలకు సంబంధించిన ఉద్యమ రిజిస్ట్రేషన్ పై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సు నిర్వహించనున్నట్టు జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జి.ఎం. శ్రీధర్ తెలిపారు.

ఈ నెల 6వ తేది శుక్రవారం ఉదయం 11 గంటలకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఈ అవగాహన సదస్సు నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమానికి ముందుగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిర్వహించనున్నామని, సదస్సులో పాల్గొన్నవారికి మధ్యాహ్నం భోజన ఏర్పాట్లు కూడా చేసామని చెప్పారు.

ఈ అవకాశాన్ని జిల్లాలోని ఎం ఎస్ ఎం ఈ రంగానికి చెందిన పారిశ్రామికవేత్తలు, ఆసక్తి గల వ్యక్తులు వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఎండియు వ్యవస్థ రద్దు చేయటంతో గిరిజనులకు రేషన్ కష్టాలు

వైసిపి నాయకులు వంతల అరుణ్ కుమార్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూన్ 3:** కూటమి ప్రభుత్వం ఎండియు వ్యవస్థను రద్దు చేయడంతో గిరిజనులకు రేషన్ కష్టాలు తప్పడం లేదని వైసీపీ సీనియర్ నాయకులు పిఎసిఎస్ మాజీ చైర్మన్ వంతల అరుణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ కార్డుదారులు రేషన్ సరుకుల కొరకు తమ పనులను మానుకొని రేషన్ షాపుల వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని, గత వైసిపి ప్రభుత్వం లో ఇంటి వద్దకే ఎండియు ఆపరేటర్లు రేషన్ సరుకులను తీసుకొని వచ్చి ఇచ్చేవారని కానీ ఈ కూటమి ప్రభుత్వంలో రేషన్ షాపుల వద్ద పడిగాపులు కాయాల్సి వస్తుందని అన్నారు. రేషన్ షాపులు ఇంకా పూర్తిస్థాయిలో మండలంలో తెరవలేదని సేల్స్ మెన్లు ఏదో తూతూ మంత్రంగా రేషన్ ఇస్తున్నారని పూర్తిస్థాయిలో ఇంకా రేషన్ కార్డుదారులకు రేషన్ పంపిణీ జరగలేదని అన్నారు. రేషన్ షాపులు దూరంగా ఉండటంతో కార్డుదారులు రేషన్ షాపుల వద్దకు వెళ్ళటానికి ఇబ్బంది పడాల్సి వస్తుందని మండలంలో కొన్ని రేషన్ షాపులకు లబ్ధిదారులు వెళ్లాలంటే సుమారు 6 నుండి 10 కిలోమీటర్లు నడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బాబీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో తాటాకు ఇల్లు దగ్ధం

2లక్షల రూపాయలు ఆస్తి నష్టం.



**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 3:** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో తాటాకు ఇల్లు దగ్ధం అయ్యింది.ఈ కారణంగా దాదాపు రెండు లక్షల ఆస్తి నష్టం వాటిల్లింది. కొయ్యూరు మండలం బంగారంపేట పంచాయితీ శివారు కొత్తబంగారంపేట లో మంగళవారం మధ్యాహ్నం ఇంటి వద్ద ఎవరూ లేని సమయంలో విద్యుత్ స్తంభం నుంచి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయ్యింది. దీంతో పక్కనే ఉన్న ఇళ్ళు అంటుకుని ఇళ్ళు పూర్తిగా దగ్ధం అయినట్టు భాదితులు చింతా వరహాలు తెలిపారు. ఇంట్లో బీరువా, ఫర్నిచర్, విలువైన కాగితాలు , కొంత నగదు, బట్టలతో పాటు ఇళ్ళు మొత్తం కాలి బూడిద అయినట్టు భాదితుడు వరహాలు తెలిపారు. ప్రమాద సమాచారాన్ని స్థానిక వి ఆర్ ఓ జోగులమ్మ తహసీల్దార్ కు తెలియజేసి నట్టు తెలిపారు. నిరుపేద అయిన భదితుడు వరహాలు ఇళ్ళు విద్యుత్ సార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధం అయిన నేపథ్యంలో భాదితునికి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని సర్పంచ్ కూరుజు పెంటమ్మ, వైస్ సర్పంచ్ , టీడీపీ నాయకులు పాంగి రాజబాబు, తదితరులు తహసీల్దార్, సంబధిత అధికార్లు ను కోరారు.


# అన్నదాత సుఖీభవ పథకానికి 15 ,006 దరఖాస్తులు అప్రూవల్

వ్యవసాయ అధికారిని" డి ఉమాదేవి"



**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 3 :**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులుకి అందించే అన్నదాత సుఖీభవ పథకానికి 17614 దరఖాస్తులు అందాయని మండల వ్యవసాయ అధికారి డి ఉమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ ఆన్లైన్ లో వచ్చిన దరఖాస్తుల్లో 15 వేల ఆరు దరఖాస్తులను అప్రూవల్ చేయడం జరిగిందని తెలిపారు. వివిధ సమస్యల కారణంగా 285 మండల రెవెన్యూ అధికారులకు పంపించడం జరిగిందని అన్నారు అలాగే. మృతి చెందిన వారిని, ప్రభుత్వ ఉద్యోగులను, వివిధ కారణాల రీత్యా 2323 మంది అన్నదాత సుఖీభవ పథకానికి దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందని వ్యవసాయ అధికారి డి ఉమాదేవి తెలిపారు.

# సంకడా,రింతాడా పంచాయతీల్లో పర్యటించిన సబ్ కలెక్టర్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 3:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో సంకాడ మరియు రింతాడా పంచాయతీలలో సబ్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్ పర్యటించారు. సంకడ పంచాయతీలోని పెద్దజడుమూరు గ్రామం వద్ద పెట్రోల్ బంక్ ఏర్పాటుకు సంబంధించిన స్థలాన్ని పరిశీలించారు.అలాగే రింతాడా పంచాయతీ కేంద్రంలోని జాతీయ రహదారి యొక్క వై జంక్షన్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు ముటేషన్లు వేగవంతంగా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ టి రామకృష్ణ, ఆర్ ఐ మహాదేవ్, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన సిరిమాను సంబరాలు









**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ శ్రీకాకుళం, జూన్ 3:** శ్రీకాకుళం పట్టణంలో వారసత్వంగా కొనసాగుతున్న గ్రామదేవతల ఉత్సవాల వేడుకలు ప్రజల్లో భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. గత నెల 6వ తేదీ నుంచి ఈ నెల 10వ తేదీ వరకు జరుగుతున్న ఈ ఉత్సవాల్లో భాగంగా జూన్ 2న సోమవారం నూకాలమ్మ తల్లి, పెద్దమ్మ తల్లి దేవతలను ఆయా దేవాలయాల నుండి ఊరేగింపుగా తీసుకువచ్చి చదురు గుడిలో ప్రతిష్ఠించారు.

సాయంత్రం 8 గంటలకు నూకాలమ్మ గుడి వద్ద ప్రారంభమైన అమ్మవారి ఊరేగింపు నక్క వీధి, దండి వీధి, మాఊరు వీధి, కలెక్టర్ బంగ్లా, కొత్తపేట, కునుకుపేట ప్రాంతాల్లో ఘనంగా సాగింది. తెల్లవారుజామున 8 గంటలకు ఊరేగింపు తిరిగి చదురు గుడి వద్దకు చేరి, ముగ్రాటలు, దండకాలతో అమ్మవారికి స్వాగతం పలికారు.

పొలుమూరు వారి ఆడపడుచుగా భావించే నూకాలమ్మ తల్లి సిరిమాను ఉత్సవాన్ని ఈ నెల 10వ తేదీన నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ తుది నిర్ణయం తీసుకుంది. అదే రోజున పెద్దమ్మ తల్లి సిరిమాను ఉత్సవాన్ని కూడా నిర్వహించనున్నారు. సంప్రదాయ ప్రకారం నూకాలమ్మ అమ్మవారి మానును పొలుమూరు వారి కుటుంబ సభ్యులు అధిరోహించగా, పెద్దమ్మ తల్లి మానును మాఊరు కుటుంబ సభ్యులు అధిరోహించనున్నారు.

ఈ ఉత్సవాలకు పురాణ ప్రాశస్త్యం ఉన్న కాజీపేట వద్ద ఉన్న చింతచెట్టు వద్ద పెద్ద ఎత్తున భక్తులు చేరి పూజలు చేశారు. అనంతరం అక్కడినుంచి మానును ఊరేగింపుగా నక్క వీధికి తీసుకువచ్చారు.

రాత్రంతా జరిగిన ఊరేగింపులో కర్రసాము, కత్తిసాము, కోలాటాలు, వేషధారణలు, ఆర్కెస్ట్రా తదితర సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి.

ఈ కార్యక్రమంలో పొలుమూరు వారి ప్రతినిధులు రామకృష్ణ, అచ్చుతరావు, జగదీశ్వరరావు, విశ్వేశ్వరరావు, గోవిందరాజులు, విజయకుమార్ దంపతులు, గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు నక్క శంకర్రావు, పంకజాక్షన్ దేవ్, గోవింద మల్లిబాబు, సాదు గణేష్, మాఊరు కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు. భక్తుల భారీ తరలింపు ఈ ఉత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.











# ఎస్సీ సబ్ ప్లాన్ టెండర్లు దళితులకే కేటాయిం చాలి డాక్టర్ బూసి డిమాండ్




**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, విశాఖపట్నం, జూన్ 3 :**రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో నడి చే వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, మంచినీటి సరఫరా, విద్యుత్ ప్రాజెక్టులు, హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లకు అవసరమైన సరుకుల సరఫరా టెండర్లు దళితులకు కేటా యించాలని విస్తృత దళిత సంఘాల ఐక్యవేదిక (విదసం) రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు డిమాండ్ చేశారు.అంబేద్కర్ భవన్‌లో జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లా డుతూ, 2025-26 బడ్జెట్‌లో ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్ కింద 20,281 కోట్లు కేటాయిం చిందని తెలిపారు. ఇందులో బీటీ స్కీమ్ కింద 9,000 కోట్లు, మిగిలిన 11,000 కోట్లు పలు శాఖల ద్వారా ఎస్సీల అభివృద్ధికి వినియో గించనున్నట్లు చెప్పారు. అయితే ఈ నిధులతో చేపడుతున్న ప్రాజెక్టుల్లో ఏవీ దళితుల చేతుల్లో లేవని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రధాన కేటాయిం పులు,వ్యవసాయ శాఖకు 1,289 కోట్లు, గ్రామీ ణ దళితుల అభివృద్ధికి 1,144 కోట్లు,ఎస్సీల ఇళ్ల నిర్మాణానికి 1,257 కోట్లు,రేషన్ పంపిణీకి 1,118 కోట్లు,దళితుల ఆరోగ్యానికి 1,500 కోట్లు,మంచినీటి సరఫరాకు 562 కోట్లు అంగ న్వాడీలకు 372 కోట్లు,మా నిధులతో మా కాలనీల్లో వేయబోయే రోడ్లు, నేటి ట్యాంకులు, పైపుల నిర్మాణం, ఇళ్ల నిర్మాణం, విద్యుత్ లైన్ల పనులు దళితులకే ఇవ్వాలి," అని డాక్టర్ బూసి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 70 సామాజిక సంక్షేమ హాస్టళ్లు, 50 రెసిడెన్షియల్ స్కూళ్లలో చదువుతున్న 1,04,000 మందికిపైగా విద్యా ర్థులకు సరఫరా చేసే పప్పులు, నూనె, కూరగా యలు, గుడ్లు, మాంసాహార సరుకుల టెండర్లు దళిత వ్యాపారులకు, కాంట్రాక్టర్లకే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవా లని కోరుతూ ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# శ్రీకాకుళంలో జిల్లా స్థాయి డి.ఆర్.పీ శిక్షణా తరగతులు ప్రారంభం



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ శ్రీకాకుళం, జూన్ 3 :** జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎస్‌సీఆర్‌టీ డైరెక్టర్ గారి ఆదేశాల మేరకు శ్రీకాకుళం గవర్నమెంట్ హై స్కూల్ కేంద్రంగా డి.ఆర్.పీ శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. అకడమిక్ క్యాలెండర్, టీచర్ హ్యాండ్ బుక్, అసెస్మెంట్ బుక్స్ లోని మార్పులపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో జిల్లావ్యాప్తంగా ప్రతి సబ్జెక్టు నుంచి 24 మంది డి.ఆర్.పీలు ఎంపిక చేయబడ్డారు.

ఈ శిక్షణా తరగతులను జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ తిరుమల చైతన్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న విద్యాసంవత్సరంలో అమలులోకి రానున్న మార్పులపై ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పూర్తిగా అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. శిక్షణా తరగతులను పూర్తిగా వినియోగించుకొని, పాఠశాల స్థాయిలో విద్యార్థులకు మెరుగైన పాఠ్యాబోధన అందించాలన్నారు.

కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ మరియు శ్రీకాకుళం ఉప విద్యాశాఖ అధికారిణి శ్రీమతి ఆర్.విజయ్ కుమారి, టెక్కలి-పలాస ఉప విద్యాశాఖ అధికారి పి.విలియం, డిసిఇబి సెక్రటరీ రాజేంద్ర ప్రసాద్, డైట్ ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఏ.గౌరీ శంకర్, స్టేట్ అబ్జర్వర్ గిరిజా శంకర్, వోమ్మరవల్లి డైట్ అధ్యాపకులు, ఎస్ఆర్పీలు పాల్గొన్నారు. ఈ శిక్షణలో మొత్తం 160 మంది డి.ఆర్.పీలు హాజరయ్యారు.

# సీలేరు మార్గంలో మధ్యలో ఆగిపోయిన బస్సు - ప్రయాణికులకు ఇబ్బందులు



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, జూన్ 3:**గూడెం కొత్త వీధి మండలం పరిధిలోని దారకొండ ఘాట్ రోడ్డులో మంగళవారం ఉదయం నర్సీపట్నం నుండి సీలేరు వెళ్లే ఆర్టీసీ బస్సు మార్గ మధ్యలో ఆగిపోవడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి లోనయ్యారు. బస్సు సంపెంగ గొంది మరియు లంకపాకల మధ్యలో సాంకేతిక లోపం కారణంగా నిలిచిపోయింది. ఈ సమయంలో బస్సులో సుమారు 62 మంది ప్రయాణికులు ఉన్నారు.బస్సు రోడ్డుపై ఆగిపోవడంతో, మార్గంలో బస్సులు తక్కువగా నడవడమే కాకుండా, ప్రయాణికులు కొంతసేపు వేరే వాహనాల కోసం ఎదురు చూసే పరిస్థితి ఎదురైంది. అనంతరం వచ్చిన సీలేరు మరియు భద్రాచలం బస్సులలో ప్రయాణికులను ఎక్కించి గమ్యస్థానాలకు పంపించారు.ఈ మార్గం అంతర్జాతీయ రహదారిగా ఉన్నప్పటికీ గోతుల మయం కావడంతో, రహదారి పరిస్థితులు స్వల్ప తప్పుడు నిర్ణయాల వల్ల పెద్ద ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉంది.ఈ నేపథ్యంలో, ఆర్టీసీ అధికారులు ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, ఈ మార్గంలో నడిపే బస్సులను పూర్తిగా పరిశీలించి, మంచి కండిషన్‌లో ఉన్నవాటిని మాత్రమే పంపించాలని వారు కోరుతున్నారు.అధికారులు ప్రయాణికుల సమస్యలను పరిగణనలోకి తీసుకుని తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆశిస్తున్నారు.

## రేషన్ కార్డుల "నమోదు"కు గిరిజనులు ఇక్కట్లు...!

- కార్డులు నమోదుకు నిత్యం తిరుగుతున్న డిజిటల్ అసిస్టెంట్ విధులకు రాక రోజు తప్పని పాట్లు..






**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 3:**అదోక కొండ కోనల్లో ఉన్న మారుమూల ప్రాంతం.. ఆపై మెజర్ పంచాయితీ, సరైన రోడ్లులేక..సచివాలయానికి చేరాలంటే 40, 50కిలోమీటర్ల దూర పైబడి ఉన్న భూదరాళ్ళ పంచాయితీ కేంద్రంలో ఉన్న సచివాలయానికి అత్యంత వ్యయ ప్రయాసలతో వెళ్ళాల్సిన పరిస్థితి.ఈ కార్యాలయానికెళితేనే ఏదైనా పనిఅవుతుంది తప్పా! వేరే మార్గం లేదు. అలాంటి సచివాలయంలో సుమారు 7వేల జనాభకలిగి 36గ్రామాల ప్రజలకు ఇదే ప్రధాన కార్యాలయం. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుల సవరణ, కొత్తగా కార్డుల నమోదు, చేర్పులు, మార్పులకు కల్పించిన సదవకాశాన్ని మేం పొందాలంటే ఎన్ని అవంతరాలేదురైన ఈ సచివాలయానికి వచ్చేతీరాలి. అలాంటి కార్యాలయంలో గత వారం రోజులుగా రేషన్ కార్డుల నమోదుకు ఉపాధి పనులు మాని వర్షానికి తడిచి, ఎండను ఎదుర్కొని కాలినడన లేక ఊరంతా కలిపి కొంత దూరం వరకు జీపుల్లో వెళ్ళినా సచివాలయం లో డిజిటల్ అసిస్టెంట్ రోజుల తరబడి విధులకు రాక నానా అవస్థలు పడుతున్నామని నూకరాయితోట, ముకుడుపల్లి, కిండంగి తదితర ఆదివాసీ గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. గత వారం రోజులుగా డిజిటల్ అసిస్టెంట్ కొరకు తిరిగితిరిగి అలసిపోయి .. మామ్మల్లి ఇన్నిసార్లు తిపోయించటం భావ్యం కాదని ఏ రోజు ఉంటారో కచ్చితంగా చెప్పండని సోమవారం నేరుగా డిజిటల్ అసిస్టెంట్ నే అడిగగా..మంగళవారం ఉంటానని రమ్మని చెప్పటంతో 3 వ తేది 3వేలు చెల్లించి జీపు కట్టుకుని భూదరాళ్ళ సచివాలయానికి వస్తే డిజిటల్ అసిస్టెంట్ విధులకు రాలేదని పిర్యాదు చేశారు. తీరా డిజిటల్ అసిస్టెంట్ విధులకు రాలేదని కనీసం ఫోన్ చేసినా పట్టించకోలేదంటూ ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై స్థానిక సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ మరియు వార్డు సభ్యులు సంజీవ్ లు ఫోన్ చేస్తే వారం రోజులపాటు సెలవు లో ఉన్నట్టు తప్పుడు సమాధానం తెలిపినట్టు సర్పంచ్ సంజీవ్ తెలిపారు.

భూదరాళ్ళ డిజిటల్ అసిస్టెంట్ వారం రోజులుగా కార్డుల నమోదు కు తిప్పిస్తున్నారని ఎన్ని రోజులు తిరగలంటూ సెక్రెటరీ లిలా కృష్ణను ఆయా గ్రామస్తులు ప్రశ్నించగా డిజిటల్ అసిస్టెంట్ సెలవు పెట్టలేదని తెలిపినట్టు ఆయా గ్రామస్తులు చెబుతున్నారు. ప్రజలకు సేవలు అందించలేని డిజిటల్ అసిస్టెంట్ పై తక్షణమే బదిలీ చేసి ప్రత్యామ్నాయంగా వేరే ఒకరిని నియమించాలని సర్పంచ్ ముత్యాలమ్మ, వార్డు సభ్యులు సంజీవ్ ఎంపీడీవో ను కోరినట్టు తెలిపారు. సచివాలయం కార్యదర్శి మరియు ఎంపీడీవో, స్థానిక సర్పంచ్ లకు కనీస సమాచారం ఇవ్వకుండ తరుచూ విధులకుడుమ్మా కొడుతూ ఉన్న (సక్రమంగా హాజరు కాకుండా) ఉన్న డిజిటల్ అసిస్టెంట్ పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ డిమాండ్ చేశారు. డిజిటల్ అసిస్టెంట్ విధులకు సక్రమంగా హాజరుకాకపోవటం విషయమై వచ్చిన పిర్యాదు పై ఇప్పటికే తగు హెచ్చరిక చేశామని ప్రజలకు సర్వీస్ చేయని ఆ ఉద్యోగి పై ఉన్నతాదికార్లు కు తెలియజేసి తగిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో జీవిడి ప్రసాద్ రావు తెలిపారు.

## అభయారణ్యం పరిరక్షణ మరియు సమగ్ర అభివృద్ధి

- కంబాలకొండ అభయారణ్యాన్ని సందర్శించిన ఎం.పీ.భరత్
- సింగపూర్ మాండై వైల్డ్ లైఫ్ ప్రతినిధులతో కలిసి అభివృద్ధి కార్యక్రమాలను సమీక్ష





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం, జూన్ 3 :**విశాఖపట్నం లోని కంబాలకొండ అభయార ణ్యాన్ని పార్లమెంట్ సభ్యుడు మత్తుకుమిల్లి భరత్ సందర్శించారు. సింగపూర్‌కు చెందిన మాండై వైల్డ్ లైఫ్ ప్రతినిధులు కూడా ఈ సందర్శనలో పాల్గొన్నారు. అభయారణ్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఎంపీ భరత్ సమీక్షించారు. మాండై ప్రతినిధులకు కంబాలకొండ లో జరుగుతున్న పర్యావరణ పరి రక్షణ, పర్యాటక అభివృద్ధి, తదితర కార్యక్ర మాల గురించి వివరించారు.అభయారణ్యం పరిరక్షణ మరియు సమగ్ర అభివృద్ధిపై మాండై ప్రతినిధులు పలు విలువైన సూచనలు చేశారు. ఈ సూచనలను ఎం.పీ.భరత్ సహా ఫారెస్ట్ మరియు జూ అధికారులు గమనించారు.

ఈ సందర్శనలో విశాఖ ఫారెస్ట్ శాఖ అధికారు లు, జూ అధికారులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు పర్యాటకాన్ని పురోగతి దిశగా తీసుకెళ్లే విధంగా కంబాలకొండ అభివృద్ధి కొనసాగుతుందని ఎం.పీ.భరత్ పేర్కొన్నారు.

# నీతిన్ గడ్కరీతో రామ్మోహన్ నాయుడు భేటీ



**నీలమణి గుడి వద్ద రోడ్డు మార్గ సవరణకు విన్నవింపు**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ శ్రీకాకుళం, జూన్ 3:** పాతపట్నం వద్ద నిర్మాణంలో ఉన్న ఆర్‌ఓబి (రైల్వే ఓవర్ బ్రిడ్జ్) కారణంగా నీలమణి అమ్మవారి ఆలయ ప్రాంగణం ఎర్త్‌వాల్ వల్ల పూర్తిగా మూసుకుపోతుండటంతో భక్తులు తీవ్ర అసౌకర్యం ఎదుర్కొంటున్నారని, దీనికి పరిష్కారంగా ఆలయానికి నేరుగా వెళ్లేలా 110 మీటర్ల విడక్ట్ నిర్మించాలంటూ కేంద్ర రవాణా, హైవే మంత్రికి టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు విన్నవించారు.

ఈ అంశంపై ఆయన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ విడక్ట్ నిర్మాణానికి సుమారు రూ.8 కోట్ల అదనపు ఖర్చు అయ్యే అవకాశం ఉందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.

అలాగే, నరసన్నపేట నుండి ఇచ్ఛాపురం వరకు జాతీయ రహదారి 16ను ఆరు వరుసలుగా విస్తరించాలని, ప్రస్తుతం నరసన్నపేట వరకే ఉన్న విస్తరణను ఉత్తరాంధ్ర దిశగా కొనసాగించాలని ఎంపీ కోరారు. చెన్నై%–%కోల్‌కతా జాతీయ రహదారిపై పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకుని, ఉత్తరాంధ్ర రీజన్‌కు అనుసంధానం మెరుగుపర్చే ఈ ప్రాజెక్టుకు కేంద్రం నుంచి వీలైనంత త్వరగా ఆమోదం రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ భేటీలో రహదారుల విస్తరణ, భక్తుల సౌకర్యం, భవిష్యత్ వాణిజ్య రవాణా ప్రాధాన్యతలపై కీలకంగా చర్చించారని ఎంపీ కార్యాలయం ప్రకటించింది.

## పచ్చదనమే లక్ష్యం - జూన్ 5న ప్రతి మొక్కకు రక్షణే మిషన్






**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు**

**శ్రీకాకుళం, జూన్ 3:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 5న జిల్లాను పచ్చదనంతో నింపే దిశగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని మిషన్ మోడ్‌లో చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా, మండల స్థాయి అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మొక్కల లభ్యత, వాటి నాటకం, సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ట్రీ గార్డులు, సోక్ పిట్స్, కంపోస్ట్ పిట్స్ ముందుగా సిద్ధం చేసి, కాంపౌండ్ వాల్ లేని ప్రదేశాల్లో వరుసగా మొక్కలు నాటాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, జూనియర్ రెడ్ క్రాస్, వెల్ఫేర్ అసోసియేషన్లను భాగస్వాములుగా చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఇదే సమావేశంలో జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం 'యోగాంధ్ర ప్రచారం 2025' కోసం సన్నాహక చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. ప్రధానమంత్రి మోదీ పాల్గొననున్న ఈ కార్యక్రమానికి శ్రీకాకుళం, ఎచ్చెర్ల, ఆమదాలవలస ప్రాంతాల నుంచి 20 వేల మంది యోగా అభ్యాసకులను సిద్ధం చేయాలన్నారు.

అదనంగా, పెన్షన్ పంపిణీలో లోటుపాట్లను ప్రతిరోజూ పరిశీలించి పరిష్కరించాలన్నారు. అన్నా క్యాంటీన్లలో ఆహార నాణ్యతపై, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వ్యవసాయ శాఖ ఎరువులు, విత్తనాల సరఫరాలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మాదకద్రవ్యాల వాడకాన్ని అరికట్టేందుకు పోలీస్ శాఖ కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు.

ఉపాధి హామీ పథకంలో వంశధార తదితర ప్రాజెక్టుల పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని, వర్షాకాలం దృష్ట్యా నీటి నమూనాలు పరీక్షించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మున్సిపల్, డీపీవోల సమన్వయంతో కాలువల శుభ్రత చేపట్టాలన్నారు.

జిల్లాలోని జీపీఏ, జీవీఏ అభివృద్ధికి అన్ని శాఖల సమన్వయం అవసరమని, నియోజకవర్గాల వారీగా సిద్ధం చేసిన విజన్ యాక్షన్ ప్లాన్ అమలును తానే స్వయంగా పర్యవేక్షిస్తున్నానని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ సమీక్షలో జడ్పీ సీఈఓ శ్రీధర్ రాజా, సీపీవో ప్రసన్నలక్ష్మి, వ్యవసాయ అధికారి కోరాడ త్రినాధ స్వామి, పీడీ బి. శాంతి శ్రీ, హౌసింగ్ పీడీ నాగేశ్, విద్యుత్ ఎస్ఈ కృష్ణమూర్తి తదితర అధికారులు పాల్గొన్నారు.






## జిల్లా ఎస్పీ ఆదేశాలతో రోడ్డు ప్రమాదాలు నివారణకు చర్యలు





**అనకాపల్లి, పెన్ పవర్, జూన్ 3 :** జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలతో అనకాపల్లి సబ్‌డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి పర్యవేక్షణలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎం.వెంకట నారాయణ మరియు ట్రాఫిక్ సిబ్బంది, రోడ్డు ప్రమాదాల నివారణకు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అనేక చర్యలు చేపట్టుతున్నారు. ఈ చర్యల్లో భాగంగా గుండాల జంక్షన్ నుండి తుమ్మపాల వద్ద ఉన్న బ్లాక్ స్పాట్ వరకు, అలాగే కొత్తూరు బ్రిడ్జి ప్రాంతంలో రహదారి పై ఏర్పడిన గుంతలను యంత్రాల సాయంతో పూడ్చి మరమ్మతులు చేపట్టారు. ఈ చర్యలతో ప్రమాదకర ప్రాంతాల్లో రోడ్డు భద్రత గణనీయంగా మెరుగుపడింది. ప్రజల ప్రాణాల రక్షణే మనకు మొదటి కర్తవ్యం. ఈ విషయంలో నిరంతరం కృషి చేస్తున్న ట్రాఫిక్ సిబ్బందికి, స్థానిక ప్రజలు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## మోదకొండమ్మ జాతరలో ఎంపీ సీఎం రమేష్, తాతయ్య బాబు

**మాడుగుల, జూన్ 3 (పెన్ పవర్):** మాడుగుల శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ తాతయ్య బాబు, అర్బన్ ఫైనాన్స్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, డిసిఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ పాల్గొన్నారు. ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ వారు ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నేతల్ని సత్కరించారు.

## యోగాతో మెరుగైన ఆరోగ్యం:

**పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ చంద్రశేఖరరావ**



**చింతపల్లిపెన్ పవర్ జూన్ 3:-** యోగాతో మానవులకు మెరుగైనఆరోగ్యంకలుగుతుందని పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మూడు మండలాల పశుసంవర్థకశాఖ ఉద్యోగులు, పశు వైద్యులు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగులు యోగా అశనాలు చేశారు. ఈసందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ యోగాకు ప్రపంచ స్థాయి గుర్తింపు వచ్చిందన్నారు. యోగా వల్ల శరీరధారుఢ్యం, మానసిక ఉల్లాసం, మంచి ఆరోగ్యం కలుగుతుందన్నారు. ప్రతి వ్యక్తి రోజులో 30-15నిమిషాల పాటు యోగా చేయడం ఆరోగ్యకరమన్నారు. యోగా దినచర్యలో ఒక భాగం కావాల న్నారు.ప్రభుత్వంయోగాంధ్రలో ప్రతి ఒకరు పాలిభాగస్తులు కావాలని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ప్రతి ఒకరు యోగాపై చైతన్యవంతులు కావాలన్నారు.ఈకార్యక్రమంలో పశువైద్యాధికారులు దేశగిరి దమయంతి, చల్లంగి షాలిని, వెటర్నరీ అసిస్టెంట్ అప్పారావు పాల్గొన్నారు.

## మలేరియా నిర్మూలనకు గ్రామస్థాయిలో ఆశా కార్యకర్తలు కృషి చేయాలి.

**పెదవలస వైద్యాధికారులు కోమలి, పృద్వి షా.**





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 3:**మలేరియా మాసోత్సవాలను గ్రామ గ్రామాన నిర్వహించి మలేరియా నిర్మూలనకు గ్రామస్థాయిలో ఆశా కార్యకర్తలు కృషి చేయాలని పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ కోమలి, డాక్టర్ పృధ్వీషాలు అన్నారు. ప్రతి నెల మొదటి మంగళవారం నిర్వహించే ఆశ డే ను పురస్కరించుకొని మంగళవారం పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఆశా కార్యకర్తలతో నిర్వహించిన ఆశ డే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ మలేరియా అంతం మనతోనే అనే నినాదంతో ప్రతి ఒక్కరూ గ్రామ గ్రామాన దోమల నివారణకు నడుం బిగించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేసిన నాడే మన్య ప్రాంతంలో మలేరియా అంతం అవుతుందని అన్నారు.ఇప్పటికే వైద్య ఆరోగ్యశాఖ ద్వారా తీసుకున్న అనేక నిర్ణయాలతో మలేరియా తగ్గు ముఖం పట్టిందని, అక్కడక్కడ ఉన్న మిగిలిన మలేరియాను కూడా అంతమొందించేందుకు ఆశా కార్యకర్తలు అంతా గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.అనంతరం టీవీ సూపర్వైజర్ అశోక్ మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణకై ఆశా కార్యకర్తలు ఇంటింటి సర్వే నిర్వహించాలన్నారు.దగ్గు, జ్వరం తదితర లక్షణాలున్న 100 మందిలో 50 మందికి కల్లె పరీక్ష, 50 మందికి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించాలన్నారు. కల్లె పరీక్షలో నెగిటివ్ వచ్చిన వారికి కూడా ఎక్స్ రే పరీక్షలు నిర్వహించాలని, ఈ విషయమై ప్రతి ఒక్క ఆశా కార్యకర్త తమ పరిధిలో ఉన్న గృహాల లోని కుటుంబ సభ్యుల యొక్క వివరాలను రాసుకుని దగ్గు, జ్వరం లక్షణాలున్న ప్రతి ఒక్కరి నుంచి కళ్లే పరీక్షకు శాంపిల్స్ తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసరావు,టీబీ ఎస్టిఎల్ఎస్ శ్రీనివాసరావు, హెల్త్ విజిటర్ దేవమని, ఎం ఎల్ హెచ్ పి లు సంతోషి, అనీషా జోయ్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గణబాబును కలిసిన రోల్ బాల్ క్రీడాకారులు




**గోపాలపట్నం, పెన్ పవర్, జూన్ 3 :** విశాఖ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయం, గోపాలపట్నం నందు ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే పెతకం శెట్టి గణబాబును ఇంటర్నేషనల్ ఇన్విటేషల్ రోల్ బాల్ ఛాంపియన్ షిప్ 2025, శ్రీలంకలో జరిగిన క్రీడల్లో ప్రథమ స్థానం సాధించి, నగరానికి విచ్చేసిన క్రీడాకారులు, కోచ్, ఇతర సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించి సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ (చందు), క్రీడాకారులు, కోచ్ పాల్గొన్నారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం







**సింహాచలం, పెన్ పవర్, జూన్ 3 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## జూన్ 4న వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమం





**పెందుర్తి, పెన్ పవర్, జూన్ 3 :** స్థానిక పెందుర్తి నియోజకవర్గం, రాంపురం మండల వైఎస్ఆర్సీపీ కార్యలయంలో మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్, నాయకులు, కార్యకర్తలు సమక్షంలో వెన్నుపోటు దినం పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు జూన్ 4న వెనుపోటు దినం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దీనికి పెందుర్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తోపాటు ప్రజలు నియోజకవర్గ ప్రజలు పాల్గొని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# వెన్నుపోటుకు అసలు సూత్రధారి వైయస్ రాజారెడ్డి..






- ఆయన వారసుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి
- బాబాయిని హత్య చేసినవారిని రక్షించడంలో కుటుంబానికి వెన్నుపోటు
- ఆస్తికోసం తల్లికి.. చెల్లికి.. వెన్నుపోటు
- మీడియా సమావేశంలో వైయస్ జగన్ పై ఎమ్మెల్యే గణబాబు విమర్శలు

**గోపాలపట్నం, పెన్ పవర్, జూన్ 3 :** వెన్నుపోటుకు అసలు సూత్రధారి వైయస్ రాజా రెడ్డని, ఆయన వారసుడు వైయస్ జగన్ రెడ్డని, సొంత బాబాయిని హత్య చేసినవారిని రక్షించడంలో కుటుంబానికి వెన్నుపోటు, ఆస్తికోసం తల్లికి.. చెల్లికి.. వెన్నుపోటు పొడిచిన వ్యక్తి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డేనని ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే పెతకం శెట్టి గణబాబు మంగళవారం ఉదయం పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విమర్శించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ 2024 లో జరిగిన సార్వత్ర ఎన్నికల్లో ప్రజలందరూ మూకుమ్మడిగా ఎన్డీఏ కూటమి తెలుగుదేశం, జనసేన, బిజెపిని గెలిపించరాని, అసలు కుంభకోణాలు, వెన్నుపోట్లు మొదలుపెట్టిందే మీతాత రాజారెడ్డి బీసీ నేత జింకా వెంకటనర్సయ్యను హత్య చేసి బైరెటీస్ ను చేజిక్కుంచుకొని బీసీకి వెన్నుపోటు పొడిచి, దానికి యజమాని అయ్యారని, ఎత్తుకొని పెంచినటువంటి బాబాయిని హత్య చేసినవారుని రక్షించడం వలన వారి కుమార్తె ఈరోజు పోరాటం చేస్తుందని, తల్లికి చెల్లికి కూడా ఆస్తి కోసం వెన్నుపోటు పొడిచిన జగన్ రెడ్డి ఏ రకంగా ఈరోజు రాష్ట్రంలో వెన్నుపోటు గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు.

2019 ఎన్నికల్లో మద్యపానాన్ని నిషేదిస్తానని హామీలిచ్చి ప్రజలకి వెన్నుపోటు పొడిచినది మర్చిపోయారా.. ఐదేళ్ల పాలనల్లో దాదాపు 80 శాతం ఎన్నో హామీలిచ్చి అమలు కాకపోవడం వలన ప్రజా తీర్పు చూశారని, మెగా డీఎస్సీ అని చెప్పారు.. నిరుద్యోగులను మోసం చేశారన్నారు.

అధికారంలోకి రాగానే కూటమి ప్రభుత్వం పేదవాడికి అందిస్తున్నటువంటి దీపం 2 కింద మరల గ్యాస్ పథకం ఏదైతే ఉందో సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇచ్చేటట్టు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి గుంతలు రోడ్లన్నీ పూడ్చే కార్యక్రమానికి రూ.12 వందల కోట్లతో పెద్ద ఎత్తున అభివృద్ధి పరిచారు. ప్రజలు ఇబ్బందులు అన్నీ కూడా గత ఐదేళ్ల పాలనలో అస్తవ్యస్తం చేసి, ఆ వైఫల్యాలను మరల ఏ రకంగా ఈ ప్రభుత్వ వచ్చినాక చేసామన్నటువంటి మీరు చెప్పే ప్రయత్నం దురదృష్టం అన్నారు.

మత్స్యకారులు ఉపాధి దెబ్బతీసేటువంటి జీవో 25 రద్దుచేసి, వారికి కూడా రూ.20 వేలు ఆర్థిక సాయానికి రూ.259 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. పేదవాడికి అన్నదానం భాగంగానే అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తే, వాటిని పూర్తిగా నిర్వర్యం చేశారు. ప్రజలపై చెత్త పనులు వెయ్యడంతో వాటిని ఓటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేసి ప్రజలపై భారం తగ్గించిందన్నారు. ఆల్మోస్ట్ ద్వారా రాష్ట్రంలో రూ.83 లక్షల టన్నుల చెత్తని తీయడం జరిగిందని, పంచాయతీలకు నేరుగా నిధులు రూ.90090 కోట్లు పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఈరోజు రూ.990 కోట్ల 45 నిధులు రాబట్టుకోవడం జరిగింది.

బీసీలకు 2025-26కి రూ.47,456 కోట్లు కేటాయించడం జరిగిందని, నాయి బ్రాహ్మణులకు వేతనాలు కేటాయించామని, చేనేత కార్మికులకు జీఎస్టీ ఎత్తేసాం పవర్ లోన్స్ కి 500 యూనిట్లు హాండ్లూమ్స్కి 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు ఇస్తున్నామని, గీత కార్మికులకు ప్రత్యేకంగా పది శాతం మద్యం షాపులు కేటాయించారు. స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసామని, సంవత్సరములో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రంలో జరుగుతాయని, ఒకవైపు అమరావతి నిర్మాణం మొదలుపెట్టి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయగలిగామని, ప్రధానమంత్రి నరేంద్రమోడీ రెండుసార్లు విశాఖపట్నం, అమరావతి రావడం జరిగిందని, పెద్ద ఎత్తున పెట్టుబడులు రాబెట్టామన్నారు. ఆ రోజు భయపడి పారిపోయినటువంటి కంపెనీలు రాష్ట్రానికి రప్పించగలుగుతున్నామన్నారు. సంపద సృష్టించడానికి చంద్రబాబునాయుడు గాని ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సంపద సృష్టి ద్వారా రాబోయే కాలంలో సంక్షేమం అందరికీ అందుతుందని, అదే విధంగా ఈ నెల స్కూలు తెరిచే నాటికి తల్లికి వందనం ఇవ్వగలుగుతామన్నారు. ఈ రాష్ట్రం బాగుపడాలి, రాష్ట్రం దేశంలోను, ప్రపంచంలో నెంబర్ వన్ రాష్ట్రంగా ఉండాలని, ఇచ్చిన హామీలన్నీ కూడా 100 శాతం పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, చౌకబార్ రాజకీయాలు చేయడం మానుకోవాలని, ప్రజలను ఇబ్బందుల్లో ఉన్నారు..

ఆ ఇబ్బందులన్ని అధికమించి, అభివృద్ధి, సంక్షేమం వైపు అడుగులు వేస్తున్నామని, దానికి అందరూ కలిసి రావాలని ఎమ్మెల్యే గణబాబు కోరారు. ఈ మీడియా సమావేశంలో 89వ వార్డ్ కార్పొరేటర్ దాడి వెంకట రమేష్, టీడీపీ నాయకులు చంద్రశేఖర్ (చందు) వై.టి.ఆర్, నారిపిన్ని సత్తిరాజు, నరవ అనూష పాల్గొన్నారు.

## జువ్వలమ్మ పండగలో పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు







**గోపాలపట్నం, పెన్ పవర్, జూన్ 3 :** జీవీఎంసీ 91 వ వార్డు, పాత గోపాలపట్నం శ్రీ జువాలమ్మ పండగ ఉత్సవం కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పెతకం శెట్టి గణబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు 89వ వార్డు కార్పొరేటర్ దాడి వెంకట రమేష్, 91వ వార్డ్ అధ్యక్షులు నారపల్లి సత్తిరాజు, నరవ అనూష, పట్నాల అరుణ్, ప్రెసిడెంట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం ధర్మం కాదు కదా?

తెనాలి: రాష్ట్రంలో యథేచ్ఛగా రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న టీడీపీ కూటమి ప్రభుత్వం, ఎవరైనా ప్రశ్నిస్తే నేరంగా పరిగణిస్తోందని, పోలీసు వ్యవస్థను సీఎం చంద్రబాబు దుర్వినియోగం చేస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్‌సీపీఅధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆక్షేపించారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పూర్తిగా దిగజారుతోందని, ఆ వ్యవస్థ వికృత రూపానికి తెనాలి ఘటన సాక్ష్యంగా నిలుస్తుందని, అక్కడ మీడియాతో మాట్లాడిన వైయస్ జగన్ అన్నారు.

తెనాలిలో మీడియాతో మాట్లాడిన వైయస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..:

అది కళ్లెదుట కనిపిస్తున్న సత్యం:

రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అదుపు తప్పిపోతే పోలీసు వ్యవస్థ ఎంతగా దిగజారిపోతుందని చెప్పడానికి నిదర్శనం ఈరోజు తెనాలిలో కనిపిస్తోంది. రాష్ట్రంలో ఈరోజు జరుగుతున్న అనేక సంఘటనలు గమనిస్తే.. ప్రతి సంఘటనలో ఏ రకంగా చంద్రబాబు, ఆయన పార్టీ రెడ్‌బుక్ రాజ్యాంగం తీసుకొచ్చి పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేస్తుందో కనిపిస్తుంది. తనకు వ్యతిరేకంగా గొంతు వినిపిస్తే, ఆ గొంతు నొక్కేందుకు చంద్రబాబు దగ్గరుండి వైయస్ఆర్‌సీపీకి చెందిన మాజీ మంత్రులు, నాయకులు, కార్యకర్తలతో పాటు, సోషల్ మీడియా యాక్టివిస్టులపై తప్పుడు కేసులు నమోదు చేయిస్తున్నారు. ఇంకా వారిని జైళ్లకు పంపడంతో పాటు, చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం ఒక పరిపాటిగా మారిందనడానికి రాష్ట్రంలో ఈరోజు అమలవుతున్న రెడ్‌బుక్ రాజ్యాంగం మన కళ్లెదుటే కనిపిస్తున్న సత్యం.

ఆ రకంగా రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని ఉపయోగించుకోవడంతో పోలీసు వ్యవస్థ అదుపు తప్పితే ఎలాంటి వికృత రూపం దాల్చుతుందని చెప్పడానికి నిదర్శనం తెనాలిలో జరిగిన ఘటనే సాక్ష్యం. రాష్ట్రంలో ఇంతటి భయానక పరిస్థితుల మధ్య.. అసలు తెనాలిలో ఏం జరిగింది అన్నది తెలుసుకునేందుకు వచ్చాం.

ఇదీ ఆ యువకుల చరిత్ర:

పోలీసుల చేతిలో దారుణంగా దెబ్బలు తిన్న రాజేష్ అనే పిల్లాడు, మరో పిల్లాడు చేబ్రోలు జాన్ విక్టర్, ఇంకో పిల్లాడు కరిముల్లా. వీరు దళితులు, మైనారిటీ వర్గానికి చెందిన వారు. రాకేష్ అనే పిల్లాడు తెనాలిలో ఉండడు. జూమాటో కంపెనీలో హైదరాబాద్‌లో పని చేస్తుంటాడు. వీళ్లంతా యంగ్‌స్టర్స్. చిన్నతనంలో ఏదో పాత గొడవల నేపథ్యంలో ఉన్న కేసుల మధ్య ఈ పిల్లాడికి సంబంధించిన ఒక పాత కేసులో వాయిదా కోసం తెనాలికి వచ్చాడు. అతన్ని చూడడానికి ఫ్రెండ్ వచ్చాడు. అతడు పాలిటెక్నిక్ చదివాడు. అతడూ తెనాలిలో ఉండడు. మంగళగిరి నుంచి జాన్ విక్టర్ వచ్చాడు. అతడు జూనియర్ అడ్వకేట్. బార్ కౌన్సిల్‌లో కూడా రిజిస్టర్ అయ్యాడు. రాకేష్‌ను చూడడానికి తెనాలి వచ్చిన విక్టర్ వెంట, అతడి స్నేహితుడు కరిముల్లా కూడా వచ్చారు. అతడు మెకానిక్.

ముందు అసలేం జరిగింది?:

ఆ ముగ్గురూ కలిసే సమయానికి ఇదే ఐతానగర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సివిల్ డ్రెస్‌లో ఉన్న ఒక కానిస్టేబుల్ ఎవరితోనో గొడవ పడుతున్నాడు. దీంతో వారు ఆ గొడవను ఆపే ప్రయత్నం చేశారు. అదే వారు చేసిన తప్పు. ఆ ప్రయత్నంలో చిన్న వాగ్వాదం జరగ్గా, జాన్ విక్టర్ బైక్‌తో పాటు, అతడి మొబైల్‌ను సివిల్ డ్రెస్‌లో ఉన్న కానిస్టేబుల్ లాక్కునే ప్రయత్నం చేశాడు. వాటినెందుకు తీసుకుంటున్నారంటూ, ప్రశ్నించిన ముగ్గురు, ఆ కానిస్టేబుల్ నుంచి బైక్ కీ, మొబైల్ వెనక్కు తీసుకుని, ఎవరి దారిన వారు వెళ్లిపోయారు. రాకేష్ తన ఇంటికి వెళ్లిపోగా, మిత్రుడు కరీముల్లాతో కలిసి జాన్ విక్టర్ మంగళగిరి వెళ్లిపోయారు. ఇది జరిగింది ఏప్రిల్ 24న.

ఆ తర్వాతేం జరిగింది?:

ఆ మర్నాడు, అంటే ఏప్రిల్ 25న తన సహచరులైన కొందరు పోలీసులతో కలిసి మంగళగిరి వెళ్లిన ఆ కానిస్టేబుల్, జూనియర్ అడ్వకేట్ అయిన జాన్ విక్టర్‌తో పాటు, అతడి స్నేహితుడు కరీముల్లాను కొట్టుకుంటూ తెనాలి తీసుకొచ్చారు. రాజేష్‌ను కూడా తీసుకొచ్చి ఆ రాత్రంతా తెనాలి టూ టౌన్ పీఎస్‌లో ఉంచి తీవ్రంగా కొట్టారు. ఆ మరుసటి రోజు, అంటే ఏప్రిల్ 26న ముగ్గురిని స్టేషన్‌కు దగ్గరలో ఉన్న రోడ్డుపైకి తీసుకొచ్చి బహిరంగంగా అరికాళ్లపై దారుణంగా కొట్టారు. రోడ్డు మీద షేమింగ్ చేస్తూ, వారి పరువు, ప్రతిష్టతో ఆడుకుంటూ, తెనాలి టూ టౌన్ సీఐతో పాటు, మరో సీఐ వారిని లాఠీలతో అరికాళ్లపై చితకబాదారు.

(అంటూ ఆ ఫోటోలు. ఆరి అరికాళ్లపై ఏర్పడిన గాయాల ఫోటోలు మీడియాకు చూపారు).

ఇంకా అంతటితో ఊర్కోకుండా, ఆ మర్నాడు.. అంటే ఏప్రిల్ 27న కూడా మరో రోడ్ సెంటర్‌కు తీసుకెళ్లి కిరాతకంగా కొట్టారు. అలా మూడు రోజులు చట్టవిరుద్ధంగా వారిని తమ అదుపులోనే ఉంచుకోవడమే కాకుండా, విక్టర్ జేబులో ఒక కత్తి పెట్టి ఇద్దరు వీఆర్వోలను పిలిపించి..

## కాపులపై కూటమి సర్కార్ కక్షసాధింపు చర్యలు

**వైయస్ఆర్‌సీపీ నేతలు కురసాల కన్నబాబు, దాడిశెట్టి రాజా, మాజీ ఎంపీ తోట నరసింహం ఫైర్**

**తూర్పు గోదావరి జిల్లా: పెన్ పవర్, జూన్ 3 :** కాపుల మీద కూటమి ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు దిగిందని వైయస్ఆర్‌సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్ కురసాల కన్నబాబు మండిపడ్డారు. కాపులపై కేసుల విషయంలో ప్రభుత్వ తాజా నిర్ణయంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పుడో సమసిపోయిందనుకున్న కేసు తిరగదోడి కాపులను తిరిగి ఇబ్బందుల పాల్జేయాలనే కుట్రలను తిప్పికొడతామనిహెచ్చరించారు. కుట్రపూరితంగా ప్రభుత్వం తీసుకునే చర్యలను సహించబోమని, వాటికి వ్యతిరేకంగా సంఘటితంగా ఉద్యమిస్తామని స్పష్టం చేశారు.

చంద్రబాబు ప్రభుత్వ మోసపూరిత వైఖరిపై కాపు సామాజికవర్గం భగ్గుమంటోంది. తమను లక్ష్యంగా చేసుకుని కక్ష సాధింపులకు దిగడంపై యావత్ కాపు సామాజికవర్గం మండిపడుతోంది. ఏరు దాటాక బోడి మల్లయ్య అన్నరీతిలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు తమను కూరలో కరివేపాకులా తీసిపారేయడం మాత్రమే కాదు.. ఏకంగా అక్రమ కేసులు పెట్టి వేధించే కుట్రకు తెగబడటంపై ఆ సామాజికవర్గంలో సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో మాజీ మంత్రులు కురసాల కన్నబాబు, దాడిశెట్టి రాజా, మాజీ ఎంపీ తోట నరసింహం స్పందించారు, వారు ఏమన్నారంటే...

ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు

కాపుల పట్ల కూటమి ప్రభుత్వం దుర్మార్గంగా ఆలోచిస్తుందని నిన్నటి జీవో చూసి షాక్ కు గురయ్యాను.

రైల్వే కోర్టు కొట్టేసిన కేసును హైకోర్టులో అప్పీల్ చేయడమంటే కాపుల మీద కక్షసాధింపే

కాపు సామాజిక వర్గం మీద చంద్రబాబు ప్రభుత్వం ఎంత కక్ష పెట్టుకుందో ఏడాది తిరగక ముందే బయట పడింది.

కాపు ఉద్యమకారులు..ఆకలి కేకలతో కంచాలు కొట్టిన మహిళ మీద అప్పటి చంద్రబాబు సర్కార్ అక్రమ కేసులు పెట్టింది

ఆ కేసులన్ని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎత్తి వేశారు

కాపు ఉద్యకారులపై కేసులు తిరగతోడడం మంచి పరిణామం కాదు..దీనిని ప్రభుత్వం పునరాలోచన చేసుకోవాలి

రేపు వేలాది మంది కార్యకర్తలతో వెన్నుపోటు దినం నిర్వహిస్తాం.

ప్రతి నియోజకవర్గం లో శాంతియుత ర్యాలీలు నిర్వహించి...ఎమ్మార్వో,ఆర్డీవోలకు వినతి పత్రాలు అందిస్తాం.

వైయస్ జగన్ మీద ఉన్న కక్షను చంద్రబాబు ప్రజల మీద చూపించారు.

ఇచ్చిన హామీలలో ... ఏ ఒక్క హామీని కూటమీ ప్రభుత్వం అమలు చేయ్యలేదు.

వైయస్ఆర్ సిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా

అధికారం ఉందని కాపులపై మరోసారి చంద్రబాబు కక్షసాధిస్తున్నారు

ఏరు దాటే వరకు ఓడ మల్లన్నా...ఏరుదాటక బోడి మల్లన్న తీరు చంద్రబాబుది

కాపు ఉద్యమ సమయంలో అక్రమ కేసులు పెట్టి చంద్రబాబు మానసిక ఆనందం పొందారు

కాపులతో ఎస్సీ,బిసిల పై అక్రమ కేసులు పెట్టారు

ఈ కేసులన్నింటిని మాజీ సిఎం వైయస్ జగన్ ఎత్తివేశారు.

కాపులపై కక్షసాధించాలనే చంద్రబాబు తీరును ఖండిస్తున్నాను

పేద ప్రజల కోసం పోరాడుతున్న వంగవీటి రంగాను చంద్రబాబు ఆధ్వర్యంలో హత్య చేశారు.

రంగా హత్య తరువాత రాష్ట్ర వ్యాప్తంగా కాపులపై అనేక అక్రమ కేసులు బనాయించారు

కాపు మహిళలపై కేసులు పెట్టి చంద్రబాబు వికృత ఆనందం పొందాడు

రంగా హత్య కేసులో సంబంధం ఉన్న వ్యక్తులకు చంద్రబాబు ప్రమోషన్లు ఇచ్చి ,మంత్రులు,స్పీకర్లుగా చేశాడు

ఈ తరం కాపులకు చంద్రబాబు చేసిన ద్రోహం తెలియదు

చంద్రబాబు ను గెలిపించినందుకు కాపులు మరోసారి అనుభవించాల్సిందే.

# వెన్నుపోటుకు పేటెంట్ జగన్ రెడ్డి

- ఓట్లు వేసిన పాపానికి ప్రజలకు ఐదేళ్లు నరకం

- ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ధ్వజం



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 03**

రాష్ట్రంలో వెన్నుపోటు అనే పదానికి అసలైన పేటెంట్.. జగన్ రెడ్డి, వైసీపీ పార్టీ మాత్రమేనని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. 4వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ వెన్నుపోటు దినం నిర్వహిస్తుండటంపై తీవ్ర స్థాయిలో దామచర్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటన లో.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 70శాతం హామీలు నెరవేర్చిందన్నారు. కానీ అసలు హామీలేవి నెరవేర్చలేదంటూ ప్రజల మనసులో అబద్ధాన్ని నాటే ప్రయత్నం జగన్ రెడ్డి చేస్తున్నారన్నారు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో ప్రజలకిచ్చిన ఎన్నో హామీలను తుంగలోకి తొక్కారన్నారు. వాస్తవంగా జగన్ రెడ్డి రక్తంలోనే వెన్నుపోటు ఉందని.. ఆయన తాత కాలం నుంచే ఇలాంటివి ఆ కుటుంబానికి అలవాటన్నారు. కాంగ్రెస్ ని అడ్డంపెట్టుకొని రూ.లక్షల కోట్లు దోచుకొని, అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసీపీని స్థాపించాడన్నారు. బాబాయ్ కి గొడ్డలిపోటు, ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి ఇలా కుటుంబానికే వెన్నుపోట్లు పొడిచారన్నారు. మద్యపాన నిషేధం, మెగా డీఎస్సీ, అన్నక్యాంటీన్లు, బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు, అమరావతి విషయంలో ఇలా అన్నింటా వెన్నుపోట్లు పొడిచింది జగన్ రెడ్డి కాదా అంటూ నిలదీశారు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు, పింఛన్ల పెంపు, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, గుంతల రోడ్లు పూడ్చివేత ఇలా చెబుతూ పోతే 70శాతం హామీల్ని నెరవేర్చామని తెలియజేశారు.

## 4వ తేదీన కొమరోలు లోని నరసింహస్వామి ఆలయం వద్ద ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన.

**కూటమి పార్టీల నేతలు కార్యకర్తలు హాజరు కావాలని మండల టిడిపి అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ విజ్ఞప్తి.**





**కొమరోలు పెన్ పవర్ జూన్ 3**

కొమరోలు పట్టణ ప్రజలకు మెరుగైన నీటి సౌకర్యం కల్పించే ఉద్దేశంతో కొమరోలు లోని నరసింహ స్వామి ఆలయ సమీపంలో ఏర్పాటు చేయనున్న ఓవర్ హెడ్ ట్యాంకు భూమి పూజ కార్యక్రమం ఈనెల 4వ తేదీ నిర్వహించనున్నట్లుగా కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ తెలిపారు. కొమరోలు పట్టణంలో ఆరె మరాఠీ కాలనీ, ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలో గతంలో ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్మించారు .అయితే ఆరె మరాఠీ కాలంలో నిర్మించిన ట్యాంకు మాత్రమే పట్టణ ప్రజలకు నీటి సౌకర్యం అందిస్తున్నది. దీనితో పట్టణ ప్రజలు సక్రమంగా నీటి సౌకర్యాలు నోచుకోక ఇబ్బందులు పడుతున్నారు. ఆ విషయాన్ని తెలుసుకున్న గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కొమరోలు పట్టణంలో మరో ఓవర్ హెడ్ ట్యాంకు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ మేరకు కొమరోలు పట్టణంలోని నరసింహ స్వామి ఆలయం పక్కన మరో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మించేందుకు చర్యలు తీసుకున్నారు .అందులో భాగంగా ఈ నెల నాలుగవ తేదీ ఉదయం 10 గంటలకు నూతన ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఏర్పాటు చేశామని, ఆ కార్యక్రమానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, కొమరోలు మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముత్తుముల సంజీవరెడ్డి , అధికారులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని ఆయన తెలిపారు .కావున మండలంలోని తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, జనతా పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వెంకటేశ్వర్లు యాదవ్ విజ్ఞప్తి చేశారు.

# కొమరోలు మండల సరిహద్దులో వద్ద పోలీస్ స్టేషన్ పరిధి ప్రారంభం, ముగింపులను తెలియజేస్తూ సూచిక బోర్డులు ఏర్పాటు చేసిన పోలీసులు.

**గిద్దలూరు సీఐ రామకోటయ్య, కొమరోలు ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో సరిహద్దులలో కొమరోలు పోలీస్ స్టేషన్ పరిధి ప్రారంభం ముగింపు సూచిక బోర్డులు ఏర్పాటు**










**కొమరోలు పెన్ పవర్ జూన్ 3**

కొమరోలు మండల సరిహద్దులలో కొమరోలు పోలీస్ స్టేషన్ పరిధి ప్రారంభం ముగింపులను తెలియజేస్తూ పోలీసులు సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు .కడప- అమరావతి జాతీయ రహదారిపై, అనంతపురం అమరావతి జాతీయ రహదారుపై కొమరోలు పోలీస్ స్టేషన్ పరిధి ప్రారంభం, ముగింపు లతోపాటు, గిద్దలూరు సీఐ రామకోటయ్య, కొమరోలు ఎస్సై నాగరాజు ఫోన్ నెంబర్లను డిస్ప్లే చేస్తూ సూచికపోరులను ఏర్పాటు చేశారు.. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు గిద్దలూరు సీఐ రామకోటయ్య, ఆధ్వర్యంలో కొమరోలు ఎస్సై నాగరాజు మండల సరిహద్దులలో సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు..దీనితో ప్రయాణికులకు కొమరోలు మండల సరిహద్దులు, కొమరోలు పోలీస్ స్టేషన్ పరిధి ని సులభంగా తెలుసుకునేందుకు అవకాశం ఉండడం తోపాటు అత్యవసర సమయాలలో వాహనదారులు ప్రజలు సమాచారాన్ని తెలియజేసేందుకు మరియు పోలీసుల సహకారాన్ని పొందేందుకు వీలుగా సూచిక బోర్డులలో గిద్దలూరు సీఐ,,కొమరోలు ఎస్ఐల ఫోన్ నెంబర్లను డిస్ప్లే చేశారు .దీనితో బోర్డులలోని ఫోన్ నెంబర్లు వాహనదారులకు, ప్రయాణికులకు, ప్రజలకు ఎంతగానో ఉపయోగపడగలవని సిఐ రామకోటయ్య,,కొమరోలు ఎస్సై నాగరాజు తెలిపారు. కావున ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు సూచిక బోర్డుల పై అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. మండల సరిహద్దులలో ఫోన్ నెంబర్లతో కూడిన సూచిక బోర్డులను ఏర్పాటు చేయడం పట్ల వాహనదారులు, ప్రయాణికులు , ప్రజలు సైతం హర్షం వ్యక్తం చేస్తూ గిద్దలూరు సిఐ రామకోటయ్యకు, కొమరోలు ఎస్సై నాగరాజుకు ధన్యవాదాలు తెలుపుతున్నారు .

# ప్రజా సంక్షేమమే ఎన్డీయే కూటమి ధ్యేయం

**ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చి తీరుతాం**

**వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసిన గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి**





**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 3**

ప్రజా సంక్షేమమే ఎన్డీ యే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చి తీరుతామని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు గిద్దలూరు పట్టణంలోని నల్లబండ బజారులో 65 సం లు నిండిన వృద్దులకు, దివ్యాంగులకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ అందించే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి రేషన్ అందించారు. జూన్ 1వ తేదీ నుంచి ప్రతి నెల 5వ తేదీలోపు 65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు, దివ్యాంగులకు రేషన్ డీలర్లు స్వయంగా ఇంటి వద్దకే తీసుకువచ్చి రేషన్ సరుకులు అందిస్తారని, ప్రతీ నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 8.00 నుండి 12.00 వరకు సాయంత్రం 4.00 ల నుండి 8.00 ల వరకు రేషన్ పంపిణి చేయటం జరుగుతుందని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తెలిపారు. పేద ప్రజలకు ప్రతీ ఒక్కరికి రేషన్ అందించాలనే ఉద్దేశంతో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇచ్చిన హామీలన్నిటిని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని ఇప్పటికే అన్నా క్యాంటీన్లు ప్రారంభించడం, ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ నెల 1వ తేదీన పెన్షన్లు అందించటం, దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ లు పంపిణీ చేయటం జరిగిందన్నారు. జూన్ నెలలో పాఠశాలలు ప్రారంభం అయినప్పటి నుంచి ప్రతి విద్యార్థి తల్లుల ఖాతాలోకి 15వేల రూపాయలు, రైతులకు అన్నదాత పథకం ద్వారా రూ. 20 వేలు నగదు అందించే కార్యక్రమానికి ప్రభుత్వం చేపట్టబోతుందని, ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, కూటమి ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే కార్యక్రమం జరుగుతుందని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ అంజమేయరెడ్డి, మున్సిపాలిటీ ఛైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య మార్కెట్ కమిటీ ఛైర్మన్ బి .బాలయ్య వార్డ్ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఇడమకళ్ళు గ్రామ పొలాల్లో పేకాట ఆడుతున్న నలుగురు అరెస్టు

**పేకాట ఆడుతున్న వారి నుంచి 4,200నగదు స్వాధీనం.**



**కొమరోలు పెన్ పవర్ జూన్ 3**

కొమరోలు మండలం ఇడమకల్లు గ్రామ పొలాలలో మంగళవారం సాయంత్రం పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 4,200 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నామని కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు తెలిపారు. ఎడమకల్లు గ్రామ పొలాల్లో కొందరు పేకాట ఆడుతున్నట్లుగా పక్కా సమాచారం అందుకున్న కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు తన సిబ్బందితో మారువేషంలో సినిమా పక్కిలో దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకున్నారు .ఆ మేరకు వారి వద్ద ఉన్న 4,200 నగదును స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ నాగరాజు చెప్పారు..అనంతరం వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించామని ఎస్ఐ తెలిపారు. పేకాట, కోడిపందాలు తదితర జూదాలతో పాటు నాటు సార తయారీ ,విక్రయాలు సాగించడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడం చట్టరీత్య నేరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కావున ప్రజలు జూదాలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి సమాచారం తమ ఫోన్ నెంబర్ 9121102190 కు తెలియజేయాలని, సమాచారం తెలియజేసిన వారి పేర్లను రహస్యంగా ఉంచగలమని ఎస్సై నాగరాజు వివరించారు.

# కొమరోలు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ మళ్లీ ఎంపిక

**వెంకటేశ్వర్లు యాదవ్ను మండల టిడిపి అధ్యక్షులుగా ఎంపిక చేసిన గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి**

**కొమరోలు పెన్ పవర్ జూన్ 3.**

కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా బోనేని వెంకటేశ్వర్లు యాదవులను మళ్లీ ఎంపిక అయ్యారు. వెంకటేశ్వర్లు యాదవ్ గత మూడు ఏళ్లుగా కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతూ పార్టీ అధిష్టానం ,గిద్దలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాలు సూచనలు సలహాల మేరకు పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తూ వచ్చారు .పార్టీ ఆదేశాల మేరకు అనేక కార్యక్రమాలను వెంకటేశ్వర్లు యాదవ్ చేపట్టి నిర్వహించారు. దీనితో పార్టీ మండలంలో మరింత బలపడింది . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పార్టీ అధిష్టానం గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాలు సూచనల మేరకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ వస్తున్నారు. అప్పటి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును పోలీసులు కర్నూలు జిల్లాలో అరెస్టు చేసి గుంటూరుకు రోడ్డు మార్గంలో తరలిస్తున్న సమయంలో వెంకటేశ్వర్లు యాదవ్ తన అనుచరులు కార్యకర్తలతో తాటిచెర్ల మోటు వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఒక వైపు పోలీసులు అడ్డుకుంటున్నప్పటికీ అదరక బెదరక నిరసన చేపట్టారు. కాగా వెంకటేశ్వర్లు యాదవ్ పదవీకాలం ఈ ఏడాది మార్చి నాటికి ముగిసింది .దీనితో కొమరోలు మండలానికి మరో నాయకుడిని మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులుగా నియమిస్తారని పలువురు భావించారు. ఆ మేరకు కొందరు నేతలు ప్రయత్నాలు కూడా చేశారని సమాచారం. అయితే గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కి అత్యంత సన్నిహితునిగా, విశ్వాస పాత్రునిగా మెలుగుతూ, తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న వెంకటేశ్వర్లు యాదవును మళ్లీ కొమరోలు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమించాలని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి చేసిన సిఫారసు విజ్ఞప్తి మేరకు పార్టీ అధిష్టానం భూమిని వెంకటేశ్వర్లు యాదవ్ను కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా మళ్లీ నియమించింది . మరోరెండు సంవత్సరాలపాటు ఆ పదవిలో వెంకటేశ్వర్లు యాదవ్ కొనసాగనున్నారు



.తన సేవలను గుర్తించిన అధిష్టానం, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తనను మళ్ళీ కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమించడం పట్ల వెంకటేశ్వర్లు యాదవ్ హర్షం వ్యక్తం చేస్తూ, పార్టీ అధిష్టానానికి, గిద్దలూరు శాసనసభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అధికారంలో ఉన్న ,ప్రతిపక్షంలో ఉన్న తాను మండలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేశానని, మరో రెండు సంవత్సరాల పాటు ఆ పదవికి వన్నె తెచ్చి, పార్టీ అభివృద్ధికి ,ప్రజా సమస్యల పరిష్కారానికి , ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని వెంకటేశ్వర్లు యాదవ్ తెలిపారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## అయ్యప్ప స్వామి దేవాలయ శంకుస్థాపనకు మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకు ఆహ్వానం



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 03**

మండలంలోని గణపవరం గ్రామ జనసేన యువ నాయకులు మండలనేని చరణ్ తేజ మరియు అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు గురువారం మాజీ మంత్రివర్యులు శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావును ఆయన నివాసంలో కలిశారు. గణపవరం గ్రామంలో నిర్మించనున్న అయ్యప్ప స్వామి దేవాలయం నూతన శంకుస్థాపన మహోత్సవానికి రావాలని ఈ సందర్భంగా వారు ప్రత్తిపాటి పుల్లారావును సాదరంగా ఆహ్వానించారు. ఈ నెల జూన్ 5, 2025 గురువారం ఉదయం 7:52 నిమిషాలకు అయ్యప్ప స్వామి దేవాలయం నూతన శంకుస్థాపన మహోత్సవం జరగనుంది. ఈ ఆలయ నిర్మాణానికి స్థల దాతలు దివంగత మండలనేని లక్ష్మయ్య కాగా, వారి కుమారులు మండలనేని శ్రీనివాసరావు, మండలనేని వెంకటేశ్వర్లు, మరియు మండలనేని సుబ్బారావు ఈ నిర్మాణంలో పాలుపంచుకుంటున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ శంకుస్థాపన మహోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది.

## సిద్ధి గణపతి, అభయాంజనేయస్వామి వార్ల గ్రామోత్సవంలో పాల్గొన్న ప్రత్తిపాటి





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 03:**

యడ్లపాడు : శ్రీ సిద్ధిగణపతి, శ్రీ అభయాంజనేయస్వామి, సీతలాంబ తల్లి బొడ్డురాయి ప్రతిష్ఠా మహోత్సవాల్లో భాగంగా తలపెట్టిన గ్రామోత్సవాన్ని మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. మంగళవారం యడ్లపాడు మండలం జగ్గాపురంలో జరిగిన గ్రామోత్సవంలో పాల్గొన్న ప్రత్తిపాటి ప్రజలతో కలిసి స్వామివార్లకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన హోమంలో పాల్గొని అర్చకుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతం ప్రతిష్ఠా మహోత్సవ ఏర్పాట్లపై గ్రామస్తులు, కార్యక్రమాల నిర్వాహకులతో మాట్లాడారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, స్వామివార్ల అనుగ్రహం లభించేలా శాస్త్రోక్తంగా, సంప్రదాయ బద్ధంగా ప్రతిష్ఠామహోత్సవం నిర్వహించాలని ప్రత్తిపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, కామినేని సాయిబాబు, ముద్దన నాగేశ్వరరావు, వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డి, కందిమళ్ళ రఘురామారావు, సుబ్బారావు, శంకర్రావు, గట్టినేని విజయ్ సాయి, పోపూరి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, ముద్దన పార్థసారథి, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు పరీక్షలతో క్యాన్సర్ వ్యాధిని నయం చేయవచ్చు.. జిల్లా కలెక్టర్

**అధునాతన మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్, డయాగ్నస్టిక్ యూనిట్ జీవన్ రథ్ బస్సును ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎంపీ బాలశౌరి..!**







**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 03:**

ముందస్తు పరీక్షలతో క్యాన్సర్ వ్యాధిని గుర్తించి పూర్తిగా నయం చేయవచ్చని, అందుకు ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ప్రయోజనం పొందాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలను కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కృత్తివెన్ను మండలం, చినగొల్లపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ తో కలిసి భారత్ ఎలక్ట్రానిక్స్ వారి కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధులతో సమకూర్చబడిన రూ.4 కోట్ల విలువైన అధునాతన మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్, డయాగ్నస్టిక్ యూనిట్ జీవన్ రథ్ బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తొలి దశలోనే క్యాన్సర్ ను గుర్తించడం ద్వారా దానికి సంబంధించిన చికిత్సలు తీసుకొని వ్యాధిని పూర్తిగా నయం చేసుకోవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరూ క్యాన్సర్ వ్యాధిపై కనీస పరిజ్ఞానం కలిగి ఉండాలని, అపోహలు, భయం వీడి వైద్య పరీక్షలు చేసుకునేందుకు మహిళలు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ పరీక్షలపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా సూచించారు. ఎంపీ వల్లభనేని బాలశౌరి ఎంతో కృషి చేసి అత్యాధునిక వైద్య సదుపాయాలతో కూడిన దాదాపు రూ.4 కోట్ల విలువైన బస్సును ప్రజలకు అందించారని, అది కేవలం ఒక వాహనం కాదని, ప్రాణాలను నిలిపే ఒక వ్యవస్థను అందించారని ఆయన అభినందించారు. క్యాన్సర్ ను గుర్తించడంలో ఉపయోగపడే అత్యాధునిక వైద్య పరికరం పెట్స్ స్కానర్ను కూడా సిఎస్ఆర్ నిధులతో సమకూర్చేందుకు సహకారం అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఎంపీని కోరారు. ఈ కార్యక్రమం సజావుగా నడిచేందుకు కృషి చేస్తున్న మచిలీపట్నం జీజీహెచ్, పిన్నమనేని సిద్ధార్థ కళాశాల సిబ్బందికి, అదేవిధంగా వాహన నిర్వహణ బాధ్యతలకు



సహకారం అందిస్తున్న మెగా ఇంజనీరింగ్ కంపెనీ ప్రతినిధులకు ప్రజల తరఫున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంపీ వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ ధనిక, పేద అనే తేడా లేకుండా క్యాన్సర్ మహమ్మారితో మరణించేవారి సంఖ్య రోజురోజుకి పెరిగిపోతోందని, బాధితులు సకాలంలో అందుకు సంబంధించిన వైద్య పరీక్షలు చేసుకోకపోవడం దానికి ముఖ్య కారణమని పేర్కొన్నారు. జీవితం ఎంతో విలువైందని, ప్రతి మహిళ రోజులో ఒకటి రెండు గంటలు సమయం కేటాయిస్తే, వారి గ్రామంలోనే అందుబాటులో ఉన్న వాహనంలో వైద్య పరీక్షలు చేయించుకోవచ్చన్నారు. పరీక్షల్లో దురదృష్టవశాత్తు క్యాన్సర్ ఉన్నట్లు తేలితే అది మొదటి దశ అయితే వ్యాధిని పూర్తిగా నయం చేసేందుకు అవకాశం ఉందని, అదే మొదటి దశ కాకుండా వేరే దశలో ఉంటే వ్యాధి తీవ్రతను తగ్గించే విధంగా వైద్యం చేయించుకోవలసి ఉంటుందన్నారు. క్యాన్సర్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఈ వాహనం ఏర్పాటు చేశామన్నారు. వాహనంలో ఒక రేడియోలజిస్ట్ తో పాటు ఇతర వైద్య సిబ్బంది ఉంటారని, అల్ట్రా సౌండ్, మామోగ్రఫీ, కాల్పోస్కోపి, హెమటాలజీ, కెమికల్ అనలైజర్, బ్లడ్ టెస్ట్, ఎక్స్ రే, ఇతర టెస్టులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అభ్యర్థన మేరకు క్యాన్సర్ ను గుర్తించే అత్యాధునిక వైద్య పరికరం పెట్స్ స్కానర్ను త్వరలో సమకూర్చేందుకు కృషి చేస్తామన్నారు.

ప్రజల సౌకర్యార్థం చిన్న గొల్లపాలెం గ్రామంలో గతంలో కెనరా బ్యాంకును ఏర్పాటు చేశామని, ప్రభుత్వం ద్వారా బ్యాంక్ అందిస్తున్న స్కీములను పొంది ఆర్థికంగా ఎదగాలని ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులకు సూచించారు. గ్రామంలో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి రూ.50 లక్షల నిధులు ఇప్పటికే మంజూరు చేశామని, మరో రూ.50 లక్షలు మంజూరు చేసి నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా గ్రామ తీరం వద్ద కోతకు గురైన సముద్రం ఒడ్డుకు సంబంధించి అవసరమైన రక్షణ చర్యలు చేపడతామని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలను ఇప్పటికే ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిపారు. ఆక్వా సాగు రైతుల సమస్యలను పరిష్కరిస్తామని, విద్యుత్ చార్జీలు తగ్గింపు ఉత్తర్వులు ప్రభుత్వం త్వరలోనే జారీ చేయనున్నదని తెలిపారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి తాగునీరు అందించడానికి కృష్ణానది నుండి నేరుగా పైపులైను నిర్మాణం చేపడతామని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే సిద్ధం చేసినట్లు ఎంపీ తెలిపారు. పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలోని మహిళలకు ఇది ఒక గొప్ప అవకాశమని, మొహమాటపడకుండా ముందుకు వచ్చి వైద్య పరీక్షలు చేసుకోవాలన్నారు. శరీరంలో వచ్చే ప్రతి గడ్డ క్యాన్సర్ గడ్డ కాదని, దానిని నిర్ధారించుకోవడానికి ఈ విధమైన పరీక్షలు ఉపయోగపడతాయని, ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ఠ, వైద్యులు హీనా, సందీప్, సూర్య, కృత్తివెన్ను మండలం జడ్పిటిసి మైలా రత్నకుమారి, కూటమి నాయకులు బండి రామకృష్ణ, గ్రామ సర్పంచ్ పెనుమాల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాబినెట్ సమావేశంలో ఆర్ఎంపీల సమస్య చర్చించాలి కొండి శెట్టి సురేష్



**పెన్ పవర్ గుంటూరు..**

భారత దేశంలో గ్రామాలలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి పైసలు లేకున్నా ప్రథమ చికిత్స చేసే గ్రామీణ వైద్యులు ప్రజలు దేవుడితో సమానంగా భావిస్తారు భారతదేశంలో స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు భారతదేశంలో ఎన్ని విధాలుగా అభివృద్ధి చెందినప్పటికీ నేటికీ శాశ్వత పరిష్కారం కానీ సమస్య గ్రామీణ వైద్యుల సమస్య నాయకులు మంత్రులు ఎన్నికల సమయంలో మాత్రమే గ్రామీణ వైద్యులను సహాయ సహకారాలు అందించాలని కోరుకుంటారు అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం అపాయింట్మెంట్ కూడా ఎవ్వరు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ని నమ్మి మోసపోవడం గ్రామీణ వైద్యులకు ఎన్నో సంవత్సరాలుగా జరుగుతున్నది నేటికి గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరిస్తామని అధికారంలోకి వచ్చిన రాజకీయ పార్టీలు సమస్యను పరిష్కరిస్తారని ఆశగా ఎదురు చూస్తున్నరు పేదవాడికి ప్రథమ చికిత్స భారత దేశవ్యాప్తంగా 75% ఒక గ్రామీణ వైద్యులు మాత్రమే చేయుచున్నారు డాక్టర్లు లేని మండలాలు వేల సంఖ్యలో ఉన్నాయి ప్రజలు నమ్మకం గ్రామీణ వైద్యుడు ప్రజలు కోరుకునేది గ్రామీణ వైద్యుడు చేత ప్రథమ చికిత్స కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి కార్పొరేట్ ఆసుపత్రుల స్థాపించి లక్షల బిల్లులకు భయపడి ప్రజలు మొదటగా వైద్యం కోసం గ్రామీణ వైద్యుడు దగ్గరికి మాత్రమే వెళతారు నాటి నుండి నెట్వర్క్ నిస్వార్థ సేవ చేయుచున్న గ్రామీణ వైద్యులు కుటుంబ సభ్యుల వలె ప్రజలతో కుటుంబ సభ్యులు గా ఉంటూ ప్రభుత్వం చేయుచున్న మంచి పథకాలను ప్రజలకు తెలియజేస్తూ ఆరోగ్య విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఒక కుటుంబ సభ్యుని వలె ప్రజలకు తెలియజేస్తారు ప్రజల చేత ప్రజా డాక్టర్ గారు పిలవబడే గ్రామీణ వైద్యులు ప్రజల మండలాలతో ప్రజల ఆశీస్సులతో నేటికీ జీవనం సాగించుచున్నారు కార్పొరేట్ ఆసుపత్రి యాజమాన్యాలు కోట్లు ఖర్చుపెట్టి గ్రామీణ వైద్యుల వ్యవస్థను తొలగించాలని నిర్మూలించాలని న్యాయస్థానాలను ఆశ్రయించినప్పటికీ ప్రజల మద్దతుతో ప్రజలకు ప్రథమ చికిత్స వైద్యం చేయుచున్నరు గ్రామీణ వైద్యులను తొలగించడం కష్టసాధ్యమని తెలపడం జరిగింది. కొందరు స్వార్థపరులు కార్పొరేట్ ఆసుపత్రి యాజమాన్యం కొందరు అవినీతి అధికారులు తో కలిసి గ్రామీణ వైద్యుల మీద దాడులు చేయించి భయభ్రాంతులకు గురి చేయుచున్నారు న్యాయస్థానానికి ఆధారాలు సేకరించుట కొరకు కొందరు అధికారులు కార్పొరేట్ ఆసుపత్రుల యజమానులతో కుమ్మక్కు అయి గ్రామీణ వైద్యుల మీద దాడులు నిర్వహించి వారి మీద కేసులు బనాయించి గ్రామీణ వైద్యుల వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడానికి ప్రయత్నాలు చేయుచున్నారు నిత్యం ప్రజా సేవలో ప్రథమ చికిత్స చేయు ప్రాణాలు సైతం లెక్కచేయక కుటుంబాన్ని సైతం వదిలి ప్రజలకు ప్రజలు చికిత్స చేయుచున్న గ్రామీణ వైద్యులను ఎన్ని విధాలుగా భయభ్రాంతులకు గురి చేసినప్పటికీ కొందరు అవినీతి అధికారులు దొంగ నాయకులు రౌడీ లు ప్రభుత్వం నికి వ్యతిరేకంగా పని చేయు దళాలు కొందరు స్వార్థపరులు బెదిరించి నప్పటికీ నవ్వుతు ప్రజల సహకారంతో వారి జీవనం సాగించు చున్నారు అని జాతీయ ఆర్ఎంపీ పీ ఎంపీ సంఘాల సమైక్య అధ్యక్షులు కొండి శెట్టి సురేష్ బాబు తన కార్యాలయంలో ఒక ప్రకటన లో తెలియ చేశారు.

## శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజీలో మెగా జాబ్ మేళా

**నిరుద్యోగులకు భారీ గా ఉద్యోగ అవకాశాలు**




**పెన్ పవర్ చల్లపల్లి జూన్ 3**

శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజీలో ఈరోజు జరిగిన మెగా జాబ్ మేళాకు వివిధ ప్రాంతాల నుండి 383 మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరు కాగా,11 కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి వారిలో నుండి 63 మందిని ఎంపిక చేసి ఆఫర్ లెటర్ లను అందించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన చల్లపల్లి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. ఈశ్వరరావు గారు మరియు ఘంటసాల మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ శ్రీమతి కె కనకదుర్గ గారు, కాలేజ్ సెక్రటరీ కరస్పాండెంట్ శ్రీ యార్లగడ్డ శివప్రసాద్ గారు, విజయ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ షేక్ అబ్దుల్ రహీం గారు ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేసి వారి చేతుల మీదుగా ఆఫర్ లెటర్లు అందించటం జరిగింది. ఈ సందర్భంగా సిఐ గారు మాట్లాడుతూ సాధించిన ఉద్యోగంలో మంచి పేరు సంపాదించి ఇంకా ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. శ్రీమతి కనకదుర్గ గారు మాట్లాడుతూ శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజీలో చదువుకొని మరలా తాను చదువుకున్న కాలేజీకి అతిథిగా విచ్చేయడం చాలా సంతోషంగా ఉందని, చల్లపల్లి లాంటి రూరల్ ఏరియాలో జాబ్ మేళాను నిర్వహించి ఎంతోమంది నిరుద్యోగులకు మేలు చేస్తుందని, అందరూ మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం మొత్తాన్ని కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీ పెమ్మసాని రమేష్ బాబు మరియు ఇతర అధ్యాపక బృందం పర్యవేక్షించారు.

| | |
|---|---|
| టాటా ఎలక్ట్రానిక్స్ | : 11 |
| ముత్తూట్ ఫైనాన్స్ | : 12 |
| స్లైడర్ | : 06 |
| మెడ్ ప్లస్ | : 11 |
| టెక్ మహేంద్ర | : 07 |
| గూగుల్ పే | : 05 |
| బ్లిన్ కిట్ | : 06 |
| నవత | : 06 |
| మొత్తం | : 63 |

ఈ ఉద్యోగాలకు ఎంపికైన వారికి జీవితముగా కనిష్టంగా నెలకు 16000 నుండి గరిష్టంగా 34000 రూపాయలు నిర్ణయించబడినది.

## యోగాంధ్ర 2025, అనుపు మాచర్ల మండలం




**మాచర్ల : జూన్ 03 ( పెన్ పవర్ న్యూస్)**

శ్రీయుత జిల్లా కలెక్టర్, పల్నాడు వారు శ్రీయుత జాయింట్ కలెక్టర్, పల్నాడు, శ్రీయుత జిల్లా రెవిన్యూ అధికారి, పల్నాడు వారు శ్రీయుత రెవిన్యు డివిజినల్ అధికారి, గురజాల వారు ఈరోజు ఉదయం 06.30 గంటలకు మాచర్ల మండలం అనుపు నందు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించేదరు. ఈ కార్యక్రమములో అందరి జిల్లా అధికారులు మండల స్దాయి అధికారులు, వార్డు/గ్రామ సచివాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులు ప్రజలు అందరు పాల్గోనేదరు. కావున సమాచారం తెలియజేయటమైనది.

# మలేరియా మాసోత్సవాలు




**మాచర్ల జూన్ 03 ( పెన్ పవర్ న్యూస్)**

మాచర్లలోని యూపీహెచ్ సి కోర్ట్ బజార్ ప్రాంతంలో మలేరియా అవగాహన ర్యాలీ డాక్టర్ ద్రాక్షయని గారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి డాక్టర్ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకొన్నవాలేనని మరియు నీటి నిల్వలను శుభ్రంగా ఉంచుకొన్నవాలేనని, దోమతేర్లు వాడవలేనని, అన్నారు. ఈ కార్యక్రమం లో మలేరియా అధికారి లక్ష్మయ్య, శ్రీనివాసరావు, సూపెర్వైజర్ నాగేశ్వరావు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆషా లు పాల్గొన్నారు. ఇట్లు వైద్యాధికారి. మాచర్ల.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# మచిలీపట్నం సంస్కృతిని దశదిశల ఇనుమడింప చేసే విధంగా మంగినపూడి బీచ్ ఉత్సవాలు

## ఘనంగా నిర్వహిస్తున్నామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు శాఖ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర











**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 03:**

మంగళవారం ఉదయం మంత్రివర్యులు నేతృత్వంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, శాప్ చైర్మన్, భైరవంచిత్రం పునీత్ కోనేరు సెంటర్ నుండి లక్ష్మీ టాకీస్ వరకు మసుల ఫెస్ట్ 2025 విజయవంతం కోరుతూ రెండు కిలోమీటర్ల పరుగు (2 కె రన్ )నిర్వహించారు. ఈ సందర్భంగా డిజె సౌండ్, మసులా ఫెస్ట్ ప్రోమో పాటలు, డాల్ఫిన్ వేషదారుల నృత్యాలతో నగరం దద్దరిల్లిపోయింది. డాల్ఫిన్ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రజలందరూ ముఖ్యంగా యువత ఉర్రూతలూగారు. లక్ష్మీ టాకీస్ వద్ద మంత్రివర్యులు స్వయంగా డాల్ఫిన్ వేషదారులతో చేసిన నృత్యం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ఈనెల 5వ తేదీ నుండి 8 వ తేదీ వరకు జరగనున్న మంగినపూడి బీచ్ ఉత్సవాలలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఉత్సవాలను ప్రోత్సహించే విధంగా 2కే రన్ లో పాల్గొనేందుకు వచ్చిన భైరవం చిత్రం యూనిట్ హీరోలు నారా రోహిత్, మంచు మనోజు దర్శకులు విజయ్ కనకమెడల నిర్మాత శ్రీధర్ లను మంత్రి అభినందించారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ మచిలీపట్నాన్ని ఒక పర్యాటక కేంద్రము సాంస్కృతిక కేంద్రం గానే కాకుండా ఆర్థికంగానూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగాను తీర్చిదిద్దేందుకు మంత్రి కొలు రవీంద్ర కృషి చేస్తున్నారన్నారు. ఉత్సవాల ద్వారా దేశవ్యాప్తంగా మచిలీపట్నం పేరు ప్రఖ్యాతులు వ్యాప్తి చెందుతున్నాయన్నారు. మంగినపూడి బీచ్ ఉత్సవాలలో బీచ్ కబడ్డీ, కయా కింగ్ వంటి జాతీయ క్రీడల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర ఆహ్వానం మేరకు సినిమా రంగం మీ వెంటే ఉంటామని చిత్ర యూనిట్ ముందుకు రావడం ఆనందదాయకమన్నారు. సినిమా దర్శకులు కనకమెడల విజయ్ మాట్లాడుతూ బీచ్ ఉత్సవాలను విజయవంతం చేయడానికి విచ్చేసిన ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. భైరవం చిత్రాన్ని కూడా విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. సినీ హీరో మంచు మనోజ్ మాట్లాడుతూ మంగినపూడి బీచ్ ఉత్సవాలలో పాల్గొనేందుకు మచిలీపట్నం రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ఒకప్పుడు భారతదేశంలోనే రెండవ ఓడరేవుగా బందరు కోర్టు విరాజిల్లిందన్నారు. మరలా ఆ పోర్టు నిర్మాణం చేపట్టిన ముఖ్యమంత్రికి వందనం అంటూ సెల్యూట్ చేశారు. శాప్ చైర్మన్ రవి నాయుడు క్రీడలకు మంచి ప్రోత్సాహాన్ని ఇస్తున్నారన్నారు. సినిమా రంగంలో కూడా క్రీడలు నిర్వహించేందుకు ఎంతో ఆసక్తితో చర్చిస్తున్నారన్నారు. మరో సినీ హీరో నారా రోహిత్ మాట్లాడుతూ మంగినపూడి బీచ్ ఉత్సవాలకు టూ కే రన్ లో పాల్గొనాలని ఆహ్వానించినందుకు చాలా ధన్యవాదాలు అన్నారు. బీచ్ ఉత్సవాలను నిర్వహిస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులకు ధన్యవాదాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేసినప్పుడే అందరికీ తెలుస్తుందని, మచిలీపట్నానికి చారిత్రాత్మక వైభవం బ్రిటిష్ కాలం నాటి నుంచి ఈ పోర్టు నుండే అరుకుల రవాణా జరుగుతుండేవని తెలుస్తోందన్నారు. పోర్టును మరలా నిర్మించడం ఆనందంగా ఉందన్నారు. మచిలీపట్నం చారిత్రాత్మక ప్రాంతమని ఇంకా అభివృద్ధి చెందాలన్నారు.ఎండను సైతం లెక్కచేయక 2 కే రన్ లో పాల్గొనడం అభినందనీయమన్నారు. ఉత్సవాలలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం మంత్రివర్యులు కాగడాను వెలిగించి పట్టుకొని టూ కే రన్ లో ముందుకు సాగారు. ఈ 2కె రన్ లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి, డిఎస్డివో ఝాన్సీ లక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, స్థానిక ప్రముఖులు బండి రామకృష్ణ కుంచె నాని, రొండి కృష్ణ తదితర అధికారులు అనదికారులు పాల్గొన్నారు.

# ఏడాది పాలనలో సంక్షేమం, అభివృద్ధే గీటురాయి..!

## -వేల కోట్ల నిధులతో అభివృద్ధి పరుగులు..! -మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**మాచర్ల : జూన్ 03 ( పెన్ పవర్ న్యూస్)**

కూటమి ప్రభుత్వం 365 రోజుల పాలనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజా క్షేమం, సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీత వేస్తున్నారని మాచర్ల నియోజకవర్గం శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ 365 రోజుల పాలనలో నియోజకవర్గ పరిధిలో 360 డిగ్రీస్ లో నభూతో నభవిష్యతి అన్నట్లు అభివృద్ధిని ప్రజలు చూశారని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఏడాది పాలనలో వేల కోట్ల నిధులు కేటాయించి మాచర్ల నియోజకవర్గాన్ని ఆధునీకరిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

**రూ. 178 కోట్లతో ప్రధాన రహదారులు ఆధునీకరణ..!**

గత రాక్షస పాలనలో మాచర్ల నియోజకవర్గం ఎటువంటి అభివృద్ధిని నోచుకోలేదని ఎమ్మెల్యే జూలకంటి విమర్శించారు. ఎక్కడ చూసినా ప్రధాన రహదారులు గుంటల మయంగా మారి, ప్రజా రవాణా దుర్భరంగా తయారైందని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెనువెంటనే దాదాపు రూ.175 కోట్ల నిధులతో నియోజకవర్గంలో ప్రాథమికంగా ప్రధాన, ప్రధాన రహదారులను కలిపే అంతర్గత రోడ్లను అభివృద్ధి చేశామని ఆయన పేర్కొన్నారు. అంతేకాక గ్రామీణాభివృద్ధికి పెద్ద పేట వేస్తూ.., రూ 16 కోట్లతో సీసీ రోడ్లను నిర్మించామని ఆయన వివరించారు.

**తాగునీటికే అగ్రతాంబూలం..!**

జల జీవన మిషన్ ద్వారా నియోజకవర్గంలో మారుమూల తండాలకు సైతం శుద్ధ జలాలను అందించే లక్ష్యంతో రూ. 600 కోట్లు, మాచర్ల పట్టణ తాగునీటి అవసరాలకై అమృత స్కీం ద్వారా రూ.117 కోట్లు నిధులను కూటమి ప్రభుత్వం కేటాయించిందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఇంటికి కుళాయి ద్వారా శుద్ధ జలాలను అందించే ఆశయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు.

**అత్యున్నత ప్రమాణాలతో విద్యకు మౌలిక సదుపాయాలు..!**

నియోజకవర్గంలో విద్యాలయాల్లో మౌలిక వసతులు పెంపొందించి, నూతన భవనాల నిర్మాణాలకు కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను కేటాయించిందని ఎమ్మెల్యే జూలకంటి ఉద్ఘాటించారు. నియోజకవర్గ పరిధిలోని రూరల్ మండలం తాళ్లపల్లి నందు రూ. 25 కోట్ల తో నూతనంగా కేంద్రీయ విద్యాలయం నిర్మాణం, కారంపూడి, దుర్గి, వెల్దుర్తి మండటాల్లో కస్తూర్బా గాంధీ గిరిజన బాలికల పాఠశాల, మోడల్ స్కూల్స్ నందు నూతనంగా అదనపు భవనాలు, వసతి గృహాలకు రూ. 8 కోట్ల నిధులను కేటాయించడం జరిగిందని ఆయన వివరించారు. ప్రభుత్వ విద్యకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ఏపీ సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ అహర్నిశలు పాతుపడుతున్నారని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

**వ్యవసాయం, పాడి పరిశ్రమకు సముచితస్థానం..!**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఏడాదిలో నియోజకవర్గం లో వ్యవసాయం, పాడి పరిశ్రమకు సముచిత స్థానం కల్పించిందని ఎమ్మెల్యే జూలకంటి వెల్లడించారు. ఎన్ఎస్పీ కాలువ పూడిక తీత పనులకు రూ. 4 కోట్ల 50 లక్షలు, నియోజకవర్గ పరిధిలో దాదాపు రూ. 3 కోట్లతో 125 మినీ గోకులాలకు ఖర్చు చేయగా.. రూ. 18 లక్షలు విలువచేసే వ్యవసాయ యంత్ర పరికరాలను రైతులకు అందజేసినట్లు ఆయన చెప్పారు. అలానే రైతుకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకుంటూ రైతును ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వ అనేక సంస్కరణలు తీసుకొస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

**శిఖరాగ్రంలో సంక్షేమం..!**

కూటమి ప్రభుత్వం ఈ ఏడాది పాలనలో మాచర్ల నియోజకవర్గంలో దాదాపు 41 వేల 749 మంది అరులకు రూ. 235 కోట్ల, 32 లక్షల, 82 వేలు పంపిణీ చేసి.., ఆదుకుందని ఎమ్మెల్యే జూలకంటి వివరించారు. అలానే సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 5 కోట్లను ఆపదలో ఉన్న వారికి వైద్య ఖర్చులు నిమిత్తం అందజేసినట్లు ఆయన వెల్లడించారు. అర్హులైన అన్నీ వర్గాలకు వారికి ఆర్థిక ఊతాన్ని ఇచ్చేందుకు వ్యక్తి గత రుణాలు, మహిళా సాధికారితకు కుట్టు మిషన్ల పంపిణీ వంటి కార్యక్రమాలకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఆయన వివరించారు.

**పర్యటకాభివృద్ధికి ఊతం..!**

పర్యటకంగా వెనకబడ్డ నాగార్జున సాగర్ కు జవసత్వాలను తీసుకొచ్చేందుకు నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయల ఎంతో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే జూలకంటి వివరించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.25 కోట్లు మంజూరయ్యేలా ఆయన చొరవ చూపారన్నారు. బౌద్ధ వారసత్వం, సాంస్కృతిక చిహ్నాలను సుసంపన్నం చేస్తూ పర్యాటకంగా ఆదాయం పెంచడాన్ని కూటమి ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోందని చెప్పారు. వెనకబడ్డ ఎగువ పల్నాడు పర్యాటకంగా ప్రగతిని సాధిస్తే..,యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆయన పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పెద్ద ఎత్తున నిధులను తీసుకొచ్చి మాచర్ల నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధికి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కట్టుబడి పని చేయడం నియోజకవర్గ ప్రజలు అదృష్టంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి హర్షం వ్యక్తం చేశారు.

# పీడ విరగడై నేటికి ఏడాది కరపత్రాలను ఆవిష్కరించిన జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి



**పెన్ పవర్ గుంటూరు జూన్. 3**

ఐదేళ్ల వైసీపీ విధ్వంసకర పాలనతో కుక్కలు చింపిన విస్తరిలా మారిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కాపాడమంటూ ప్రజలు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని , ప్రజల నమ్మకాన్ని అనుక్షణం నిలబెట్టుకుంటూ కూటమి నేతలు సుపరిపాలనతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. మోదీ సహకారం , చంద్రబాబు , పవన్ కళ్యాణ్ ల భాధ్యతాయుతమైన పాలనతో ఆంధ్రప్రదేశ్ కు మహర్ధశ పట్టిందని అయన అనందాన్ని వ్యక్తం చేశారు. జగన్ సైకో పాలనకు ప్రజలు శాశ్వత ఘోరీ కట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా మంగళవారం శ్రీనివాసరావుతోటలో పీడ విరగడై ఏడాది అంటూ కరపత్రాలను పార్టీ నాయకులతో ఆవిష్కరించారు. వైసీపీ పాలన అంతంతో రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసం దిశగా పయనిస్తుందన్నారు. వైసీపీ నియంతృత్వ పాలనలో ప్రజలు క్షణక్షణం బిక్కు బిక్కు మంటూ గడిపారన్నారు. తమ ఐదేళ్ళ పాపాలకు పశ్చాత్తాపం చెందాల్సింది పోయి వెన్నుపోటు దినం అంటూ వైసీపీ నేతలు కొత్త డ్రామాలకు తెరతీయటం సిగ్గుచేటన్నారు. ప్రజలు ఛీత్కరించుకున్నా వై కా పా నేతలు తమ మూర్ఖత్వాన్ని వీడలేదని మండిపడ్డారు. వైసీపీ నేతల విస్పృంకల దోపిడీతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్థమైనా ఇచ్చిన ప్రతీ వాగ్దానాన్ని వరుస క్రమంలో కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని పేర్కొన్నారు. ప్రధాని మోదీ సహకారంతో పారదర్శకత , జవాబుదారీతనం , బాధ్యతాయుతమైన పాలనతో సుపపాలన అందిస్తున్న చంద్రబాబు , పవన్ కళ్యాణ్ లకు ప్రజల ఆశీస్సులతో పాటూ భగవంతుని ఆశీర్వాదాలు మెండుగా ఉన్నాయని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు బండారు రవీంద్ర , కొత్తకోటి ప్రసాద్ , మెహబుబ్ బాషా , నందూరి స్వామి ,గుట్టమళ్ళ బద్రి , వడ్డే సుబ్బారావు , స్టూడియో బాలాజీ , అడపా బాలకృష్ణ, పగిడిపోగు రమేష్ , కుమారస్వామి ,షంషేర్, కరెంట్ శ్రీను , డీ సుబ్బు , సుభాని, తేజ తదితరులు పాల్గొన్నారు.

## రామ్మోహననాయుడికి ప్రమోషన్...

**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు పార్టీలోనూ ప్రాధాన్యత కల్పించాలని నిర్ణయించినట్లు తెలిసింది. నిజానికి మహానాడులో నారా లోకేశ్ కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇస్తారని అనుకున్నారు. కానీ మహానాడులో అది జరగలేదు. లోకేశ్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలన్న డిమాండ్ చాలా రోజుల నుంచి వినిపిస్తుంది. సీనియర్ నేతల నుంచి జూనియర్ నేతల వరకూ నారా లోకేశ్ కు కీలకమైన పదవి అప్పగించాలని డిమాండ్ వినిపించినా చంద్రబాబు నాయుడు మాత్రం ఆ ప్రతిపాదనను తాత్కాలికంగా పక్కన పెట్టారు. అయితే కేవలం మహానాడులో నారా లోకేశ్ ఒక్కరికే పదోన్నతి కల్పిస్తే తప్పుడు సంకేతాలు వెళతాయని భావించి చంద్రబాబు వెనక్కు తగ్గి ఉండవచ్చన్న భావన అందరిలోనూ వ్యక్తమవుతుంది. నారా లోకేశ్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ ఇవ్వడం చిటికెలో పని. ఎవరూ అభ్యంతరం చెప్పరు. ఎందుకంటే ఇప్పటికే నారా లోకేశ్ పార్టీలో కీలక నేతగా ఎస్టాబ్లిష్ అయ్యారు. నారా లోకేశ్ కు పదవి ఇవ్వడంలో ఎలాంటి ఇబ్బందులు లేవు. టీడీపీలో వారసత్వ రాజకీయాలు మాత్రమే కాకుండా యువగళం పాదయాత్రతో పార్టీని మరోసారి అధికారంలోకి తేవడంలోనూ లోకేశ్ పాత్రను కాదనలేం. అయితే ఇదే సమయంలో లోకేశ్ ఒక్కరికే పదోన్నతి కల్పిస్తే బాగుండదని భావించి చంద్రబాబు వెనక్కు తగ్గినట్లు పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. ఈ మేరకు ముందుగా లోకేశ్ టీంను రెడీ చేసి తర్వాత ఆయనను వర్కింగ్ ప్రెసిడెంట్ గా చేయాలన్న ఆలోచనలో చంద్రబాబు ఉన్నట్లుంది. ముఖ్యంగా కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుకు ముందుగా పదోన్నతి కల్పించాలని చంద్రబాబు నిర్ణయించినట్లు తెలిసింది. ఆయనకు పార్టీలో కీలకమైన బాధ్యతలను అప్పగించి తర్వాత లోకేశ్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇచ్చేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. పొలిటి బ్యూరోలో కూడా సమూలమైన మార్పులు చేపట్టడంలో భాగంగా రామ్మోహన్ నాయుడును పొలిట్ బ్యూరోలోకి తీసుకునే అవకాశముందని పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. అందుకే లోకేశ్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇచ్చే దాని కంటే ముందు రామ్మోహన్ నాయుడుకు ప్రమోషన్ కల్పించాలని చంద్రబాబు భావిస్తున్నారని తెలిసింది. పొలిట్ బ్యూరోలోకి తీసుకోవడమే కాకుండా పార్టీలో కూడా కీలకమైన పదవి ఇస్తారంటున్నారు. ఆయనకు పదవి ఇస్తే ఇన్ని సమస్యలా? మహానాడు ఏర్పాట్లను... మహానాడు మూడు రోజుల ఏర్పాట్లను కూడా కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు దగ్గరుండి పర్యవేక్షించడం, ఆయనకే ఈ బాధ్యతలను అప్పగించడం, మహానాడు సూపర్ సక్సెస్ కావడంతో ఇక నాయుడుగారి అబ్బాయికి పదోన్నతి గ్యారంటీ అని అంటున్నారు. గత ఎన్నికలకు ముందే రామ్మోహన్ నాయుడును అసెంబ్లీకి పోటీ చేయించాలనుకున్నా, అచ్చెన్నాయుడు రూపంలో కొంత అడ్డంకి ఏర్పడింది. ఈసారి రామ్మోహన్ నాయుడును శాసనసభకు పోటీ చేయించి లోకేశ్ కు చేదోడు వాదోడుగా ఉండేలా చూడాలని కూడా చంద్రబాబు డిసైడ్ అయినట్లు పార్టీలో పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. అందుకు తగినట్లుగా కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుకు చంంద్రబాబు ఇస్తున్న ప్రయారిటీ కూడా అలాగే కనపడుతుంది.

## నాగబాబుకు అడగడుగునా అడ్డంకులు

**హైదరాబాద్ పెన్ పవర్:**
జనసేన ఎమ్మెల్సీ నాగబాబుకు మంత్రి పదవి విషయంలో పవన్ కల్యాణ్ పునరాలోచనలో పడినట్లు కనపిస్తుంది. నాగబాబుకు మంత్రి పదవి ఇవ్వడం వల్ల అనేక సమస్యలు తలెత్తే అవకాశముందని భావిస్తున్నారు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు కేబినెట్ లో జనసేన నుంచి ముగ్గురు మంత్రులు ఉన్నారు. పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ లు ఉన్నారు. అందులో నాదెండ్ల మనోహర్ మినహాయిస్తే మిగిలిన ఇద్దరు కాపు సామాజికవర్గానికి చెందిన వారు. ఇప్పుడు నాగబాబుకు కూడా పదవి ఇస్తే నలుగురిలో ముగ్గురు కాపు సామాజికవర్గానికి చెందిన వారికే మంత్రి పదవులు ఇచ్చినట్లవుతుంది. అది పార్టీకి కొంత ఇబ్బందిగా మారుతుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. జనసేన అంటే ఒకే సామాజికవర్గానికి చెందిన పార్టీగా ముద్రపడటం ఇష్టంలేని పవన్ కల్యాణ్ నాగబాబు కు మంత్రి పదవి విషయంలో కొంత ఆలోచనలో పడినట్లు తెలిసింది. మరొకవైపు కాపు సామాజికవర్గానికి చెందిన ఇద్దరికి టీడీపీ కూడా మంత్రి పదవులు ఇచ్చింది. పొంగూరు నారాయణ, నిమ్మల రామానాయుడు కూడా కేబినెట్ లో ఉండటంతో ఎక్కువ మంది కాపులకు కేబినెట్ లో అవకాశం ఇచ్చినట్లవుతుందన్న భావన కలుగుతుందని చంద్రబాబు నాయుడు కూడా పవన్ తో చెప్పినట్లు తెలిసింది. చంద్రబాబు కేబినెట్ లో ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. జూన్ నెలలో ప్రమాణ స్వీకారం చేసినప్పుడు ఒక్క పదవిని ఖాళీగా ఉంచారు. వంగవీటి రాధాను ఎమ్మెల్సీగా ఎంపిక చేయకపోవడానికి కూడా అదే కారణమని అంటున్నారు. ఈ పరిస్థితుల్లో నాగబాబును కేబినెట్ లోకి తీసుకుంటే ఇంకా ఇబ్బందులు ఏర్పడతాయని, ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళతాయని పవన్ కల్యాణ్ భావిస్తున్నట్లు తెలిసింది. పార్టీ కోసం కష్టపడిన నాగబాబుకు ముందు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని అనుకున్నప్పటికీ ఇలాంటి డిస్టర్బెన్స్ వల్ల పార్టీకి నష్టం చేకూరుతుందని, జనసేనను ఒక సామాజికవర్గానికి కట్టే ప్రయత్నం తామే చేసుకున్నట్లవుతుందని పవన్ కూడా నిర్ణయానికి వచ్చినట్లు కనపడుతుంది. అందుకే ఎమ్మెల్సీతో సరిపెడుతున్నారు. ముందుగా నాగబాబును రాజ్యసభకు పంపాలని అనుకున్నా, జనసేన తరుపున లింగమనేనిని పంపాలని నిర్ణయించడంతో నాగబాబును ఎమ్మెల్సీగా ఎంపిక చేశారంటున్నారు. చంద్రబాబు స్ట్రాటజీ ఇది ముందుకు వెళ్లడంపై... ఇప్పటివరకూ అందుతున్న సమాచారాన్ని బట్టి మంత్రి వర్గ విస్తరణ జూన్ 12వ తేదీ న గాని, తర్వాత గాని ఉండకపోవచ్చని టాక్ బాగా వినపడుతుంది. విస్తరణ నాగబాబు కోసమే పెట్టారన్న అభిప్రాయం కూడా ప్రజల్లో కలుగుతుందని, నాగబాబును తాము మంత్రివర్గంలోకి తీసుకుంటే బీసీలతో పాటు మిగిలిన సామాజికవర్గాల్లో కూడా ఆలోచన బయలుదేరి పార్టీని దూరం పెట్టే అవకాశముందని భావించి పవన్ కల్యాణ్ ఆలోచనలో పడినట్లు చెబుతున్నారు. అయితే పవన్ కల్యాణ్ ఒకసారి నిర్ణయం తీసుకున్నారంటే వెనక్కు తగ్గరు. మరి నాగబాబు విషయంలో ఇన్నిసమస్యలు వచ్చి పడతాయని తెలిసినా పవన్ ముందుకు వెళతారా? లేదా? అన్నది మరో పది రోజుల్లో తెలియనుంది.

## రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:** తూర్పుగోదావరి జిల్లా రంగంపేట మండలం వాడిశలేరు గ్రామం హైవే లో జరిగిన రోడ్డు ప్రమాదం ఐదుగురు మృతి చెందారు. ఇద్దరు గాయపడ్డారు. తూర్పు గోదావరి జిల్లా కపిల గొమ్మ గ్రామానికి చెందిన రెండు కుటుంబం లు సోమవారం కాకినాడ బీచ్ కి వెళ్లి తిరిగి వస్తున్న సమయం లో వాడిశలేరు హైవేరోడ్డు లో ఆగి ఉన్న లారీ ని ఢీకొట్టడం తో ప్రమాదం జరిగింది. ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు, ఒక ఐదేళ్ల చిన్నారి వుంది. గాయపడిని ముగ్గురిని ఆసుపత్రికి తరలించారు. మృతులు రేలంగి శివన్నారాయణ, రేలంగి దేవి లలిత, రేలంగి వర్షిత, తీగిరెడ్డి శివ తీగ రెడ్డి సాన్వి .

## పరవాడలో లారీ బీభత్సం

**హైదరాబాద్ పెన్ పవర్:** పరవాడ మండల పరిధిలో లారీ బీభత్సం సృష్టించింది. గాజువాక అనకాపల్లి రహ దారిపై లంకెలపాలెం సిగ్నల్స్ వద్ద అదుపు తప్పిన ఏపీ 39 యూసి 4551 బొగ్గు లారీ ఒక్క సారిగా సిగ్నల్స్ పైకి దూసుకు వచ్చింది ఈ ప్రమాదంలో ఓ ఆటో,కారు పూర్తిగా ధ్వంసం కాగా ఇద్దరు గాయపడ్డారు ప్రమాదంలో మరో కారు ధ్వంసమైంది సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనస్థలానికి చేరుకున్నారు లారీ డ్రైవర్ పరారయ్యాడు,డ్రైవర్ తో పాటు మరో ఇద్దరు లారీలో వున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు ప్రమాదానికి గల కారణాలను పోలీసులు గుర్తించే పనిలో ఉన్నారు వాహన దారుల ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకుంటామని పోలీసులు తెలిపారు ఇతర వాహనాలకు ఇబ్బంది కలగకుండా రాక పోకలను పునరుద్ధరించారు.

# జగన్ లో ఎంత మార్పో...



**హైదరాబాద్ పెన్ పవర్:**
వైసీపీ అధినేత జగన్ లో చాలా మార్పు వచ్చినట్లు కనిపిస్తుంది. కార్యకర్తల ఇంటికి నేరుగా వెళ్లడం చూస్తుంటే ఆయనలో వచ్చిన మార్పునకు నిదర్శనమనే చెప్పాలి. గత కొంత కాలంగా వైసీపీ అధినేత జగన్ తాను కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని, ఈసారి అధికారంలోకి వస్తే ఖచ్చితంగా కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. గత ఐదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు కార్యకర్తలను పట్టించుకోలేదని జగన్ అంగీకరించారు. కేవలం వాలంటీర్ల మీద ఆధారపడటమే తాను చేసిన తప్పు అని కూడా అంతర్గత సమావేశాల్లో అంగీకరించారు. ఈసారి అధికారంలోకి రావడం ఖాయమని వచ్చిన తర్వాత కార్యకర్తల సంక్షేమమే తాను ప్రాధాన్యత ఇస్తానని పదే పదే చెపుకుంటూ వస్తున్నారు. ఐదేళ్ల పాటు క్యాడర్ సంగతి మర్చిపోయిన జగన్ ఇప్పుడు ఓటమి తర్వాత అసలు విషయం తెలిసి వచ్చింది. కార్యకర్తలు అలా తనంటే పడి ఉంటారులే అని భావించారు. తనపై ఉన్న క్రేజ్ చెక్కు చెదరదని నమ్మారు. కార్యకర్తల సంక్షేమాన్ని విస్మరించి ఎంత పెద్ద తప్పు చేశానన్నది జగన్ కు అర్థమయ్యే లోపు జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ప్రాణాలకు తెగించి పార్టీ కోసం నిలబడి, జెండాను వదిలిపెట్టకుండా నిలబడే కార్యకర్తలను విస్మరిస్తే ఏం జరుగుతుందో జగన్ కు రుచి చూసిన తర్వాత కానీ అస్సలు విషయం బోధపడలేదు. ఎమ్మెల్యేలకు కూడా ఫ్రీ హ్యాండ్ ఇవ్వకపోవడంతో వారు కూడా కార్యకర్తలకు అండగా నిలబడలేకపోవడంతో పార్టీకి మరింత డ్యామేజీ జరిగింది..అందుకే జగన్ తరచూ ఈ మధ్య సమావేశాల్లో జగన్ 2.%ం% లో కార్యకర్తలకు పెద్దపీట వేస్తాని పదే పదే చెబుతున్నారు. ఈసారి అధికారంలోకి వచ్చినా కార్యకర్తల చేయి తాను వదిలిపెట్టబోనని హామీ ఇస్తున్నారు. అందుకే ఇప్పుడు కార్యకర్తల ఇంటి బాట పట్టారు. ఇప్పటి వరకూ జగన్ నేతల ఇళ్లకే పరిమితమయ్యారు. వారి వివాహాలు, విషాద సమయంలో పరామర్శలకు మాత్రమే వెళుతున్నారు. కానీ జగన్ లో మార్పు వచ్చిందని చెప్పడానికి నేరుగా కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించాలని నిర్ణయించుకున్నారు. తద్వారా కార్యకర్తలలో మరింత విశ్వాసాన్ని పెంచి వచ్చే ఎన్నికలకు మాత్రమే కాకుండా ప్రతి పార్టీ కార్యక్రమం విజయవంతం అయ్యేలా వారు కృషి చేస్తారని నమ్ముతున్నారు.ఇటీవల పోలీసు దాడిలో గాయపడిన జాన్ విక్టర్ కుటుంబీకులను పరామర్శించారు. వారికి తాము అండగా నిలుస్తామన్న భరోసా ఇచ్చారు. ఇక జూన్ 3వ తేదీన పోలీసు వేధింపులతో ఆత్మహత్యకు పాల్పడిన కార్యకర్త నాగ మల్లేశ్వరరావు కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించారు. రెంటపాళ్ల ఉప సర్పంచ్ పోలీసు వేధింపులకు తాళలేక ఆత్మహత్య చేసుకోవడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి భరోసా ఇవ్వనున్నారు. అలాగే గ్రామంలో నాగమల్లేశ్వరరావు విగ్రహాన్ని కూడా ఆవిష్కరించనున్నారు. ఈ చర్యల ద్వారా తాను కార్యకర్తలకు అందుబాటులో ఉన్నానన్న సంకేతాలను క్యాడర్ లోకి బలంగా పంపనున్నారు.

# 3,673 కోట్లతో ఐదు అడ్మినిస్ట్రేటివ్ టవర్ల నిర్మాణం

**హైదరాబాద్ పెన్ పవర్:**
అమరావతిలో పరిపాలనా భవనాల నిర్మాణానికి మార్గం సుగమమైంది. రూ. 3,673 కోట్ల అంచనా వ్యయంతో ఐదు అడ్మినిస్ట్రేటివ్ టవర్ల నిర్మాణానికి సంబంధించి ఎల్-1 బిడ్డర్లను ఖరారు చేసినట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో పరిపాలనా భవనాల నిర్మాణానికి మార్గం సుగమమైంది. రూ. 3,673 కోట్ల అంచనా వ్యయంతో ఐదు అడ్మినిస్ట్రేటివ్ టవర్ల నిర్మాణానికి సంబంధించి ఎల్-1 బిడ్డర్లను ఖరారు చేసినట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 48వ సీఆర్డీఏ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. జీఏడీ టవర్: రూ. 882 కోట్లతో నిర్మించే ఈ టవర్ ను ఎన్.సి.సి. దక్కించుకుంది.
హెచ్.ఓ.డి. టవర్-1 %డ% 2: రూ. 1,487 కోట్లతో నిర్మించే ఈ టవర్ల బాధ్యతను షాపూర్జీ అండ్ పల్లంజీ సంస్థకు అప్పగించారు.
హెచ్.ఓ.డి. టవర్-3 %డ% 4: రూ. 1,304 కోట్లతో నిర్మించే ఈ టవర్ల నిర్మాణాన్ని ఎల్ అండ్ టి కంపెనీ చేపడుతుంది.
ఈ కంపెనీలు త్వరలోనే నిర్మాణ పనులను ప్రారంభిస్తాయని మంత్రి నారాయణ చెప్పారు. ప్రజల సౌలభ్యం కోసం, పరిపాలన అంతా ఒకే చోట జరిగేలా ఈ ఐదు టవర్లను నిర్మిస్తున్నారు. 2014-19 మధ్య రూపొందించిన డిజైన్ల ప్రకారమే ఈ టవర్ల పనులు కొనసాగుతాయి.
రెండో దశ ల్యాండ్ పూలింగ్: 40 వేల ఎకరాలకు సన్నాహాలు అమరావతి అభివృద్ధిలో భాగంగా రెండో దశ ల్యాండ్ పూలింగ్‌కు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. దాదాపు 40,000 ఎకరాలను ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

**భూమి అవసరం దేనికి?**
హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయం తరహాలో అమరావతిలో 5,000 ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం.

**2,500 ఎకరాల్లో స్మార్ట్ ఇండస్ట్రీస్.**
మరో 2,500 ఎకరాల్లో అంతర్జాతీయ క్రీడా నగరం.
మొత్తంగా, ఈ ప్రాజెక్టులకు సుమారు 10,000 ఎకరాల భూమి అవసరమని మంత్రి తెలిపారు. భూసేకరణ లేదా ల్యాండ్ పూలింగ్ ద్వారా భూమి సేకరించాలా అనే దానిపై గ్రామసభలు నిర్వహిస్తున్నారు. రైతులు ల్యాండ్ పూలింగ్‌కే మొగ్గు చూపుతున్నారని, ఇప్పటికే దాదాపు 36,000 ఎకరాలను ల్యాండ్ పూలింగ్ ద్వారా ఇచ్చేందుకు ముందుకు వచ్చారని మంత్రి వెల్లడించారు.ప్రస్తుతం అమల్లో ఉన్న ల్యాండ్ పూలింగ్ చట్టం ప్రకారం 217 చ.కి.మీ.కే అనుమతి ఉంది. ఈ పరిధిని మరింత పెంచేందుకు అథారిటీ సమావేశంలో ఆమోదం లభించింది విద్య, ఆరోగ్య సంస్థల రిజిస్ట్రేషన్ ఫీజుల మినహాయింపుపై కూడా ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.రానున్న మూడు సంవత్సరాల్లో అమరావతి కోర్ క్యాపిటల్ ప్రాంతంలోని అన్ని నిర్మాణాలను పూర్తి చేస్తామని, రెండో దశ ల్యాండ్ పూలింగ్‌ను కూడా పూర్తి చేసి అభివృద్ధి చేస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

# నకిలీ విత్తనాలు ముంచేస్తున్నాయి...

**హైదరాబాద్ పెన్ పవర్:**
నకిలీ విత్తనాల వల్ల పంటలు సరిగా పండవు. తెగుళ్ళు, వ్యాధులు ప్రబలడానికి దోహదపడుతుంది. ఫలితంగా, రైతులు తమ పెట్టుబడులు, అప్పుల భారాన్ని మోస్తూ, తీవ్ర నష్టాలకు గురవుతున్నారు. కల్తీ, నకిలీ విత్తనాల అరికట్టడానికి సమగ్ర కార్యాచరణ అవసరం.నకిలీ విత్తనాల వల్ల పంట తెగుళ్లకు గురవుతుంది. దిగుబడి తగ్గుతుందితెలంగాణతో సహా అనేక రాష్ట్రాలు, కల్తీ విత్తనాల బెడదను ఎదుర్కొంటున్నాయి. ఇది కేవలం వ్యవసాయ ఉత్పత్తి దెబ్బతీయడం కాదు. అంతకుమించి రైతుల జీవనోపాధిని తీవ్రంగా ప్రభావితం చేస్తూ, వారి ఆశలను చెదరగొడుతోంది. రుతుపవనాలు ఆశలు చిగురింపజేసే వేళ, నకిలీ విత్తనాల వ్యాప్తి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు, ముఖ్యంగా వ్యవసాయ రంగానికి తీరని నష్టాన్ని కలిగిస్తోంది.నకిలీ విత్తనాల సమస్య లోతుగా పాతుకుపోయింది. రైతులు, మెరుగైన దిగుబడుల ఆకాంక్షతో, లేదా తక్కువ ధరలకు ఆశపడి, మోసపూరిత వ్యాపారుల వలలో పడుతున్నారు. ఈ విత్తనాలు నాణ్యతలేనివి కావడంతో, పంటలు సరిగా పండవు. దిగుబడి గణనీయంగా తగ్గుతుంది. తెగుళ్ళు, వ్యాధులు ప్రబలడానికి దోహదపడుతుంది. ఫలితంగా, రైతులు తమ పెట్టుబడులు, అప్పుల భారాన్ని మోస్తూ, తీవ్ర నష్టాలకు గురవుతున్నారు. ఈ సమస్యను అరికట్టేందుకు, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటున్నాయి. ఉదాహరణకు, తెలంగాణలో రాష్ట్ర ముఖ్యమంత్రి నకిలీ విత్తన విక్రేతలపై ఉక్కుపాదం మోపాలని, ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని కూడా ఉపయోగించాలని ఆదేశించడం, సమస్య తీవ్రతను తెలియజేస్తుంది. ఈ చర్యలు ప్రశంసనీయం అయినప్పటికీ, రాష్ట్రాల స్థాయిలో మరింత సమగ్రమైన, నిరంతర, బహుముఖ న్యాయపరమైన కార్యాచరణ అవసరంరాష్ట్రాలు తమ సొంత విత్తన చట్టాలను రూపొందించాలని ఆకాంక్షిస్తున్నప్పటికీ, ప్రస్తుత కేంద్ర విత్తన చట్టం 1966 పరిమితులు గణనీయమైన సవాళ్లను సృష్టిస్తున్నాయి. ఈ కేంద్ర చట్టం కింద నేరాలకు విధించే శిక్షలు చాలా తక్కువగా (మొదటి నేరానికి ?500 జరిమానా) ఉండటం, అక్రమ వ్యాపారులకు స్వేచ్ఛనిస్తోంది. రాష్ట్రాలు తమ సొంత చట్టాలను తీసుకురావడాన్ని కేంద్రం నిలిపివేయమని సూచించడం కేంద్ర చట్టానికి సవరణలు పెండింగ్‌లో ఉన్నందున, ఒక నియంత్రణపరమైన గందరగోళాన్ని సృష్టిస్తుంది.తెలంగాణ 2017లో తన సొంత చట్టాన్ని తీసుకురావడానికి ప్రయత్నించింది, అది కూడా ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొంది. ఈ అధికార పరిధిపై సంబంధించిన గందరగోళం రాష్ట్రాలు తమకు తగిన కఠినమైన శిక్షలను విధించకుండా, స్థానిక సమస్యలను పరిష్కరించడానికి అనుకూలమైన నిబంధనలను అమలు చేయకుండా నిరోధిస్తుంది. అందువల్ల, మరింత కఠినమైన కేంద్ర చట్టం లేదా రాష్ట్రాలకు తమ సొంత కఠినమైన నిబంధనలను, రైతుల కోసం త్వరితగతిన న్యాయ సహాయాన్ని అందించడానికి అధికారం ఇవ్వడం అత్యవసరం.ఈ అక్రమ కార్యకలాపాలను అరికట్టడానికి వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమష్టి సహకార ప్రయత్నం అవసరం, ప్రతి శాఖకు నిర్దిష్ట కీలక బాధ్యతలు ఉన్నాయి. వ్యవసాయ శాఖ ఈ పోరాటంలో అగ్రస్థానంలో నిలుస్తుంది. మార్కెట్‌లో విక్రయించే అన్ని విత్తనాలకు కఠినమైన పరీక్షలు ధృవీకరణ ప్రక్రియలను అమలు చేయాలి. తెలంగాణ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వంటి సంస్థల నాణ్యత నియంత్రణ విభాగాలు ప్రయోగశాలల సామర్థ్యాన్ని గణనీయంగా పెంచాలి. లైసెన్స్ పొందిన డీలర్లు మాత్రమే విత్తనాలను విక్రయించేలా చూసుకోవాలి. వారి స్టాక్‌లను ప్రామాణికత నాణ్యత కోసం క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, నిజమైన విత్తనాలను గుర్తించడం, గుర్తింపు పొందిన డీలర్ల నుండి కొనుగోలు చేయడం, బిల్లులు అడగడం విత్తన ప్యాకెట్లను సాక్ష్యంగా ఉంచుకోవడం గురించి రైతులకు అవగాహన కల్పించడానికి విస్తృతమైన నిరంతర కార్యక్రమాలను నిర్వహించాలి. వ్యవసాయ పోలీసు సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాలను నియమించి, విత్తన రిటైల్ అవుట్‌లెట్లు వ్యక్తిగత విక్రేతలను పర్యవేక్షించాలి, ఉల్లంఘనలపై తక్షణమే చర్య తీసుకోవాలి. తయారీదారుల నుండి రైతుల వరకు విత్తనాల మూలాన్ని కచ్చితంగా ట్రాక్ చేయడానికి వ్యవస్థలను అమలు చేయాలి, ఉదాహరణకు, బ్లాక్‌చెయిన్ వంటి సాంకేతికతను ఉపయోగించుకోవచ్చు.రెవెన్యూ శాఖ విత్తన నాణ్యతలో ప్రత్యక్షంగా పాల్గొనకపోయినా, ముఖ్యంగా జిల్లా కలెక్టర్ల ద్వారా కీలకమైన సహాయక పాత్ర పోషిస్తుంది. జిల్లా కలెక్టర్లు, పరిపాలనా అధిపతులుగా, వ్యవసాయ పోలీసు శాఖల మధ్య ప్రయత్నాలను సమన్వయం చేయడంలో, సంయుక్త టాస్క్‌ఫోర్స్‌లను సమర్థవంతంగా పనిచేసేలా చూడటంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన ఆదేశాలను కార్యరూపం దాల్చడంలో కీలక పాత్ర పోషిస్తారు.
ఖచ్చితమైన భూ రికార్డులు రైతు డేటాబేస్‌లను నిర్వహించడం వల్ల ప్రభావానికి గురయ్యే ప్రాంతాలను గుర్తించి, అవగాహన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా లక్ష్యంగా చేసుకోవచ్చు. నేరస్థులపై %ణ% చట్టం వంటి చట్టాలను అమలు చేయడంలో, చట్ట అమలు సంస్థలతో సమన్వయం చేసుకోవడం ద్వారా న్యాయ ప్రక్రియను సులభతరం చేయాలి.పోలీసు శాఖ అక్రమ వ్యాపారంపై చర్యలు అమలు చేసే విభాగం. నకిలీ విత్తనాల రాష్ట్ర సరిహద్దుల గుండా అక్రమంగా రవాణా అవుతున్నట్లు నివేదికలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్రల నుండి ఇలాంటి ప్రవాహాన్ని నిరోధించడానికి రాష్ట్ర సరిహద్దుల్లో నిఘాను పెంచాలి. అంతర్-రాష్ట్ర అక్రమ రవాణా నెట్‌వర్క్‌లను ఛేదించడానికి ఇతర రాష్ట్రాల పోలీసు విభాగాలతో సమన్వయం అవసరం. కేసులు త్వరగా నమోదు అయ్యేలా చూసుకోవాలి దర్యాప్తులు సమగ్రంగా జరిగి, నేరాలకు శిక్షలు పడేలా చూడాలి.
నకిలీ విత్తనాలను ఎలా అరికట్టాలి
జైలు శిక్ష గణనీయమైన జరిమానాలతో సహా కఠినమైన శిక్షలను విధించడానికి కేంద్ర విత్తన చట్టానికి తక్షణ సవరణలు కోసం రాష్ట్రాలు ఒత్తిడి చేయాలి, లేదా రాష్ట్రాలకు సమర్థవంతంగా చట్టాలు చేయడానికి మరింత స్వయంప్రతిపత్తి కల్పించాలి. వ్యవసాయపరమైన చట్టపరమైన సంస్కరణలు అత్యవసరం. విత్తన ధృవీకరణను తప్పనిసరి పారదర్శక ప్రక్రియగా మార్చాలి. స్పష్టమైన లేబుల్, %ణ% కోడ్‌లు ఉండాలి. వీటి ద్వారా ధృవీకరణ వివరాలు, విత్తన మూలం, నాణ్యత హామీని తనిఖీ చేయడానికి వీలు కల్పించాలి.తయారీదారుల నుండి రైతుల వరకు విత్తన విక్రయాలను ట్రాక్ చేయడానికి డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను అమలు చేయాలి. ఇది అన్ని విత్తన లావాదేవీలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు, ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని కలిగి ఉండాలి. ప్రతి విత్తన ప్యాకెట్‌పై ప్రత్యేక %ణ% కోడ్ ఉండాలి, దీనిని స్కాన్ చేయడం ద్వారా రైతులు విత్తనం యొక్క పూర్తి సమాచారం (తయారీదారు, బ్యాచ్ నంబర్, ధృవీకరణ, గడువు తేదీ) పొందగలిగేలా చేయాలి. స్థానిక భాషలో, మీడియా, రైతు ఉత్పత్తి సంస్థలు ఉపయోగించి విస్తృతమైన, ఏడాది పొడవునా అవగాహన కార్యక్రమాలను ప్రారంభించాలి. నిజమైన విత్తనాలను ఎలా గుర్తించాలి, లేబుల్‌లను ఎలా చదవాలి, కొనుగోలు రసీదులు ఖాళీ ప్యాకెట్‌లను కలిగి ఉండటం యొక్క ప్రాముఖ్యత గురించి రైతులకు అవగాహన కల్పించాలి. %ణ% కోడ్‌లను ఉపయోగించి విత్తనాల ప్రామాణికతను ఎలా తనిఖీ చేయాలో వారికి శిక్షణ ఇవ్వాలి. అనుమానాస్పద కార్యకలాపాలను నివేదించడానికి అంకితమైన హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేయాలి.జిల్లా, మండల స్థాయిలలో వ్యవసాయ, పోలీసు రెవెన్యూ అధికారులతో కూడిన ఉమ్మడి టాస్క్‌ఫోర్స్‌లను సాశ్వతంగా ఏర్పాటు చేయాలి. వారికి స్పష్టమైన ఆదేశాలు జవాబుదారీతనాన్ని ఇవ్వాలి. సీనియర్ అధికారులచే క్రమం తప్పకుండా సమీక్షా సమావేశాలు నిర్వహించడం చాలా ముఖ్యం. గ్రామ స్థాయి కమిటీలు, రైతు సంఘాలను విత్తన నాణ్యతను పర్యవేక్షించడంలో అక్రమాలను నివేదించడంలో భాగస్వామ్యం చేయాలి. రైతులు ప్రభుత్వ ఏజెన్సీల మధ్య నమ్మకాన్ని పెంపొందించాలి. అధిక-నాణ్యత, నాణ్యమైన విత్తనాల నిరంతర లభ్యతను నిర్ధారించడానికి చట్టబద్ధమైన విత్తన కంపెనీలకు ప్రోత్సాహకాలు మద్దతును అందించాలి, తద్వారా చౌకైన, నకిలీ ప్రత్యామ్నాయాలకు డిమాండ్‌ను తగ్గించవచ్చు.నకిలీ విత్తనాలకు వ్యతిరేకంగా పోరాటం రాష్ట్రాల వ్యవసాయ భవిష్యత్తు కోసం చేసే పోరాటం. దీనికి అచంచలమైన నిబద్ధత, అంతర్-విభాగాల సహకారం, రైతుల నుండి చురుకైన భాగస్వామ్యం అవసరం. అప్పుడే రాష్ట్రాలలో నాటిన ప్రతి విత్తనం రైతు ఆశలకు ప్రతీకగా నిలుస్తుంది, మోసానికి తావుండదు.

## ఐపీఎల్ యుద్ధానికి బెట్టింగ్ మానియా..
# వరల్డ్ వైడ్ వేల కోట్ల బిజినెస్




యుద్ధం ఎలా ఉంటుంది.. వార్ ఎలా ఉంటుంది.. ఆ యుద్ధం కూడా 22 మంది.. ఓ గ్రౌండ్?లో దిగి బ్యాట్, బాల్?తో కొట్టుకుంటే ఎలా ఉంటుంది.. గెలుపు నీదా నాదా అన్నట్లు పోరాడుతుంటే ఎలా ఉంటుంది.. ఇద్దరు సమ ఉజ్జీలు హోరాహోరీగా పోరాడుతుంటే ఎలా ఉంటుంది.. వాళ్లకు ఏమోగానీ.. 140 కోట్ల మందికి నరాల తెగుతాయి.. బాల్ బాల్?కు టెన్షన్ పెరుగుతుంది.. అలాంటి హైఓల్టేజ్ మ్యాచే ఐపీఎల్ 2005 ఫైనల్.. మరి ఇలాంటి మ్యాచ్ జరుగుతుంది.. కుర్రోళ్లు ఊరికే ఉంటారా.. ఎవరికి వాళ్లు మ్యాచ్ ప్రిడిక్షన్స్ చెప్పేస్తారు.. బెట్టింగ్స్ కాసేస్తారు.. వస్తే వెయ్యి మామా.. పోతే వందే మామా.. వస్తే లక్ష మామా.. పోతే 10 వేలు మామా అన్నట్లు బెట్టింగ్స్ ఊపు మొదలైపోయింది. గుజరాత్?లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా 2025, జూన్, 3 రాత్రి 7.30 గంటలకు ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. పంజాజ్ కింగ్స్, ఆర్సీబీ తొలి ఐపీఎల్ టైటిల్ కోసం పోటీ పడుతున్నాయి. ఆర్సీబీ, పంజాబ్ టీముల మధ్య జరగనున్న ఈ హైవోల్టేజ్ మ్యాచ్?పై కోట్లలో బెట్టింగ్స్ జరుగుతున్నాయి. ఆఫ్ లైన్, ఆన్ లైన్ ఇలా వేల కోట్లు చేతులు మారుతున్నాయి. దేశ వ్యాప్తంగా ప్రస్తుతం ఎక్కడ చూసిన ఇదే టాపిక్.

సినిమా, పొలిటికల్, స్పోర్ట్స్ అని ఇలా ఏ రంగంలో చూసిన దీనిపైనే చర్చ. ఏ టీమ్ కప్ గెల్నుస్తుంది..? ఏ జట్టు కొత్త ఛాంపియన్?గా అవతరిస్తుంది..? అని డిస్కషన్స్. దీనిపై బెట్టింగ్స్. ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ నేపథ్యంలో దేశంలోని మెట్రో నగరాలు ఫుల్ రష్?గా మారిపోయాయి. స్టార్ హెూటల్స్, రెస్టారెంట్స్, బార్స్ ముందు హౌస్ ఫుల్ బోర్డ్స్ దర్శనమిస్తున్నాయి. ఆఫ్ లైన్, ఆన్ లైన్ వేదికగా కోట్ల రూపాయిల బెట్టింగ్ జరుగుతోంది. పందెం రాయుళ్లు జోరు మీద ఉండటంతో పోలీసులు కూడా అప్రమత్తమయ్యారు. మెట్రో నగరాలపై నజర్ పెట్టారు.

ఆన్ లైన్ బెట్టింగ్ యాప్?లపై నిఘా ఉంచారు. మొత్తానికి దేశవ్యాప్తంగా ఐపీఎల్ ఫైనల్ మానియా నడుస్తోంది. వేల కోట్లకు చేరింది ఐపీఎల్ ఫైనల్ మానియా. ఆర్సీబీ ఫైనల్?కు చేరటం.. ఫస్ట్ టైం కప్ కొడుతుందా లేదా అనే దానిపై జోరగా చర్చ నడుస్తోంది. ఇప్పటి వరకు 17 ఐపీఎల్ సీజన్లలో ఒక్క సారి కూడా కప్ కొట్టని కోహ్లీ.. అతడి కల ఈసారైనా నేరవేరుతుందా అని డిస్కషన్. ఈసారి కప్ పటిదార్ సేనదే అంటూ సోషల్ మీడియాలో జోరుగా ట్రోలింగ్ జరుగుతోంది. హాట్ ఫేవరెట్ కావడంతో ఆర్సీబీపై ఆరు కోట్ల బెట్టింగ్ పెట్టినట్లు ఎక్స్?లో హాలీవుడ్ సింగర్ డ్రేక్ రాయల్ ప్రకటన. హాలీవుడ్ నుంచి టాలీవుడ్ వరకు ఐపీఎల్ ఫైనల్ మానియా.. బెట్టింగ్ డిస్కషన్స్ జరుగుతున్నాయి. బెట్టింగ్స్ యాప్స్?లో ఇప్పటికే వందల కోట్లు పెట్టిన సమచారం. ఆర్సీబీ పైనే కాకుండా..

పంజాబ్ పైనా జోరుగా పందెలు కాస్తున్నారు. క్వాలిఫయర్ మ్యాచులో పటిష్టమైన ముంబైని మట్టికరిపించడంతో పంజాబ్ పై భారీగా పెరిగిన అంచనాలు. రెండు జట్లు ఇప్పటి వరకు ఒక్క కప్ కూడా కొట్టకపోవడంతో ఈ మ్యాచ్ పై నరాలు తెగే ఉత్కంఠ. ఎవరు గెలిచినా ఫస్ట్ టైం ఐపీఎల్ విన్నర్ గా అవతరించనున్నారు. 60 శాతం ఆర్సీబీ.. 40 శాతం పంజాబ్ పైనా బెట్టింగ్ రేషియో నడుస్తోన్నట్లు టాక్. ప్రిడిక్షన్స్ మాత్రం 50-50 అంటూ అంచనా.

# బెంగళూరు సమష్టి పోరు.. పంజాబ్ టార్గెట్ 191



అహ్మదాబాద్: ఐపీఎల్-18 ఫైనల్(%ఖ్రూా ఖీఱఅఖ్రీ%) పోరులో ఆర్సీబీ ఇన్నింగ్స్ ముగిసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు... నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ (43బీ 35 బంతుల్లో 3ఐ4) పరుగులు చేయగా.. ఫిల్ సాల్ట్ (16బీ 9 బంతుల్లో 2ఐ4, 1ఐ6) మయాంక్ అగర్వాల్ (24బీ 18 బంతుల్లో 2ఐ4,1ఐ6), రజత్ పాటిదార్ (26బీ 16 బంతుల్లో 1ఐ4, 2ఐ6), లివింగ్‌స్టన్ (25బీ 15 బంతుల్లో 2ఐ6), రొమారియో షెఫర్డ్ (17బీ9 బంతుల్లో 1ఐ4బీ 1ఐ6) కీలక ఇన్నింగ్స్ ఆడారు. జితేశ్ శర్మ (24బీ 10 బంతుల్లో 2ఐ4, 2ఐ6) మెరుపులు ఆకట్టుకున్నాయి. పంజాబ్ బౌలరల్లో జెమీసన్, అర్షదీప్ సింగ్ చెరో 3 వికెట్లు పడగొట్టగా అజ్మతుల్లా, యుజ్వేంద్ర చాహల్, విజయ్‌కుమార్ తలో వికెట్ తీశారు. ఆదిలోనే షాక్‌దూకుడుగా ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆర్సీబీకి ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. రెండో ఓవర్లోనే ఫిల్ సాల్ట్ పెవిలియన్‌కు చేరాడు. జెమీసన్ బౌలింగ్‌లో భారీ షాట్‌కు ప్రయత్నించి.. శ్రేయస్ అయ్యర్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. తొలి డౌన్‌లో వచ్చిన మయాంక్ అగర్వాల్ కూడా నిరాశ పరిచాడు. జట్టు స్కోరు 56 పరుగుల వద్ద చాహల్ బౌలింగ్‌లో అర్షదీప్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. దీంతో రజత్ పాటిదార్‌తో కలిసి విరాట్ కోహ్లీ ఇన్నింగ్స్‌ను నిర్మించే ప్రయత్నం చేశాడు. అయితే, ఈ జోడీని జెమీసన్ విడగొట్టాడు. 11వ ఓవర్లో రజత్ పాటిదార్ ఎల్బీడబ్ల్యూగా పెవిలియన్‌కు చేరాడు.క్రీజులో కోహ్లీ ఉండటంతో ఆర్సీబీ అభిమానులంతా భారీ స్కోరునే ఊహించారు. వీరి ఆశల్ని వమ్ము చేస్తూ.. అజ్మతుల్లా బౌలింగ్‌లో కోహ్లీ రిటర్న్‌క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అప్పటికి ఆర్సీబీ స్కోరు 131. ఆ దశలో క్రీజులోకి వచ్చిన లివింగ్‌స్టన్ రెండు సిక్సర్లతో అభిమానుల్లో జోష్ నింపాడు. కానీ, అది ఎంతోసేపు నిలవలేదు. జెమీసన్ బౌలింగ్‌లోనే ఎల్బీగా వెనుదిరిగాడు. జితేశ్ శర్మ దూకుడు ప్రదర్శించినప్పటికీ.. విజయ్‌కుమార్ అతడిని పెవిలియన్‌కు చేర్చాడు. చివర్లో షెఫర్డ్ రాణించడంతో ఆర్సీబీ మంచి స్కోరే చేసింది.



త్రిష కృష్ణన్ తన తాజా ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో అందంగా కనిపిస్తో

# వాళ్లు బ్రెయిన్ వాష్ చేయడం వల్లే మళ్లీ ఇండస్ట్రీకి వచ్చా



చైల్డ్ ఆర్టిస్ట్ నిత్యా శెట్టి అందరికీ పరిచయస్తురాలే. కోడి రామకృష్ణ తెరకెక్కించిన దేవుళ్ల సినిమాలో బాల నటిగా నటించి ఎంతో మంచి ప్రశంసలు అందుకున్న నిత్యా ఆ తర్వాత లిటిల్ హార్ట్స్, దాగుడు మూతలు దండాకోర్ తో పాటూ పలు సినిమాల్లో నటించింది. ఆ తర్వాత హీరోయిన్ గా మారి నువ్వు తోపురా, ఓ పిట్టకథ లాంటి సినిమాలు చేసింది.తెలుగులో పాటూ కోలీవుడ్ లో కూడా నిత్యా సినిమాలు చేసింది. అక్కడ కూడా బాలనటిగా కొన్ని సినిమాలు చేసింది. చిన్నప్పుడు బాలనటిగా పలు సినిమాలు చేసిన నిత్యా ఆ తర్వాత చదువుల కోసం తన యాక్టింగ్ కెరీర్ కు ఫుల్ స్టాప్ పెట్టింది. బాగా చదివి జాబ్ కూడా చేసిందట. ఈ విషయాన్ని స్వయంగా నిత్యా శెట్టి రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టింది.తాను చిన్నగా ఉన్నప్పుడు మొదట్లో డాక్టర్ అవాలనుకుందట నిత్యా. కానీ తన చుట్టాల్లో ఒక డాక్టర్ ఉన్నారట. అతను డాక్టర్ అంటే లైఫ్ లాంగ్ చదువుతూనే ఉండాలని చెప్పడంతో దాన్ని వదిలేసి బిటెక్ లో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ చేశానని చెప్పింది. చదువయ్యాక కూడా తనకు యాక్టర్ అవాలనే ఆసక్తి కానీ, ఆలోచన కానీ లేదని నిత్యా శెట్టి తెలిపింది.అందుకే స్టడీస్ అయిపోయాక ఇన్ఫోసిస్ లో జాబ్ వస్తే మైసూర్ వెళ్లి జాబ్ లో జాయిన్ అయ్యానని, జాబ్ చేస్తూనే ఇస్రో ఎగ్జామ్ కూడా రాసి పాసయ్యానని, ఇస్రోలో ఆఫర్ వస్తే వద్దనుకుని ఇన్ఫోసిస్‌లోనే ఉండిపోయానని, ఇన్ఫోసిస్ లో ఎంప్లాయ్ అవార్డ్స్ కూడా అందుకున్నానని, అక్కడ ఆఫీస్ లో ని కొలీగ్స్ నువ్వు ఒకప్పుడు ఆర్టిస్టువి కదా సినిమాలు చేసుకోవచ్చు కదా అని బ్రెయిన్ వాష్ చేయడంతో జాబ్ కు రిజైన్ చేసి ఇండస్ట్రీకి వచ్చానని చెప్పుకొచ్చింది నిత్యా.



చాందిని తమిళరసన్ కొత్త ఫోటోలలో అందంగా కనిపిస్తోంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com